




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★


**12లో 88.39, 10లో 93.66 శాతం పాస్**

సిబిఎస్ఇ 12, 10వ తరగతి ఫలితాలు విడుదల

**జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్**

ముగ్గురు ఉగ్రవాదులు హతం

లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 164 | బుధవారం | 14-05-2025 | ఖమ్మం    Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**    పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## ఆపరేషన్ సిందూర్

# పాక్‌కు లక్ష్మణరేఖ



- దాయాది దేశంలో 9 ఉగ్రకేంద్రాలు విధ్వంసం
- 8 సైనిక స్థావరాలకు నష్టం
- సైన్యం సాధించింది అపూర్వం
- సైనికులను ప్రశంసించిన ప్రధాని నరేంద్రమోదీ
- ఆదంపూర్ వైమానిక స్థావరం సందర్శన

**న్యూఢిల్లీ :** 'ఆపరేషన్ సింధూర్' పాకిస్థాన్‌కు స్పష్టమైన 'లక్ష్మణ రేఖ'ను గీసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలు విధ్వంసం, ఎనిమిది సైనిక స్థావరాలకు నష్టం కలిగించి నాలుగు రోజుల పోరాటంలో పాకిస్థాన్‌ను ఓడించినందుకు ఆయన సైన్యాన్ని ప్రశంసించారు. సైన్యం సాధించింది అపూర్వమైనది అని, ఊహించలేనిది,అద్భుతమైనదని ఆయన కొనియాడారు. ఆదంపూర్‌లోని భారత్‌కు చెందిన ఎస్ 400 క్షిపణులను లాంచర్లతో సహా ధ్వంసం చేశామని పాకిస్తాన్ పేర్కొంది. భారతదేశం ఈ వాదనలను తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ అనూహ్యంగా ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఆదంపూర్ భారతదేశ రెండవ అతిపెద్ద వైమానిక స్థావరం రాఫెల్, మిగ్29 స్క్వాడ్రన్లకు నిలయంగా ఉంది. ఇది 1969, 1971 లో పాకిస్థాన్‌లో జరిగిన యుద్ధాలలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించింది. 'భారత్ మాతా కీ జై' అని నినాదాలు చేస్తూ యూనిఫాం ధరించిన వైమానిక బలగం సభ్యులు మోదీని తరువాయి 2లో



## కీలక ప్రశ్నలకు

# జవాబివ్వని మోదీ



- తక్షణమే పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి
- ప్రధాని ప్రకటనలో గంభీర ప్రకటనలు తప్ప స్పష్టత లేదు
- అమెరికా పాత్రను ఉద్దేశపూర్వకంగానే ప్రస్తావించలేదు

**న్యూఢిల్లీ :** "ఆపరేషన్ సిందూర్" అనంతరం జాతిని ఉద్దేశించి మొదటిసారి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీయ ప్రయోజనాలకు, దేశ భద్రతకు సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంలో విఫలమయ్యారని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) తీవ్రంగా విమర్శించింది. ఈ మేరకు సిపిఐ జాతీయ కార్యదర్శివర్గం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశ ప్రధానమంత్రి తరువాయి 2లో

## అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు



**న్యూఢిల్లీ :** భానుడికి భగభగలతో మండుతున్న దేశానికి వాతావరణశాఖ చల్లటి కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు మంగళవారం దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఉత్తర అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించాయని తెలిపింది. గత రెండు రోజుల్లో నికోబార్ దీవులలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంపై పశ్చిమ గాలుల బలంగా వీచాయని, సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో గాలి వేగం 20 నాట్లకు మించి కొన్ని ప్రాంతాలలో 4.5 కి.మీ వరకు విస్తరించాయి. ఇక నైరుతి దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, తరువాయి 2లో

## అఖిలపక్ష భేటీలో ట్రంప్ వ్యాఖ్యలపై ప్రశ్నిస్తాం : ఖర్గే



**కాలుబురిగి :** భారత్–పాకిస్థాన్ మధ్య 'కాల్పుల విరమణ'కు తాము పరిపాలన యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఈ విషయమై ప్రతిపక్షం అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. అయితే సరిహద్దులో తాజా పరిణామాలు, కాల్పుల విరమణపై చర్చించడానికి త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. మంగళవారం ఖర్గే కర్నాటకలోని బాలబురిగిలో విలేకరులతో మాట్లాడారు. ట్రంప్ క్రెడిట్ పొందేందుకు కొన్ని మాటలు చెబుతుండగా, ప్రధాని , కేంద్ర ప్రభుత్వం మాత్రం వద్దు అంటున్నదన్నారు. ఇది చాలా సున్నితమైన విషయంమని, తరువాయి 2లో

## కశ్మీర్ అంశంలో మార్పు లేదు

ద్వైపాక్షికంగానే పరిష్కారం

ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ :** కశ్మీర్ అంశంపై అనుసరిస్తున్న దీర్ఘకాలిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, అది న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌ల మధ్య ద్వైపాక్షిక అంశమని భారతదేశం స్పష్టం చేసింది. కశ్మీర్ అంశంలో మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రతిపాదించిన నేపథ్యంలో మరోసారి నొక్కి చెప్పింది. "భారత కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కశ్మీర్‌కు సంబంధించి ఎలాంటి అంశాలైనా భారత్, పాకిస్థాన్‌లు ద్వైపాక్షికంగానే తరువాయి 2లో

## పాక్ దుష్ప్రచారానికి భారత్ కౌంటర్

ఆపరేషన్ సిందూర్‌పై 70 దేశాల సైనిక దౌత్యవేత్తలకు డిజి.డిఐఎ వివరణ



**న్యూఢిల్లీ:** విజయవంతంగా నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" గురించి 70 దేశాల సైనిక దౌత్యవేత్తలకు భారతదేశం మంగళవారంనాడు వివరించింది. న్యూఢిల్లీ కంటోన్మెంట్‌లోని మనేక్షా సెంటర్‌లో భారత ఉన్నతస్థాయి సైన్యాధికారి, రక్షణ గూఢచారి సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డి.ఎస్.రాణా (డి.జి. డిఐఎ) దాదాపు 30 నిమిషాలసేపు ఆపరేషన్ సిందూర్ కార్యకలాపాల గురించి వివరించారు. పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని ఖండించేందుకు తరువాయి 2లో



ధాన్యం సేకరణలో మేమే బేష్

03

కెటిఆర్‌కు పార్టీ బాధ్యతలు ఇస్తే స్వాగతిస్తా








# ప్రపంచం
WORLD NEWS

## ఉక్రేన్‌పై రష్యా దాడులు

**కీవ్ :** ఒకవైపు శాంతిచర్చలకు ఏర్పాట్లు జరుగుతుండగా మరో వైపు ఉక్రేన్‌పై రష్యా సైనిక దాడులు చేసింది. మంగళవారం తెల్ల వారకముందు రాత్రికి రాత్రే ఉక్రేన్‌పై పది షాహెద్, డెకోయ్ డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రేన్ వైమానికదళం ఈ విషయం చెప్పింది. ఐతే అతి మద్రస్థాయిలో చిన్న డ్రోన్లతో రష్యా దాడి చేయడం ఈ ఏడాదిలో ఇదే ప్రథమమని పేర్కొంది. ఐతే రష్యా దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## ఇండోనేసియాలో పేలుళ్ళు: 13మంది మృతి

**జకర్తా :** ఇండోనేసియాలో జరిగిన పేలుళ్ళలో 13 మంది మరణించారు. కాలం చెల్లిన పేలుడు పదార్థాలను తీసి దూరంగా పారేస్తుండగా జరిగిన పేలుడులో 13 మంది మర ణించారు. మృతుల్లో తొమ్మిదిమంది సాధారణ పౌరులు,ఉగురు జవానులు ఉన్నారు. ఇండోనేసియా సైనికులు ఈ కాలం చెల్లిన పేలుడు పదార్థాలను తీసుకువెళుతుండగా ఘటన జరిగింది. మిలిటరీ వేర్‌హౌస్ సెంటర్‌లో స్టోర్‌చేసిన ఈ పదార్థాలను తొలగిస్తుం డగా గరుత్ జిల్లాలోని సగర గ్రామంలో ఘటన జరిగింది. వరుసగా రెండు పేలుళ్ళు జరిగాయి.

# జైలుకెళ్ళినా హీరోగా అవతరించిన డ్యూటెర్టే

### ఫిలిప్పీన్స్ ఎన్నికల్లో రోడ్రిగో కుటుంబం విజయభేరీ





**మనీలా :** ఫిలిప్పీన్స్‌లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఆ దేశ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టే (79) మళ్ళీ హీరోగా మారారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటుతో జైలుకు వెళ్ళినాగానీ ప్రజలు మధ్యంతర ఎన్నికల్లో ఆయన కుటుంబీకులకే పట్టం కట్టారు. రోడ్రిగో డ్యూటెర్టే తన సొంత నియోజకవర్గం దవాయో నగర మేయర్ పదవికి భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు. 6.60 లక్షల ఓట్లతో ఆయన మేయర్‌గా గెలిచారు. తన సమీప ప్రత్యర్థిపై ఎనిమిదిరెట్లు ఓట్లు సంపాదించారు.ఆయన కుటుంబం మద్దతుతో పోటీ చేసిన ఐదుగురు అభ్యర్థులు దిగువసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో భారీ ఆధిక్యత సంపాదించారు. దీంతో రాబోయే దేశాధ్యక్ష ఎన్నికల్లో అధికారపార్టీకి కష్టాలు ఎదురయ్యే పరిస్థితులు వచ్చాయి. 2028లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రోడ్రిగో డ్యూటెర్టే కుమార్తె సారా డ్యూటెర్టే అధ్యక్ష అభ్యర్థిగా అవతరించేందుకు మార్గం సుగమమైంది. ఐతే సెనేట్ ఆమెను కూడా అభిశంసన చేసింది. ఆమెపై ఆరోపణలు రుజువైతే ఎన్నికల్లో ఆమె అవకాశం కోల్పోవచ్చు. అనుకున్నదానికంటే ఎన్నోరెట్లు ఎక్కువ ఓట్లు సంపాదించుకున్న రోడ్రిగో మేయర్‌గా గెలిచారు. పైగా ఆయన కుటుంబం నుండి ఆయన కొడుకులు, కుమార్తె, మనుమలు కూడా ఎన్నికల్లో గెలిచారు. ఫిలిప్పీన్స్ రాజకీయాల్లో రెండు వంశపారంపర్య రాజకీయపార్టీలమధ్య జరుగుతున్న పోరాటం జరుగుతున్నది. రోడ్రిగో డ్యూటెర్టే పెద్ద కుమారుడు సెబాస్టియన్ ప్రస్తుతం మేయర్‌గా ఉండగా, ఆయనను డిప్యూటీ మేయర్ పదవి చేపడతారు. సెబాస్టియన్ పెద్ద కుమారుడు పావోలో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు తిరిగి ఎన్నికయ్యారు. రోడ్రిగో ఇద్దరు మనుమలు స్థానిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. దీంతో ఆయన కుటుంబం ప్రజల్లో తన పలుకుబడిని, రాబోయే అధ్యక్షటఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ఇప్పుడే నిరూపించుకున్నట్లయింది. అంతర్జాతీయ కోర్టు అరెస్టు వారెంటు నేపథ్యంలో ఈ ఏడాది మార్చినెలలో డ్యూటెర్టే జైలుకు వెళ్ళారు. 2016 నుండి 2022 వరకూ ఆయన దేశాధ్యక్షుడుగా ఉన్నకాలంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణ ముఠాలు, డ్రగ్స్ లార్డ్స్‌కు వ్యతిరేకంగా పెద్ద పోరాటం ప్రారంభించారు. హిట్లర్ తరహాలో వారిని ఊచకోత కోయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. దీంతో ఆయన దేశంలో హీరోగా మారారు. ఆ తర్వాత ఆయన హయాంలో దాదాపు 60,000మంది చట్టవిరుద్ధంగా డ్రగ్స్‌లార్డ్స్, ఏజంట్లు ఊచకోతలకు గురయ్యారన్న ఆ రోపణలు ఎదుర్కొన్నారు. మానవవ్యవస్థకు విరుద్ధంగా ఉల్లంఘన చర్యలకు పాల్పడినందుకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆయనకు అరెస్టు వా రెంటు జారీ చేయడంతో ఆయన జైలుకు వెళ్ళారు. తాను జైలుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నాననీ, ఎవరినీ లెక్కచేయననీ ఆయన ప్రకటించారు కూడా. ఈ పరిస్థితుల్లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రోడ్రిగో డ్యూటెర్టే కుటుంబం విజయఢంకా మోగించింది.

## అమెరికా నుండి ఎల్‌సాల్వడార్ టెర్రరిజం జైలుకు వలస ప్రజల తరలింపు

### ఐ.రా.స హక్కుల సంఘం ఆందోళన



**న్యూయార్క్ :** అమెరికా నుండి భారీఎత్తున కొనసాగుతున్న విజాయతీయుల తరలింపు చర్యల పట్ల ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘం హైకమిషనర్ వోల్కర్ టర్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారీఎత్తున ఎల్‌సాల్వడార్ జైలుకు వందలమంది వలస ప్రజలను తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంతమందకిని ఈ జైలుకు తరలించారన్న అధికారిక సమాచారాన్ని ఎల్‌సాల్వడార్ ప్రభుత్వ అధికారులుగానీ, అమెరికాగానీ ప్రకటించలేదన్నారు. అధ్యక్షుడు ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గడచిన నాలుగు నెలల్లో 1.42 లక్షలమంది వలస ప్రజలను తరలించారని, ఎల్‌సాల్వడార్ జైలుకు పంపుతున్నట్లు చెప్పకుండా పెద్ద సంఖ్యలో వలస ప్రజలను తరలిస్తూ ఉండటంతో వారు దిక్కుతోచనిస్థితిలో ఉండిపోతున్నారని, న్యాయపోరాటం చేయదానికి న్యాయవాదులు కూడా వారికి దొరకడంలేదని, ఏం చెయ్యాలో తెలియక స్వదేశాలలో వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనతో ఉన్నాయని ఆయన అన్నారు. మార్చినెలలో ఏలియన్ ఎనిమీస్ యాక్ట్ 1798ను ట్రంప్ రద్దు చేసిన తర్వాత వెనిజులా గ్యాంగులను ఎల్‌సాల్వడార్ జైలుకు పంపారనీ, అమెరికా సుప్రీంకోర్టుతోపాటు దిగువస్థాయి కోర్టులు కూడా సరైన ప్రక్రియ అనుసరించకపోవడంవల్ల ఈ వలసల తరలింపులను తాత్కాలికంగా నిలిపివేశాయన్నారు. దాదాపు 100 మంది వెనిజులా ప్రజలను టెర్రరిజం కన్‌ఫైన్‌మెంట్ సెంటర్ (సిఇసిఓటి)కి అక్రమంగా తరలించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జైలుకు తరలిస్తున్న విషయం చాలామంది వలస ప్రజలకు తెలియదని ఆయన అన్నారు.

# రోహింగ్యాలను మా దేశంలోకి నెట్టేస్తారేంటి?

### తక్షణం ఆపాలని భారత్‌కు బంగ్లాదేశ్ హెచ్చరిక



**ఢాకా :** సరిహద్దుల్లో భారత్ ఉల్లంఘనకు పాల్పడిందని బంగ్లాదేశ్ ఆరోపించింది. రోహింగ్యాలు మయన్మార్ దేశానికి చెందిన జాతీయులని, భారత్‌లోకి చొరబడినవారిని ఆ దేశ సరిహద్దుల్లోకి తరిమికొట్టాలితప్ప తమ దేశ సరిహద్దుల్లోకి ఎలా పంపుతారని ప్రశ్నించింది. రోహింగ్యాలు భారత సరిహద్దులు దాటి వెళితే మయన్మార్‌లోకి నెట్టాలని పేర్కొంది. భారత సరిహద్దు దళాలు (బిఎస్‌ఎఫ్) బలవంతంగా రోహింగ్యాలను సరిహద్దులు దాటించి బంగ్లాదేశ్‌లోకి నెట్టేశాయనీ, ఈ విధమైన చర్యలను వెంటనే ఆపాలని ఆ దేశం హెచ్చరించింది. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం సాధించాలంటే ఈ విధంగా బలవంతంగా తమదేశంలోకి రోహింగ్యాలను నెట్టడం సమ్మతంకాదని, దాన్ని ఆపాలని కోరింది. వారు బంగ్లాదేశ్ జాతీయులో కాదో నిర్ధారించకుండా తాము ఎవరినీ స్వీకరించడానికి సిద్ధంగా లేమని, దీనివల్ల శాంతి భద్రతల సమస్యలొస్తాయని పేర్కొంది. సరిహద్దుల్లో తమ కాపలాలేని ప్రాంతాలలోకి బలవంతంగా రోహింగ్యాలను తమదేశంలోకి నెట్టేశారని, ఇది భద్రతాపరమైన సమస్యలు సృష్టించడమేకాకుండా, దశాబ్దాలనాటి ఒప్పందాలను కూడా ఉల్లంఘించినట్లవుతుందని భారత్‌కు లిఖితపూర్వకంగా బంగ్లాదేశ్ విదేశాంగమంత్రిత్వ శాఖ కోరింది. మే ఏడు, ఎనిమిది తేదీలలో 300 మంది రోహింగ్యాలను సరిహద్దుల్లోంచి తమదేశంలోకి నెట్టేశారని, ఇది ఇరు దేశాల పరస్పర అవగాహనను ఉల్లంఘించినట్లవుతుందని, భద్రతా సమస్యలు సృష్టించినట్లవుతుందని పేర్కొంది. ఖగ్రాచ్చరాలోని పంచారీ, జెమినీపరల నుండి, కురిగ్రామ్‌లోని రౌమారి ఛార్‌నుండి, సుందర్బన్స్‌లోని మందర్బరియా ఐలాండ్స్‌నుండి తమ సరిహద్దుల్లోకి రోహింగ్యాలను నెట్టేశారని, మరో 300 మంది రోహింగ్యాలను కూడా బలవంతంగా తమ దేశంలోకి నెట్టేందుకు బిఎస్‌ఎఫ్ సిద్ధమవుతోందని, దీనిని వెంటనే ఆపాలని బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ మహ్మద్ అష్రాఫుజ్జామన్ సిద్ధిఖీ పత్రికాగోష్ఠిలో చెప్పారు. తమ సైనికుల గస్తీకి వీలులేని ప్రాంతాలలో ఈ విధంగా భారతదేశం సరిహద్దుల్లోంచి రోహింగ్యాలను తమదేశంలోకి నెట్టేస్తోందని, తమ సైనికుల గస్తీకి అవకాశంలేని ప్రాంతాలని భారత్ ఇందు కోసం ఉపయోగించుకుంటున్నదని, ఇది ఉల్లంఘన చర్యకిందకు వస్తుందని విమర్శించారు. దీని వల్ల ఈ ప్రాంతాలలో తమ గస్తీని ఉద్ధృతం చేశామని ఆయన చెప్పారు. 1975 నాటి ఉమ్మది మార్గదర్శకత్వాలను, 2011లో రెండు దేశాల సరిహద్దు బలగాల అధిపతులమధ్య కుదిరిన సమన్వయ నిర్వహణ ప్రణాళికను ఉల్లంఘించినట్లు కాగలదని ఆయన అన్నారు.

# చర్చలకు రష్యా సన్నాహాలు : ఇస్తాంబుల్‌లో ఏర్పాట్లు



**మాస్కో :** ముందుగా ప్రకటించిన విధంగానే ఉక్రేన్‌తో శాంతిచర్చలకు తమ ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేసిందని రష్యా ప్రభుత్వ ప్రధాన కార్యాలయం అధికార ప్రతినిధి డ్మీత్రీ పెస్కోవ్ మంగళవారం ప్రకటించారు. ఈనెల 15న ఉక్రేన్‌తో శాంతిచర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఐతే చర్చలకు ముందుగానే కాల్పుల విరమణ అమలులోకి తీసుకురావాలని, పుతిన్ తనతో స్వయంగా చర్చలకు రావాలని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సవాలు చేశారు. ఈ నేపథ్యంలో జెలెన్స్కీ సలహాదారు పోడోలయాక్ ఒక ప్రకటన చేస్తూ ఇస్తాంబుల్‌లో పుతిన్–జెలెన్స్కీ మధ్య మాత్రమే సంభాషణ జరుగుతుందన్నా రు. ఉక్రేన్ ప్రభుత్వం తమ దేశాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలని, శాంతి చర్చలంటే ముందుగా ఉక్రేన్‌లో యుద్ధం రావడానికిగల కారణాలను చర్చించాల్సి ఉందని రష్యా ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏస్థాయిలో ఈచర్చలు జరుగుతాయి? ఎవరెవరి మధ్య చర్చలు జరుగుతాయన్న విషయంపై ఉత్కంఠ నెలకుంది. ఐతే డ్మీత్రీ పెస్కోవ్ మాత్రం, ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతకంటే ఈ చర్చల గురించి తాను ఎక్కువ సమాచారాన్ని చెప్పదలచుకోలేదని మీడియాతో అన్నారు. 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన పూర్తిస్థాయి యుద్ధాన్ని నివారంచేందుకు ఎలాంటి ముందస్తు షరతులూ లేకుండా ఉక్రేన్‌తో ప్రత్యక్ష చర్చలకు తాను సిద్ధంగా ఉన్నానని పుతిన్ ఈనెల 12న పత్రికాగోష్ఠిలో ప్రకటించడంతో ఏదోవిధంగా చర్చలు మాత్రం ఖరారుగా జరుగుతాయన్న ఆశాభావం నెలకుంది. మరోవైపు టర్కీదేశం కూడా ఇస్తాంబుల్‌లో ఉక్రేన్–రష్యామధ్య చర్చలకు పూర్తి సన్నాహాలలో నిమగ్నమై ఉంది. యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన ''ఇష్టపడేవారి కూటమి'' దేశాల నాయకులు కీవ్‌లో ఈనెల 12న సమావేశమై 30 రోజుల కాల్పుల విరమణకు రష్యా అంగీకరించాలని, లేకపోతే మరిన్ని ఆంక్షలకు సిద్దంగా ఉండాలని హెచ్చరించాయి. అదేరోజు పుతిన్‌కూడా చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

**మేం పట్టించుకోపోతే యూరప్‌కే నష్టం : విట్–కాఫ్...** మూడు సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధాన్ని నివారించేందుకు ఉక్రేన్–రష్యా అనివార్యంగా ఇస్తాంబుల్ వేదికగా శాంతి చర్చలు ప్రారంభించాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ అల్టిమేటమ్ ఇచ్చారు. ట్రంప్ ప్రత్యేకదూత, మధ్యప్రాచ్య అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ఈ విషయం చెప్పారు. మేం గనుక ఈ సమస్యను పట్టించుకోకపోతే యూరప్‌కే నష్టం కలుగుతుందన్నారు. ఈ రెండు దేశాలూ గనుక గురువారంనాడు చర్చలు ప్రారంభించకపోతే ఇక తాము ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా దూరంగా వెళ్ళిపోతామని కూడా విట్‌కాఫ్ హెచ్చరించారు. ''ఇది మా యుద్ధం కాదు, ఈ యుద్ధాన్ని మేం ప్రారంభించలేదు, కానీ ప్రపంచ శాంతికోసం మేం ప్రయత్నం చేస్తున్నామన్నారు.

# కెసిఆర్ నుండి రక్షణ కోసం బిజెపికి వెళ్లారు

### రియల్ ఎస్టేట్ ఏజెంట్ల కోసం హైడ్రాను విమర్శిస్తున్నారు
### ఈటల నకిలీ బిసి ఓట్ల కోసం బిసి కార్డ్
### టిపిసిసి అధికార ప్రతినిధి దయాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌కు మొదటి నుండి బిజెపి అంటే గిట్టదని, ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం లో కేసుల భారి నుండి తప్పించుకోవడానికి బిజెపికి వెళ్ళారని, ఓట్ల కోసం బిసి కార్డును, వ్యాపారం కోసం ఓసి కార్డు ఉపయోగిస్తారని, ఆయన నకిలీ బిసి అని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆరోపించారు. ఈటల రాజేందర్ బిజెపిలో అధ్యక్ష పదవి రాలేదని మానసిక క్షోభ ఉందని, సిఎం రేవంత్‌రెడ్డిని తిడితే రాజకీయ చర్చ కోసం నోరుజారని ఆయన పేర్కొన్నారు. గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో బిల్డర్స్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో ఈటల రాజేందర్ కుమ్మక్కు అయి హైడ్రాపై విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జమున హేచరీస్ కేసు ఇంకా కోర్ట్‌లోనే ఉందని, స్టే మాత్రమే తెచ్చుకున్నారన్నారు. బిజెపిలో అధ్యక్ష పదవి రాకపోతే ఈటల రాజేందర్ బిఆర్‌ఎస్ పార్టీ నుండి పోటిచేస్తారన్నారు. ప్రభుత్వం మూసీ ప్రక్షాళన ప్రభుత్వం ఆలోచన చేస్తే, బాధితులలో ధర్నా చేస్తున్నారని, ఈటల 5 ఎకరాలలో నివాసం ఉంటూ స్వచ్ఛమైన ఆక్సిజన్ పీల్చుతూ నివసిస్తున్నారని, పేదలు మాత్రం మురికి కంపులో ఉండాలా? అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ వేల కోట్లు దోచుకున్నారని, కోడి గుడ్డు తోనే వేల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

## మార్పు లేదు

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకుంటాయనే దీర్ఘకాలిక జాతీయ వైఖరి కలిగి ఉన్నామ''ని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ''ప్రకటించిన విధానంలో ఎలాంటి మార్పు లేదు. పాకిస్థాన్ ద్వారా చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడమే మిగిలి ఉన్నదనే విషయం అందరికీ అవగాహన ఉన్నదేనని చెప్పారు. ట్రంప్ ప్రతిపాదనపై అడిగిన ప్రశ్నకు జైస్వాల్ పై విధంగా స్పందించారు. అణుయుద్ధంపై ట్రంప్ ఊహాగానంపై జైస్వాల్ స్పందిస్తూ సైనిక చర్య సంపూర్ణంగా సంప్రదాయ పరిధిలోనే ఉన్నదని చెప్పారు. ''పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ మే 10న సమావేశమవుతుందని కొన్ని వార్తలు వచ్చాయి. తరువాత వారు దానిని తిరస్కరించారు. అణుకోణాన్ని స్వయంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రే అధికారికంగా తిరస్కరించారు'' అని జైస్వాల్ పేర్కొన్నారు. ''అణు బెదిరింపులకు లొంగదని లేదా దానిని సాకుగా చూపినా సీమాంతర ఉగ్రవాదాన్ని అనుమతించబోమనే భారతదేశ దృఢ వైఖరి అందరికీ తెలిసిందే'' అని చెప్పారు. ''వివిధ దేశాలతో సంభాషణల సందర్భంగా ఇలాంటి పరిస్థితుల గురించి వారు వెలుబుచ్చే అభిప్రాయాలు వారి స్వంత ప్రాంతంలోనే వారిని బాధిస్తాయని'' కూడా చెప్పినట్లు ఆయన వివరించారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతును విశ్వసనీయంగా వెనక్కి తీసుకునేంత వరకు సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే ఉంచుతామని తెలిపారు. పారిశ్రామిక స్థాయిలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించిందని, ఆపరేషన్ సిందూర్ పేరుతో భారతదేశం ధ్వంసం చేసిన ఉగ్రవాద స్థావరాలు కేవలం భారతీయుల మరణాలకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక మంది అమాయకుల మరణాలకు కారణమయ్యాయని జైస్వాల్ తెలిపారు.

## నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

కొమొరిన్ ప్రాంతంలోని మరిన్ని ప్రాంతాలకు; దక్షిణ బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు; మొత్తం అండమాన్, నికోబార్ దీవులు; అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలకు; రానున్న మూడు నుండి నాలుగు రోజుల్లో మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ కార్యాలయం తెలిపింది. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీ కంటే ముందుగానే మే 27న కేరళకు రుతుపవనాలు వచ్చే అవకాశముంది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు పలకరిస్తున్నాయి. ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. అలా జరిగితే 2009 తరువాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం మళ్లీ ఇప్పుడే అవుతుంది. ఆ ఏడాది మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. జూన్ 1న రుతుపవనాలు కేరళకు వచ్చిన తరువాత జూలై 8 నాటికి మొత్తం దేశాన్ని కవర్ చేస్తాయి. ఇది సెప్టెంబర్ 17న వాయువ్య భారతదేశం నుండి తిరోగమనం ప్రారంభమవుతుంది. అక్టోబర్ 15 నాటికి పూర్తిగా ఉపసంహరించుకుంటుంది. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతంతో ముడిపడి ఉన్న ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసిపుచ్చింది. భారతదేశ వ్యవసాయ రంగానికి రుతుపవనాలు చాలా కీలకమైనవి. జనాభాలో దాదాపు 42 శాతం మంది జీవనోపాధికి వ్యవసాయమే జీవనాధారం. దేశ జిడిపికి 18 శాతం దోహదపడుతుంది. దేశవ్యాప్తంగా తాగు నీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి కూడా ఇది చాలా ముఖ్యమైనది.

## జవాబివ్వని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటు ద్వారా ప్రజలకు జవాబుదారీ వహించాలి తప్ప మరోమార్గంలో (టీవీ లైవ్ ప్రసంగం) దీనిని తప్పించుకోవడం సాధ్యంకాదని గుర్తుచేసింది. సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించిన మోదీ చేసిన ప్రసంగంలో కీలక ప్రశ్నలకు సమాధానాలు దాటవేశారని పార్టీ విమర్శించింది. అందువల్ల తక్షణం జాతీయ భద్రత, దేశ ప్రయోజనాలు, భారత సార్వభౌమాధికారం, విదేశాంగ విధానం వంటి అనేక కీలక విషయాలు కూలంకషంగా చర్చించేందుకు తక్షణం పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఐ తన డిమాండ్‌ను పునరుద్ఘాటించింది. ''టీవీ ద్వారా ఏకపక్ష అభిప్రాయాలు వ్యక్తం చేయడం కాదు, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన మనదేశ అత్యున్నత చట్టసభలో ఈ విషయాలన్నింటిపైనా అనివార్యంగా సమగ్ర చర్చ జరగాలి'' అని స్పష్టం చేసింది. భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ అవగాహనకు సంబంధించి అమెరికా పాత్ర, అందరికంటే ముందుగా ఆ దేశం స్వయంగా ప్రకటించుకున్న మధ్యవర్తిత్వ విజయం వంటి అనేక అంశాలను మోదీ ఉద్దేశపూర్వకంగా తన ప్రసంగంలో ప్రస్తావించలేదని పార్టీ జాతీయ కార్యదర్శివర్గం విమర్శించింది. ''దక్షిణాసియా, భారత ఉపఖండప్రాంతంలో శాశ్వతశాంతి సాధనకు అనుసరించే విశ్వసనీయమైన మార్గం ఏమిటో ప్రధానమంత్రి చెప్పలేదు, భారతదేశం ఎట్టిపరిస్థితుల్లోనూ అణ్వాయుధ బెదిరింపులను సహించబోదని వాగ్దానం చేయలేదు, ఉగ్రవాదులు విసిరే ఎలాంటి సవాళ్ళనైనా దీటుగా ప్రతిఘటించేందుకు సంసిద్ధంగా ఉన్నామని ప్రకటించలేదు, ఈ విషయాలు తప్ప ఆయన జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో అలంకారికశాస్త్రాన్ని ఉపయోగించి పూర్తిగా యుద్ధాభివర్ణనలు చేస్తూ తన ప్రసంగం కొనసాగించారు. ఆయన గంభీర ప్రకటనల్లో ఎక్కడా స్పష్టత లేదు, ప్రస్తుత తాజాపరిస్థితుల సంక్లిష్టత గురించి చెప్పడంలో ఆయన విఫలమయ్యారు, ప్రత్యేకించి భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ అవగాహనలో అంతర్జాతీయ పాత్రధారుల గురించీ, జాతికి అత్యావశ్యకమైన జవాబుదారీతనం గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

తెరవెనుక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాత్ర ఏమిటో చెప్పకుండా దాటవేశారు. ఈ దాటవేతవల్ల ప్రధాని ప్రసంగంలో దాపరికాలేమైనా ఉన్నాయా? అనే ముఖ్యమైన ప్రశ్నలు తలెత్తాయి. కశ్మీరు సమస్య భారత్–పాకిస్థాన్‌లకు చెందిన ద్వైపాక్షిక సమస్యగానే చూడాలన్నది భారతదేశ స్థిరమైన, కఠినమైన వైఖరి, ఒకవేళ తెరవెనుక పని చేసిన బాహ్యశక్తులు మన రెండు దేశాలమధ్యా చర్చలను ప్రభావితం చేశాయా? అనే విషయాన్ని, వారి భాగస్వామ్యాన్ని గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. సత్యావిష్కరణ, దాపరికంలేని బాహాటత్వం, సమన్యాయంవల్ల శాంతిసాధన సాధ్యమవుతుందితప్ప కేవలం చర్చల ద్వారా మాత్రమే శాంతిసాధన సాధ్యంకాదు. ప్రభుత్వానికి తన ఉద్దేశాలపట్ల చిత్తశుద్ధి ఉంటే, చేతలకు దాపరికంలేని మాటలు కూడా తోడవ్వాలి. ఈ క్రియాత్మక చర్యలకు అన్ని దౌత్యమార్గాలద్వారా స్పష్టమైన వివరణ ఉండాలి, దృఢమైన జవాబుదారీతనానికి దేశీయంగా కట్టుబడి ఉండాలి.

ఆపరేషన్ సిందూర్‌లో చెప్పినట్టుగా సరిహద్దుల వెంట ఉన్న ఉగ్రవాద మౌలికస్థావరాలకు నష్టం జరిగింది. తర్వాత పాకిస్థాన్ నుండి ఎదురైన ప్రతీకార చర్యలు భారత గడ్డపై పౌరులు, సైనికుల ప్రాణనష్టానికి దారితీశాయి. దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏమిటంటే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతగడ్డపై మనకు జరిగిన నష్టం గురించి తన ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు.

కాల్పుల విరమణ అవగాహన ప్రకటన భారత్–పాకిస్థాన్ రెండు దేశాలకూ సమానంగా ఇబ్బంది తెచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న శాంతికాముకులైన ప్రజలు ఉద్రిక్తతలు సడలిపోవాలని డిమాండ్ చేశారుతప్ప భారతదేశ నాయకత్వంగానీ, పాకిస్థాన్ నాయకత్వంగానీ ఆ డిమాండ్ చేయలేదు. కానీ ఈ కాల్పుల విరమణ అవగాహన గురించి డోనాల్ ట్రంప్ ముందుగా ప్రకటించుకున్నారు. ఆ గొప్పతనమంతా తన మధ్యవర్తిత్వం చలవేనని చెప్పుకున్నారు. ఆ తర్వాత భవిష్యత్‌లో రెండు దేశాలతోనూ వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతానని కూడా ప్రకటించారు. ఈ ప్రకటన వల్ల భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి గురించి, మన సార్వభౌమాధికారానికి కలిగిన నష్టం గురించి ఆందోళన కలిగించే ప్రశ్నలు తలెత్తాయి. మూడోవ్యక్తి జోక్యం లేకుండా భారత్–పాకిస్థాన్ దేశాలు రెండూ సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలన్నది ప్రధానాంశం, సిమ్లా ఒప్పందం అదే. కానీ అసాధారణ పరిణామాలవల్ల సందేహాలు తలెత్తాయి.ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం గురించి, ఈ పరిణామాల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారు? ట్రంప్ చేసినట్టు చెప్పుకుంటున్న మధ్యవర్తిత్వ నిబంధనలు ఏమిటి? ట్రంప్ ప్రతిపాదించిన వాణిజ్య విస్తరణకు సంబంధించిన నిబంధనలు ఏమిటి? భారత ఆర్థిక వ్యవస్థపై అది ఎలాంటి ప్రభావం చూపించబోతోంది? భారత విదేశాంగ విధానంపై ట్రంప్ చేసిన మధ్యవర్తిత్వ నిబంధనలు ఎలాంటి ప్రభావం చూపించబోతున్నాయి? ఈ ప్రశ్నలన్నింటికీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ద్వారా సమాధానాలు చెప్పడంలో మోదీ విఫలమయ్యారు'' అని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గం తన ప్రకటనలో విమర్శించింది.

## భారత్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వాస్తవావిష్కరణ చేశారు. అనేక ఇస్లామిక్ దేశ ఋులతోపాటు ప్రధాన దేశాలకు చెందిన సైనిక దౌత్యవేత్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. స్వీడన్, నేపాల్, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్ తదితర దేశాలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఐడిఎస్ (ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్) కేంద్ర కార్యాలయం ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ చేసింది. ''లెఫ్టినెంట్ జనరల్ డి.ఎస్.రాణా 70 దేశాలకు చెందిన సైనిక దౌత్యవేత్తలకు ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. దేశ ప్రజలు చేసిన తీర్మానం ద్వారా, భారతదేశ సాయుధబలగాలు తన బలపరాక్రమాలను ఎలా ప్రదర్శించినదీ, కొత్తతరం యుద్ధతంత్రం ద్వారా భారత్ తన సైన్యం తన ఆధిపత్యాన్ని ఎలా ప్రదర్శించిందీ వివరించింది'' అని ఐడిఎస్ తన ఎక్స్ పోస్టింగ్‌లో పేర్కొంది. మే ఏడో తేదీ నుండి నాలుగు రోజులపాటు భారత్–పాకిస్థాన్ మధ్య జరిగిన అనధికార సైనిక చర్యల గురించి ప్రపంచ దేశాలలో, ప్రపంచ మీడియాలో పాకిస్థాన్ పచి అబద్ధాలు ప్రచారం చేసింది. అసత్య ప్రకటనలతోపాటు వేరే చోట్ల దాడులకు సంబంధించిన పాత ఫొటోలను కూడా అప్‌లోడ్ చేసి తామే దాడుల్లో భారత ఆయుధ సంపత్తిని కూల్చివేశామని ప్రకటించుకుంది. ఈ నేపథ్యంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానంద్వారా త్రివిధ దళాల సమన్వయంతో భారతదేశం సాధించిన యుద్ధ విజయాలను ప్రపంచదేశాలకు భారతదేశం గడచిన మూడు రోజులుగా వివరిస్తూ వాస్తవావిష్కరణ చేస్తున్నది. ఇందులో భాగంగా రక్షణ గూఢచారి సంస్థ డైరెక్టర్ జనరల్ ఢిల్లీలో పలుదేశాల సైనిక దౌత్యవేత్తలకు ఈ వివరాలు తెలియజేశారు. భూతలం,గగనతలం,సముద్రతలాలలపై పనిచేసే భారత సైనిక బలగాలు ఉమ్మడి వ్యూహంతో, సమన్వయంతో ఏ విధంగా పాకిస్థాన్ సైనిక లక్ష్యాలను దెబ్బ తీసినదీ డి.జి. డిఐఎ వివరించారు. వక్రబుద్ధితో పాకిస్థాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని యావత్ భారత దేశం ఏకగ్రీవంగా ఖండించిందనీ, భారత రక్షణ దళం, సైనికబలగాలకు చెందిన అధికారులు గడచిన కొద్ది రోజులుగా జరిగిన పరిణామాలను, వాస్తవాలను ప్రత్యక్షంగా ప్రపంచానికి తెలియజేయడం భారత విశ్వసనీయతకు సంబంధించిన ఎంతో మంచి విషయమని ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు చెప్పారు.

## ట్రంప్ వ్యాఖ్యలపై ప్రశ్నిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పుడు అసలు విషయం ఏమిటి?, ఏం జరిగింది?, టెలిఫోన్‌లో జరిగిన సంభాషణలపై చర్చిస్తామన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వానికి ప్రధాని మోదీ లొంగిపోయారా అనే ప్రశ్నకు ఖర్గే బదులిస్తూ ఇప్పుడు ఈ విషయంపై మాట్లాడడం సరైంది కాదన్నారు. ప్రస్తుతం తాను పార్టీ సమావేశానికి వెళ్తున్నానని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతానని, అప్పుడు వారు ఏం చేస్తారో చూద్దామని చెప్పారు. నాలుగు రోజుల పాటు జరిగిన తీవ్రమైన సరిహద్దు డ్రోన్, క్షిపణి దాడుల తర్వాత సైనిక సంఘర్షణను ముగించడానికి భారత్, పాకిస్తాన్ శనివారం ఒక అవగాహనకు వచ్చాయి. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంలు) అన్ని కాల్పులు, సైనిక చర్యలను ఆపడానికి ఒక అవగాహనకు వచ్చాయని, మూడవ పక్షం ప్రమేయం లేదని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

## పాక్‌కు లక్ష్మణరేఖ

(మొదటి పేజీ తరువాయి)

పలకరించారు. ఈ సందర్భంగా ఆయన సైనికులతో సంభాషించారు. తరువాత ఎస్ 400 వ్యవస్థ ట్రేడ్ మార్క్ త్రిశూలాన్ని ఎంబ్రాయిడరీ చేసిన వెస్టర్న్ ఎయిర్ కమాండ్ టోపీని ప్రధాని మోదీ ధరించారు. అనంతరం ఎస్ 400 వ్యవస్థ కనిపించే విధంగా ఏర్పాటు చేసిన వేదిక పై నుంచి ఆయన సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. పొద్దున్నే మీ దర్శనం చేసుకునేందుకు తాను ఇక్కడికి వచ్చానని మోదీ అన్నారు. అనేక దశాబ్దాల పాటు భారత సాహసాల చరిత్రపై ఎలాంటి చర్చ సందర్భంలోనైనా మీకు ఒక స్థానం ఉంటుందని అన్నారు. మీరు వర్తమానానికే కాకుండా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అని వైమానిక యోధులను ఉద్దేశించి ప్రశంసించారు. భారతీయ డ్రోన్‌లు, మిస్సైల్‌ళ్ళ కచ్చితత్వం, వేగాన్ని చూసి కంగుతిన్న పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు గడుపుతుందని పేర్కొన్నారు. కేవలం పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలనే కాకుండా అపవిత్రమైన ఉద్దేశ్యం, దుస్సాహసాన్ని కూడా ఓడించామని మోదీ అన్నారు. ఆదంపూర్ వైమానిక స్థావరంపై పాకిస్థాన్ అనేక మార్లు దాడులు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, మన బలమైన రక్షణ వ్యవస్థ విఫలం చేసిందన్నారు. భారతదేశ సైనిక స్థావరాలకు నష్టం కలిగించడంలో పాకిస్థాన్ విఫలమైందని, వారి భూభాగం నుండి ఉగ్రవాదం కొనసాగినట్లయితే వారూ నిర్మూలించబడతారని ఆయన హెచ్చరించారు. 'మన సాయుధ దళాలు అణు బెదిరింపు గాలి తీసేసినప్పుడు, మన శత్రువులు 'భారత్ మాతా కీ జై' ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు' అని ఆయన అన్నారు. 'భారత్ మాతా కీ జై కేవలం నినాదం కాదు, దేశం కోసం తమ ప్రాణాలను అర్పించడానికి మన సైనికుల ప్రతిజ్ఞ. మన డ్రోన్లు క్షిపణులు మన శత్రువులను తాకినప్పుడు, వారు 'భారత్ మాతా కీ జై' అనే నినాదాన్ని వింటారు' అని ఆయన అన్నారు.'మీ శౌర్య గాథలు చరిత్రలో శాశ్వతంగా నిలబడతాయి. మన ఆర్మీ, ఎయిర్ ఫోర్స్,నేవీ సిబ్బందికి నేను వందనం చేస్తున్నాను' అని ప్రధాని మోదీ అన్నా రు. భారతదేశంపై దుష్ట దృష్టిని సారించడం అంటే వారి నాశనానికి దారితీస్తుందనే విషయా న్ని ఉగ్రవాదాన్ని పోషించేవారు గ్రహించారని ప్రధానమంత్రి అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' అంటే మామూలు ప్రచారం కాదని, భారతదేశ విధానం, ఉద్దేశ్యం, నిర్ణయాత్మక సామర్థ్యంతో కూడిన త్రిసూత్రాలు అని, ఇది శాంతి సందేశమిచ్చిన బుద్ధుడు, శతృవులకు వ్యతిరేకంగా సిక్కుల ఆర్మీని తయారుచేసిన గురుగోవింద్ సింగ్‌ల భూమి అని దృఢంగా చాటుకున్నామని అన్నారు. మన సోదరీమణులు, కుమార్తెల సిందూరాన్ని తుడిచిపెట్టిన ఉగ్రవాదులను వారు దాక్కున్న ప్రదేశానికి వెళ్ళి అంతమొందించామని మోదీ అన్నా రు. తమకు పాకిస్థాన్ సైనిక బలగాల రక్షణ ఉన్నదని ఉగ్రవాదులు భావించారని, కానీ, భారతీయ వైమానిక, నావిక, సైనిక దళాలు పాకిస్థానీ బలగాలను అణిచివేశాయన్నారు. ఉగ్రవాదులు భద్రం గా ఉన్నామని అనుకునేందుకు పాకిస్థాన్‌లో ఎ లాంటి ప్రదేశం లేదనే సందేశాన్ని ఇచ్చామని తెలిపారు. ఉగ్రవాదులను వాళ్ళు దాక్కున్న చోటుకు వెళ్ళి, తప్పించుకునే అవకాశం లేకుండా చంపేశామని ప్రధాని అన్నారు. పాకిస్థాన్ సరిహద్దుల్లో మొహరించిన బిఎస్ఎఫ్ వంటి కేంద్ర సాయుధ పోలీస్ బలగాలను ఆయన అభినందించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## వ్యవసాయ, అటవీ శాఖలు పరస్పరం సహకారం : మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయ, అటవీ శాఖలు పరస్పరం సహకారంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సచివాలయంలో మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ప్రధాన అటవీ సంచాలకులు, అటవీ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సువర్ణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అటవీ శాఖ పరిధిలోని భూముల్లో రోడ్ల నిర్మాణం, అటవీ పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎల్‌డబ్ల్యు రోడ్ల అభివృద్ధి, అలాగే ఖమ్మం, సత్తుపల్లి, కొత్తగూడెంలో నియోజకవర్గాల్లో అటవీ పార్కుల అభివృద్ధి, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అటవీ శాఖ అధికారులకు పలు కీలకసూచనలు చేశారు. ఇరు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించి, అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం
## పరితపించిన గురుప్రసాదరావు

పార్టీ విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిది

నేటి తరానికి గురుప్రసాదరావు ఆదర్శం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అల్లా గురుప్రసాదరావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత అల్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో లాయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకుడు వై.ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని అనేకమంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించేతత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదల పక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదలకు న్యాయ సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని అన్నారు. సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మిరియాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్‌డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్‌రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రనరేంద్రకుమార్, కమటం వెంకటేశ్వరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఆదుసుమల్లి సాయిబాబా, కందుల భాస్కర్, కె.జమలయ్య, యూసుఫ్, పద్మజ, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీంఖాన్, నాగులమీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, తూము చౌదరి, దయానంద్, మద్దెల శివకుమార్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, కుటుంబసభ్యులు కుమార్తె అరుణ, పి.రాధాక్రిష్ణ మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

### ప్రతీ జిల్లా కేంద్రంలోనూ..
## నైపుణ్యా శిక్షణా కేంద్రం

తెలంగాణను నైపుణ్యా హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం

డిసెంబర్ 9న 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ' శాశ్వత క్యాంపస్ ప్రారంభం

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణను నైపుణ్య హబ్‌గా తీర్చిదిద్దేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' మార్గ నిర్దేశంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' నిర్మాణ పనుల పురోగతిని ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి... పనులు సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేశామని వివరించారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవలేదని, కొంచెం సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఓవైపు పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూనే మరోవైపు తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలిదశలో భాగంగా మీర్ఖాన్ పేట్‌లోని స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలు, వైస్ ఛాన్సలర్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటిని ఈ ఏడాది డిసెంబర్ 9న లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం స్కిల్స్ యూనివర్సిటీలో సంబంధిత దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఫార్మా, రిటైల్, లాజిస్టిక్స్, ఏవియేషన్ అండ్ ఎయిర్పోర్ట్ మేనేజ్మెంట్ కోర్సులను అందిస్తున్నామన్నారు. ఈ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని, విజయవంతంగా పూర్తి చేసిన 70 శాతం నుంచి 80 శాతం మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ఏడాది వ్యవధిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఒకేసారి 100 అడుగులు వేయలేమని తెలిసినా... కొందరూ ప్రతిపక్ష నేతలు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

**భావితరాల అవసరాల కోసం..**

సుస్థిరాభివృద్దే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నాలుగో నగరంగా 'ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయాన్ని స్థానికంగా ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విసి వివిఎస్ఎస్ సుబ్బారావు, ఓఎస్డీ కం రిజిస్ట్రార్ చమాన్ మెహతా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన సమాచార కమిషనర్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నియమితులైన బోరెడ్డి అయోధ్యరెడ్డి, పి.వి.శ్రీనివాసరావు, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలోని సిఎం నివాసంలో మంగళవారం వారు కుటుంబ సమేతంగా రేవంత్‌రెడ్డిని కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. సమాచార కమిషనర్లుగా తమకు అవకాశం కల్పించినందుకు వారు సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## 31వరకు ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లేఔట్ రెగ్యులరైజేషన్ సీమ్ (ఎల్ఆర్ఎస్) ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్‌కు రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. అనంతరం దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి మే 31వరకు పొడిగించింది. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో మొదట దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మందకొండిగా సాగింది. ఇతరత్రా కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారాయి. ఈ నేపథ్యంలో రాయితీ గడువును పలు దఫాలుగా ప్రభుత్వం పొడిగించాల్సి వచ్చింది. 2020లో ప్రారంభమైన లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమకూరింది. ఈ నేపథ్యంలో మరింతమంది దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును పొడిగించారు.

## ధాన్యం సేకరణలో మేమే భేష్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్



**ప్రజాపక్షం/హైదారబాద్ :** ధాన్యం సేకరణకు సంబంధించి మాజీ హరీష్‌రావు చేసేవి అన్ని తప్పుడు ఆరోపణలేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హాయంలో ఇదే రబి సీజన్‌లో ఈ సమయానికి కేవలం 19.62 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తే తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల్లో ఇప్పటికే 43.10 లక్షల మెట్రిక్ టన్నులు (61.45 శాతం) ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేశామని చెప్పారు. ఇది గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంతో పోల్చితే 120 శాతం అధికమని, ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలని హరీష్ రావుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హితువు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా రైతులకు పూర్తిగా వెన్నుదన్నుగా నిలిచేందుకు చర్యలు చేపట్టమే కాకుండా ధాన్యం కొనుగోళ్లలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 8245 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రతి గింజను కనీస మద్దతుకే వరి ధాన్యాని కొనుగోలు చేయడమే కాకుండా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్‌ను సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. మీ హాయంలోనే కట్టి కాళేశ్వరం ప్రాజెక్టు మీ హాయంలోనే కూలిపోయిందని, అయినా రాష్ట్రంలో ఏడాది పంట కాలంలో మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కావడం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అని తెలిపారు.

## చార్మినార్ వద్ద సుందరీమణుల హెరిటేజ్ వాక్

కట్టుదిట్టమైన భద్రతలో

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మిస్ వరల్డ్ అందగత్తెలు మంగళవారం హైదరాబాద్‌లోని చారిత్రాత్మక కట్టడం చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ చేశారు. ప్రపంచ ప్రఖ్యాత చార్మినార్ వద్దకు 109 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌లు చేరుకోవడంతో పాతబస్తీకి వన్నెలు దిద్దారు. హెరిటేజ్ వాక్ వచ్చిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు సంప్రదాయ అరబ్బీ, మర్ఫా సంగీతంతో కళాకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారంతా చార్మినార్ పరిసరాల్లో తిరుగుతూ సందడి చేశారు.

చార్మినార్ వద్ద ఫోటోలు, సెల్ఫీలతో హల్‌చల్ చేస్తూ మైమరచిపోయారు. చార్మినార్ చరిత్రను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ కట్టడం ముందు అందగత్తెలు గ్రూప్ ఫోటో దిగారు. చార్మినార్ సమీపంలోని చుడీ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో వివిధ రకాల గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువుల షాపింగ్ నిర్వహించారు. వీరంతా సుప్రసిద్ధ చౌహముల్లా ప్యాలెస్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక విందుకు హాజరయ్యారు. కాగా అక్కడ మిస్ వరల్డ్ కంటెస్టర్లకు మెహేంది వేయడానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు.



చౌముల్లా ప్యాలెస్‌లో నిజాం హయాంలో ఉపయోగించిన యుద్ధ ఆయుధాలు, గృహోపకరణ సామాగ్రి, నిజాం నవాబులు ఉపయోగించిన వివిధ రకాల వస్తువులు, ఓల్డ్ సిటీ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ఫోటో ప్రదర్శనలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా.. చార్మినార్ పరిసరాల్లోని చిల్లర వర్తక దుకాణాలు మూసివేయించారు.

### ఓరుగల్లుకు ప్రపంచ సుందరీమణులు

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ప్రపంచ సుందరీమణులు (మిస్ వరల్డ్ 2025 పోటీదారులు) బుధవారం వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగర వారసత్వాన్ని, సాంస్కృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని... అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి హరిత హోటల్‌లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం వీరి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 'తెలంగాణ జరూర్ ఆనా' అనే థీమ్‌తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్ ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

## కెటిఆర్‌కు పార్టీ బాధ్యతలు ఇస్తే స్వాగతిస్తా

కెసిఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉంటా

ఎమ్మెల్యే హరీశ్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్ఎస్‌లో ఎలాంటి విభేదాలు లేవని పార్టీ సీనియర్ నేత, సిద్ధిపేట ఎంఎల్ఎ టి. హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్‌కు తాను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను, కెసిఆర్ తర్వాత కెటిఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తాను, సహకరిస్తాను అని స్పష్టం చేశారు. గతంలో చాలాసార్లు ఈ అంశంపై స్పష్టత ఇచ్చాను అని హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో తనకు, కెటిఆర్‌కు మధ్య విభేదాలున్నాయన్న ప్రచారాన్ని హరీశ్ రావు కొట్టిపారేశారు. పార్టీ అధినేత కెసిఆర్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, ఆయన ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని చెప్పారు. కెసిఆర్‌కు తాను రాముడికి హనుమంతుడిలా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను అన్నారు. కెసిఆర్ మాటే తన బాట అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ గీత దాటే ప్రసక్తి లేదన్నారు. అందరం కెసిఆర్ నాయకత్వంలోనే కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. తనపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని అప్పుడే ఖండించానన్నారు. తమ పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారని హరీశ్‌రావు తెలిపారు.

**ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోయామని ప్రజలు గ్రహించారని, తిరిగి కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదన్యానరు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి సరస్వతి పుష్కరాలు

ఏర్పాట్లపై ఆరా తీసిన మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం వద్ద ఈ నెల 15 నుంచి జరిగే సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. పుష్కర ఏర్పాట్లపై సురేఖ ఆరా తీశారు. ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖలకు నిధులు విడుదలయ్యాయని సురేఖ తెలిపారు. తాజాగా మంగళవారం మరో రూ.8.2 కోట్లను విడుదల చేశారు. ఈ పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణీ సంగమంలో జరగనున్నాయి, ఇది గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమస్థలంగా ప్రసిద్ధి చెందింది. సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుఅ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంత్రి కొండా సురేఖకు వివరించారు. సరస్వతి పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టర్ స్వయంగా తాత్కాలిక బస్టాండ్, సరస్వతి విగ్రహం, విఐపి ఘాట్, భక్తులు పుష్కర స్నానాలు చేసే త్రివేణి సంగమ ప్రాంతాలను పరిశీలించారు. మిగిలిన అన్ని పనులను బుధవారం వరకు పూర్తి స్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. భక్తులు సురక్షితంగా స్నానాలు చేయగలిగేలా ఘాట్ వద్ద విద్యుత్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. స్వచ్ఛ పుష్కరాలు కావాలని భక్తులు వినియోగించిన వ్యర్థాలను డస్ట్ ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని సూచించారు. వివిధ పనులకు ఉపయోగించిన తదుపరి మిగిలిన పనికిరాని వస్తువులను గ్రామ పంచాయతీ నిర్దేశించిన ప్రాంతాల్లో వేసి పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. 15న ప్రారంభమయ్యే పుష్కరాలు ఈ నెల 26తో ముగుస్తుంది. పుష్కరాల సందర్భంగా 17 అడుగుల సరస్వతీ దేవి విగ్రహం, కాళేశ్వరం వద్ద ప్రతిష్ఠించారు. భక్తుల వసతి కోసం 100 పడకల టెంట్ సిటీ ఏర్పాటు చేశారు. స్నాన ఘాట్లు, మార్చిడి గదులు, తాగునీటి సౌకర్యాలు, శుభ్రమైన టాయిలెట్లు: భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. పితృ తర్పణాదుల కోసం ఏర్పాటు ప్రత్యేకంగా పిండప్రధాన మండపాలు సైతం ఏర్పాటు చేశారు.

## ఉద్యోగులతో సిఎం చర్చలు జరపాలి

తక్షణమే పిఆర్‌సి, ఐదు డిఎలు చెల్లించాలి

తెలంగాణ ఎంప్లాయిస్ కో-ఆర్డినేషన్ కమిటీ



**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 5 డిఎలను చెల్లించాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరింది. ఉద్యోగ సంఘాల నేతలలో చర్చలు జరిపి, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే సమరభేరి మోగిస్తామని కమిటీ ప్రకటించింది. తమ సమస్యలపై త్వరలో గవర్నర్‌ను, సిఎంను, సిఎస్‌ను కలుస్తామని తెలిపారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం తెలంగాణ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధులు మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, శాసనమండలి మాజీ స్పీకర్ స్వామిగౌడ్, మాజీ ఎంఎల్‌సి పాతూరి సుధాకర్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నేతలు విఠల్, దేవీప్రసాద్, రవీందర్‌రెడ్డి, సుమిత్ర మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి నెలవారీగా రూ.18 వేల కోట్ల ఆదాయం మాత్రమే వస్తున్నదని, ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు స్వీయ నియంత్రణ పాటించాలని సిఎం వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ చర్య ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల ముందు దోషులుగా చిత్రీకరించడమేనని వారు పేర్కొన్నారు. ఒక్క పైసా కూడా ఖర్చు కానీ ఉద్యోగుల 34 డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. స్వామిగౌడ్ పాత పెన్షన్ పద్ధతి (ఒపిఎస్)ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, డివిజన్ - 14, జిహెచ్ఎంసి

NIT NO. 07/ఇ.ఇ.14/జిహెచ్ఎంసి/2025–26 తేదీ: 13.05.2025; పని పేరు: డివిజన్ 14, కెజెడ్, జిహెచ్ఎంసి కింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు; అంచనా మొత్తం/రూపాయలలో: 10361568; బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ మరియు సమయం: ఐటెం నెం.01 14.05.2025/ ఉదయం 11 గం.లకు, 17.05.2025/ ఉదయం 11.15 గం.లకు, ఐటెం నెం.02 నుండి 05 వరకు 14.05.2025/ ఉదయం 11 గం.లకు 21.05.2025/ ఉదయం 11.15 గం.లకు; పేరు మరియు అధికారి చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 14 జిహెచ్ఎంసి 5వ అంతస్తు అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ కోసం మరిన్ని వివరాలను ఈ –ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

Sd/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 14, జిహెచ్ఎంసి

DIPR R.O. No: 1757-PP/CL/ADVT/1/2025-26 Date:13.05.2025

తెలంగాణ రాష్ట్ర దక్షిణ విద్యుత్ పంపిణీ లిమిటెడ్

టెండర్ ప్రకటన No: 02/25-26

(A)spec.T-106/24-25(G): 33/11 Kv వద్ద రోడ్ నెంబర్ 2వద్ద PTR-IIమెరుగుదల, SS (B) Spec. T-115/24-25(G): మీరాలం ఫిల్టర్ బెడ్స్ 33/11కెవి వద్ద PRT-II మెరుగుదల, SS (C) Spec.T-15(ఎస్‌సి రిజర్వ్‌డ్ ): 33/11 KV నిమ్స్ వద్ద PTR-I మెరుగుదల, SS, (D),Spec, T-16: 33/11 KV అల్విన్ SS వద్ద PTR-IIIమెరుగుదల, (E)Spec .T-17: 33/11 KV హెచ్.ఏ.ఎల్ వద్ద PTR-II మెరుగుదల, SS(F) Spec,T-18: 33/11KV మోతీమహల్ వద్ద PTR-I మెరుగుదల, SS(G)Spec.T-19: 33/11KV IICT వద్ద PTR-II మెరుగుదల, SS(H)Spec.T-20: 33/11KV బతుకమ్మకుంట వద్ద PROV.Addtl PTR, SS(I)Spec, T-21: 33/11KV ఫీవర్ హాస్పిటల్ వద్ద Prov.of addtl PTR, SS(J) Spec.T-22(ఎస్‌సి రిజర్వ్‌డ్):33/11KV మలక్‌పేట్ B క్వార్టర్స్ వద్ద PTR-I మెరుగుదల, SS,(K) Spec,T-23: 33/11 KV టోలీచౌకి వద్ద PTR-I మెరుగుదల, SS,(L)Spec,T-24(ఎస్‌టి రిజర్వ్‌డ్): 33/11KV ఉస్మానియా హాస్పిటల్ SSవద్ద PTR-I మెరుగుదల కోసం పైన తెలియపర్చబడిన వాటికి రిజిస్టర్డ్ అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానించబడ్డాయి. మరిన్ని వివరాల కోసం ఈ వెబ్‌సైట్ https://tgsouthernpower.org)ను సందర్శించండి లేదా phone : 040-23431333/1112/1125లో సంప్రదించవచ్చు.

Sd/- సూపరింటెండింగ్ ఇంజనీర్ / SCADA TGSPDCL/Hyderabad.

DIPR R.O.No.1779-PP/CL/ADVT/1/2025-26, Date:13-05-2025

ప్రజాపక్షం
బుధవారం, మే 14

# ట్రంప్ అహాన్ని దెబ్బతీసిన చైనా

ప్రపంచ రాజకీయాన్ని కేవలం వాణిజ్యమే శాసిస్తుందనుకునే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాపారవేత్త మనస్తత్వాన్ని దెబ్బతీసింది కమ్యూనిస్టు చైనా ప్రజారిపబ్లిక్. జనవరి 20న ఒక దఫా విరామంతో రెండవసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన విజయగర్వంతో కావచ్చు ట్రంప్ మహాశయుడు ప్రపంచంపై వాణిజ్య యుద్ధం ప్రారంభించటం తెలిసిందే. అమెరికాను మహోన్నత దేశంగా తిరిగి నిలబెట్టాలంటే (మెగా) దాని వాణిజ్య లోటును తక్షణం కనీస స్థాయికి తగ్గించాలి. అంటే ఖర్చులు తగ్గించాలి, ఆదాయం పెంచుకోవాలి. అయితే ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తగా ఆర్థికవేత్త కాదు. ఆయన ప్రపంచకుబేరుడు ఎలాన్‌మస్క్ సారథ్యంలో నియమించిన పరిపాలనా సంస్కరణల కమిటీకి వ్యాపారం తప్ప రాజకీయం తెలియదు. ప్రభుత్వ వ్యయం తగ్గించుకునే చర్యల్లో భాగంగా అధ్యక్షుడు ట్రంప్ వాతావరణ రక్షణ పారిస్ ఒప్పందం నుంచి వైదొలగటం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి నిష్క్రమణ, అమెరికన్ ఎయిడ్ కార్యక్రమం రద్దు వగైరా ఏకపక్ష నిర్ణయాలు ప్రకటించారు. అదే సమయంలో యూరప్ భద్రతకు హామీగా ఉన్న నాటో కూటమి నిర్వహణకు యూరప్ దేశాలు తమ కంట్రిబ్యూషన్ పెంచాలని లేనట్లయితే వాటి రక్షణ అవే చూసుకోవాలని కల్లోలం సృష్టించారు. అదే సమయంలో యూరోపియన్ యూనియన్, బ్రిటన్ల నుంచి దిగుమతులపై సుంకాలు ఇబ్బడిముబ్బడి చేశారు. యూరప్‌తో ఘర్షణ కొనసాగుతుండగానే తమతో వాణిజ్యం చేసే అనేక దేశాలపై వరుసబెట్టి దిగుమతి సుంకాలు భారీగా పెంచారు. అక్రమవలస ప్రజలను వెనక్కు తరలించటం, కెనడాను 52వ రాష్ట్రంగా చేసుకుంటామని, ఐస్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని విస్తరణవాద హెచ్చరికలు చేశారు. అమెరికాతో వాణిజ్యం చేస్తున్న 123దేశాలపై దిగుమతి సుంకాల పెంపుదలను వాటిని కొత్త వాణిజ్య ఒప్పందాలకై లొంగదీసుకునే అస్త్రంగా ట్రంప్ ప్రయోగించారు. కొన్నిదేశాలపై పెంచిన సుంకాల అమలును వాయిదా వేశారు. అనేక దేశాలు ట్రంప్ పెంచిన సుంకాలకు దీటుగా తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు పెంచాయి. కేవలం 23 దేశాలు మాత్రమే కొత్తగా వాణిజ్య చర్చలకు ముందుకు వచ్చాయి. రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికాను ఎదుర్కొంటున్న, అనేక ఉత్పత్తుల్లో అమెరికాను మించిపోయిన చైనా ఆర్థిక శక్తిని దెబ్బతీయటం ద్వారా ప్రపంచ వ్యవహారాల్లో దాని ప్రభావాన్ని, పాత్రను తగ్గించే యోచనతో అధ్యక్షుడు ట్రంప్ చైనా నుంచి దిగుమతులపై అంచెలంచెలుగా సుంకాలు పెంచుతూ 145శాతం వరకు పెంచారు. కొన్ని వస్తువులపై 250 శాతం సుంకం విధించారు. చైనా తొణకలేదు, బెదరలేదు. అదీ అదేశాతం కొంతమేరకు దిగుమతి సుంకాలు పెంచింది. అదే సమయంలో తమ ఎగుమతులను ఇతర దేశాలకు మళ్లించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా వాణిజ్య చర్చలకు వస్తుందని ఆశించిన ట్రంప్ నిరాశ ఎదుర్కొన్నారు. చివరకు తనే చొరవ తీసుకుని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడారు. పర్యవసానంగా మంగళవారం జెనీవాలో ఇరుదేశాల వాణిజ్య ప్రతినిధుల మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయి. 80 శాతం సమంజసమని కొద్దిరోజుల క్రితం అన్న ట్రంప్ నాలుక మరింత మడుచుకోవాల్సి వచ్చింది. చైనా నుంచి దిగుమతులపై తమ 145శాతం సుంకాన్ని 30శాతానికి తగ్గించుకోవటానికి అమెరికా ప్రతినిధులు అంగీకరించగా, అమెరికా వస్తువులపై తమ సుంకాలను చైనా 10శాతానికి తగ్గించింది. ఇరువురూ సరుకులపై సుంకాల్లో 91శాతం రద్దు చేయటానికి, మరో 24శాతాన్ని 90 రోజుల పాటు నిలుపుదల చేయటానికి అంగీకరించినట్లు చైనా వాణిజ్యమంత్రి చెప్పారు. అంటే మొత్తం 115 శాతం తగ్గుదల అమలులోకి వచ్చింది. అమెరికా సుంకాలకు ప్రతిగా ఏప్రిల్ 2 నుంచి తాము తీసుకున్న ఇతర చర్యలు ఉపసంహరించుకోటానికి చైనా అంగీకరించింది. ఈలోపు ఇరుదేశాలకు ప్రయోజనదాయకంగా వాణిజ్య చర్చలు జరుగుతాయి. ఇది ట్రంప్‌లో హృదయ పరివర్తన కాదు. పరిస్థితుల ఒత్తిడి. సుంకాల పెంపుదల వల్ల అనేక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవటాన్ని నిరసిస్తూ అమెరికా నగరాల్లో వేలాదిమంది ప్రదర్శనలు, ఈ విధానాలతో సంవత్సరాంతానికి ఆర్థిక మాంద్యం సంభవించవచ్చన్న ఆర్థికవేత్తల అంచనాలు, పడిపోయిన ట్రంప్ రేటింగ్ ప్రభావం చూపాయి. అమెరికా అధ్యక్షుడి చిత్తచాంచల్యానికి ప్రపంచం బలికాకూడదు. పెద్దరికం నిలుపుకునే పద్ధతి ఇది కాదని ట్రంప్ ఇప్పటికైనా గుర్తిస్తే మేలు.

# సాంకేతికత పరదాలో ప్రపంచ గమనం



సుంకవల్లి సత్తిరాజు
9704903463

ఒకప్పుడు ప్రపంచం ఎంతో విశాలంగా కనిపించేది. దేశ విదేశాలకు పయనమంటే సముద్ర మార్గాలే ఏకైక దిక్కు. నెలల తరబడి చేసే ప్రయాణంలో కొంత మంది అనారోగ్యంతో మార్గమధ్యంలోనే మరణించేవారు. వైద్య, ఆరోగ్య సదుపాయాలు అరకొరగా ఉండేవి. పల్లెల పరిస్థితులు మరీ అధ్వాన్నంగా ఉండేవి. కమ్యూనికేషన్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో ప్రపంచంలో జరిగే సంఘటనలు బాహ్య ప్రపంచానికి తెలియడానికి చాలా సమయం పట్టేది. ప్రజలకు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేవి కావు. విద్య కేవలం కొంతమందికే పరిమితమై ఉండేది. విదేశీ విద్య గగనకుసుమంలా ఉండేది. అయితే నేడు ఆ పరిస్థితులు మారాయి. ప్రపంచం వేగంగా పరుగులు పెడుతున్నది. అన్నిరంగాలకు సాంకేతిక రంగం విస్తరించడం వలన కమ్యూనికేషన్ వ్యవస్థ ఆధునీకరణ సంతరించుకోవడం వలన నేడు ప్రపంచం' గ్లోబల్ విలేజ్' గా మారిపోయింది. సాంకేతిక రంగం జన జీవన గమనాన్ని మార్చేసింది. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా ప్రపంచాన్ని పెను మార్పులకు గురి చేస్తుందని ఎవరూ ఊహించలేదు. రాబోయే కొద్ది సంవత్సరాల్లో ప్రపంచాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పూర్తిగా ఆవహించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వచ్చే ఏడాది నాటికి 50 శాతం కోడింగ్ ఎఐ చేస్తుందని మెటా ప్లాట్‌ఫామ్స్ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ చెబుతుంటే, మైక్రోసాఫ్ట్‌లో ఇప్పటికే 30 శాతం కోడింగ్ ఎఐ చేతుల్లోకి వెళ్ళిందని ఆ సంస్థ సిఇఒ సత్య నాదెళ్ళ పేర్కొనగా,హేమా హేమీల కందని కోడింగ్ ఎఐ స్వంతమని స్పేస్ ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించడాన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో ఎఐ ప్రాధాన్యత ఎలా ఉండగలదో ఊహించగలం. భవిష్యత్తులో ఎఐ మీద పట్టు గల వారికే ఉద్యోగాలు దక్కుతాయి. సాఫ్ట్ వేర్ రంగం సాఫ్ట్ నెస్ కోల్పోయింది. కష్టించి పని చేసి, అప్పగించిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలిగితేనే కొంత కాలం ఉద్యోగాల్లో కొనసాగగలరు. నేటి చదువులు, మార్కులు సాఫ్ట్ వేర్ రంగంలో రాణించడానికి ఉపకరించగలవా? అనే సంశయం కలగడం సహజం. మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు ఒడిసిపట్టుకుని, ఉద్యోగాలు సంపాదించాలి. ఉద్యోగార్థులు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో తక్కువ వేతనాలతో పని చేసే వారికే టెక్ కంపెనీలు ప్రాధాన్యత నిచ్చే అవకాశాలున్నాయి. ఇప్పటికే అర కొర జీతాలతో గొడ్డు చాకిరీ చేస్తున్నవారిని చూస్తున్నాం. మానసికంగా నలిగి పోతూ, ఉంటుందో, ఊడుతుందో తెలియని భద్రత లేని ఉద్యోగాల కోసం మనశ్శాంతి కోల్పోవడం కంటే ప్రత్యామ్నాయ ఉపాధిని అన్వేషించుకోవడం మంచిది.

మార్కులతో,ఇట్టే చదువులతో తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని భ్రమ పడే తల్లిదండ్రుల ధోరణి మారాలి. బోధనా పద్ధతులు కూడా మారాలి.అన్ని రంగాలు సాంకేతికతతో మేళవించిన కారణంగా ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా యావత్ ప్రపంచం స్తంభించిపోయే ప్రమాదముంది. సాఫ్ట్ వేర్ రంగానికి చెందిన నిపుణులు, ఉద్యోగులు, టెక్ కంపెనీలు పెరిగి సాంకేతిక వ్యవస్థలు దుర్వినియోగం కాకుండా ప్రపంచ జీవన గమనం సాఫీగా సాగడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయి.వర్తమాన ప్రపంచంలో చోటుచేసుకుంటున్న నేరాల్లో అత్యంత ఆధునిక నేరంగా 'సైబర్ క్రైమ్' పేరుగాంచింది. ఈ మాట వింటుంటే మున్నుమాటలు పట్టక మానవు. ఒకప్పటి సినిమాల్లో భయంకరమైన రౌడీ





వేషాల్లో వచ్చి, కిడ్నాపులు చేయడం, దోపిడీలకు పాల్పడడం వంటి సన్నివేశాలు కనిపించేవి. అయితే ఈఆధునిక సమాజంలో నిజంగా నిర్లజ్జగా క్షణాల్లో మోసాలు జరిగిపోతున్నాయి. కాలు బయటకు కదపకుండా, కోట్లు కూడబెట్టే విద్యలో కొంతమంది ఆరితేరిపోయారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరగాళ్ళకు కాసుల పంటగా మారింది. కోట్లు దండుకునే ఘరానా మోసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎక్కడో విదేశాల్లో కూర్చుని, చెమట పట్టకుండా, విద్యాధికులకు సైతం ముచ్చెమటలు పట్టించే వికృతమైన క్రీడా విన్యాసానికి పర్యాయపదంగా' సైబర్ క్రైమ్' పేరు గాంచింది. అశ్లీల దృశ్యాలను సాంఘిక మాధ్యమాల్లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి, సామాన్యుల నుండి సెలబ్రిటీలను సైతం మోసం చేసి, డబ్బులు గుంజుకోవడం చూస్తున్నాం. ప్రభుత్వ పథకాల పేరుతో, బ్యాంకు అధికారుల పేరుతో వివిధ రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ, ఎటిఎం పిన్ చెప్పమంటూ అజ్ఞాత వ్యక్తులు మాయమాటలు చెప్పడం, కెవైసి అప్ డేట్ కోసమంటూ ఒటిపి అడగడం, మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపడం, వాట్సాప్‌లలో లింకులు పంపించి, క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి సంఘటనలు పలుచోట్ల చోటుచేసుకుంటున్నాయి. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే తేడా లేకుండా నమ్మించి, బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయించడంతో ఏం చేయాలో అర్థంకాక ఎంతో మంది ఆవేదన చెందుతున్నారు. కష్టించి, సంపాదించిన సొమ్ము తాక్షణాల్లో మాయం కావడంతో ఏం చేయాలో అర్థంగాక అమాయకులు తీవ్రమైన మనోవ్యధకు గురవుతున్నారు. మన మాటలను, వీడియోలను పరిశీలించి, ఎడిట్ చేసి, మోసం చేయడం, శీల హననం చేయడానికి యత్నించడం, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడడం, తమ మాట వినకపోతే తీవ్రం గా నష్టపోతారంటూ, బెదిరింపులకు పాల్పడడం జరుగుతున్నది. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరుతో తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న ముఠాలు బయలు దేరాయి. సైబర్ క్రైమ్ నేరాలను నిరోధించడానికి టోల్ ఫ్రీ నెంబర్లు ఇవ్వబడ్డాయి. అనేక కేసులు నమోదవుతున్నాయి. అయితే కేసులు పెట్టడం వలన ఎంతమంది నేరస్థులు పట్టుబడుతున్నారో, ఎలాంటి శిక్షలు విధిస్తున్నారో అర్థం కావడం లేదు. భారతదేశంలో డిజిటల్ అరెస్టులకు చట్టబద్ధత లేకపోయినా,వీటి పేరుతో నేరస్థులు సాగిస్తున్న కార్యకలాపాలకు బెంబేలెత్తిపోతున్న అమాయకుల ఆక్రందనలకు అడ్డుకట్టవేయలేమా? సాంకేతిక రంగంలో పెను విప్లవం 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్'. కృత్రిమ మేధస్సుతో వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి, ఆధునీకరించిన సాంకేతిక ప్రక్రియతో వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రగతిని పరుగులు పెట్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సాఫ్ట్ వేర్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతం చేసే ప్రయత్నాలు వేగం పుంజుకున్నాయి. భవిష్యత్తులో కృత్రిమ మేధ కీలక భూమిక పోషించే అవకాశముంది. అయితే ఇలాంటి కృత్రిమ మేధ సైబర్ నేరస్థులకు స్వర్గధామంలా మారడం దురదృష్టకరం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో మన మాటలను, మన వీడియోలను మార్ఫింగ్ చేసి, వాట్సాప్ ద్వారా పంపించి, డబ్బులు పంపించమంటూ కోరడం, ఆ వీడియో లు నిజమేనని నమ్మి డబ్బులు పంపించడం ద్వారా ఆర్థికంగా నష్టపోతున్న వారు ఎవరిని ఆశ్రయించాలో తెలియక తికమక పడుతున్నారు. కేసులు పెట్టినా ఫలితం ఉంటుందనే నమ్మకం లేక దిగాలు పడుతున్న వారికి న్యాయం జరుగుతుందా? టెక్నాలజీ దుర్వినియోగం విశృంఖలంగా కొనసాగుతున్నది. మన ప్రయోజనాల కోసం మనం నిర్మించుకున్న సాంకేతిక ప్రపంచం వక్రమార్గంలో పయనిస్తున్నది. విద్య, వైద్య, ఆర్థిక, రవాణా, కమ్యూనికేషన్, సాంస్కృతిక రంగాల్లో నిర్మాణాత్మకంగా వినియోగపడవలసిన టెక్నాలజీ అసాంఘిక శక్తుల చేతుల్లోకి పోయి, అడ్డదారుల్లో పయనిస్తున్నది. మొబైల్ ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మొబైల్ ఫోన్ లేనిదే రోజు గడవని పరిస్థితులు ఏర్పడ్డాయి. యూట్యూబ్, వాట్సాప్ ఫేస్ బుక్,ఇన్‌స్టాలు, ట్విట్టర్, ఎక్స్ వంటి సాంకేతిక వేదికలు సమాజానికి ఉపకరించాలి.అయితే సోషల్ మీడియా అన్ని విలువలను అతిక్రమించి, అత్యంత ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో కొత్తగా పుట్టుకొచ్చిన 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్' వలన ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పటికే దీని ప్రభావం వలన అనేక మంది బాధితులైనారు. మొబైల్ ఫోన్లలో నిక్షిప్తమైన మన వ్యక్తిగత భద్రత ప్రశ్నార్థంగా మారుతున్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అసాంఘిక కార్యకలాపాలకు, ఆర్థిక నేరాలకు వినియోగించడం వలన వ్యక్తిగత గోప్యతకు, ఆర్థిక భద్రతకు, స్వేచ్ఛకు ముప్పుగా పరిణమించింది. డేటా చౌర్యం యథేచ్ఛగా సాగుతున్నట్టు పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. ఇకనైనా సైబర్ నేరాల పట్ల పటిష్ఠమైన, వేగవంతమైన చర్యలు తీసుకోవాలి. సైబర్ నేరాలను అణచివేయడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలి. సమిష్ఠితత్వంతో పటిష్ఠమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి. సాంకేతిక రంగం లేనిదే పూట గడవని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహించడానికే భయంగా ఉంది. భువన గగనాల్లో ఆధిపత్యం కోసం పోరాటం జరుగుతున్నది. ఇందులో సాంకేతికత ప్రముఖ భూమిక పోషిస్తున్నది. యుద్ధాలు కూడా టెక్నాలజీ ఆధారంగా జరుగుతున్నాయి. అణ్వస్త్రాలు, ఇతర యుద్ధ పరికరాలు, యుద్ధ విమానాలు ఆధునికత సంతరించుకున్నాయి. అన్నింటా టెక్నాలజీ దే అగ్రస్థానం. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తగు జాగరూకత వహించాలి. నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు మాత్రమే సాంకేతిక పరిజ్ఞానం వినియోగ పడేటట్లు తగిన యంత్రాంగం నెలకొల్పాలి.విధ్వంసానికి,విద్వేషాలకు సాంకేతికతను దుర్వినియోగపరచకూడదు. ఒకప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అంటే అంతరిక్షానికో, అణురంగానికో, కమ్యూనికేషన్ వ్యవస్థల మెరుగుదల కోసమో వినియోగించేవారు. రాను రాను టెక్నాలజీ సరికొత్త రూపు రేఖలను సంతరించుకుని వివిధ రంగాలను శాసిస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం, మెరుగైన జీవన శైలి కోసమనే భావన ఏర్పడింది. టెక్నాలజీ ఉపాధి అవకాశాలను మెరుగు పరచి దేశాభివృద్ధికి ఉపకరిస్తున్న ది. వర్తమా న ప్రపంచంలో'టెక్నాలజీ' మానవ జీవితాలను శాసిస్తున్నది. సాంకేతికత నిర్మాణాత్మకమైన ప్రయోజనాలతో పాటు అనేక విపరీత పరిణామాలకు కూడా దోహదం చేయడం బాధాకరం. ఇది కేవలం మానవ తప్పిదం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. సాంకేతను విశ్వమానవ కళ్యాణానికి వినియోగ పడాలి.

# మధ్యలో ట్రంప్ ఎవరు? విపక్షాల మండిపాటు

కశ్మీర్ సమస్య పరిష్కారానికి ట్రంప్‌ను ఎవరు ఆహ్వానించారు? ఎవరూ పిలవనిదే' భారత్, పాకిస్తాన్ దేశాలతో కలిసి పనిచే స్తామని' అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏలా అన గలిగా డు.? ఇరు దేశాల మధ్య సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించు కోవాలసిన ఒప్పందంలో ఉంది. ప్రస్తుతం ఇరు దేశాలు యుద్ధంలో ఉండగా 'కాల్పుల విరమణకు సయోధ్య కుదిర్చామని' శనివారం ట్రంప్ ఏలా చెప్పగలిగాడు? దానికి తగ్గట్టు గానే అమెరికా తరువాత పాకిస్తాన్, వెనువెంటనే భారత్ యుద్ధానికి విరామం ప్రకటించారు. అంతటితో ఆగకుండా ఇప్పుడు 'కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తామని' ట్రంప్ అంటున్నారు. ఈ విషయాన్ని తన సొంత సో షల్ మీడియా వేదిక 'ట్రూత్' ద్వారా ఆయనే స్వయంగా వెల్లడించారు. ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే లక్షల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయి ఉండేవారని ఈ 'మానవతా వాది' అంటున్నారు. ఇరు దేశాల నేతలు తెలివైన నిర్ణయం తీసుకున్నారని కూడా ట్రంప్ ప్రశంసించారు అంటే ఇరు దేశాలు తమ జుట్టును ట్రంప్‌కు స్వచ్ఛందంగా అప్పగించారనే తెలుస్తోంది. ట్రంప్ ప్రకటనను ఇటు భారత్ కానీ, అటు పాకిస్తాన్ కానీ ఖండించ లేదు. పాకిస్తాన్‌కు సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకునే నేషనల్ కమాండ్ అథారిటీతో సమావేశానికి ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిద్ధమైన నేపథ్యంలో ట్రంప్ ఈ ప్రకట న చేయడం గమనార్హం. అయితే, పాక్ రక్షణ మంత్రి భావాజా ఆసిఫ్ మాత్రం ఇలాంటి సమావేశమేదీ జరగలేదని తేల్చి చెప్పా రు. భారత్, పాకిస్తాన్ దేశాల బలమైన, అచంచల నాయకత్వ పటిమకు తాను గర్విస్తున్నానని, ఎంతోమంది మరణానికి, విధ్వంసానికి దారితీసే ప్రస్తుత దూకుడుకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన సమయం ఇదేనని ఇరు దేశాలు గ్రహించాయని అన్నారు. 'మీధైర్యవంతమైన చర్యలతో మీ వారసత్వం ఎంతగానో పెరిగింది. చారిత్రక, వీరోచిత నిర్ణయానికి 'అమెరికా సాయం' చేసినందుకు గర్వంగా ఉంది' అని ట్రంప్ అంటున్నారు. పైగా కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తానన్న ట్రంప్ ప్రకటనను పాకిస్థాన్ స్వాగతించింది. అంతే కాదు దక్షిణాసియా, దాని ఆవల శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న దీర్ఘకాల సమస్య అయిన జమ్మూకశ్మీర్ వివాద పరిష్కారానికి ట్రంప్ తన సంసిద్ధతను వ్యక్తం చేయడాన్ని తాము అభినందిస్తున్నట్టుగా కూడా పేర్కొంది. జమ్మూకశ్మీర్ వివాదానికి న్యాయమైన, శాశ్వత పరిష్కారం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాలకు అనుగుణంగా ఉండాలని, కశ్మీరీ ప్రజల ప్రాథమిక హక్కులు, వారి స్వయం నిర్ణయాధి కారహక్కును కూడా సాధించేలా చూడాలని పాక్ నొక్కి చెప్పింది. ప్రపంచ శాంతికి ట్రంప్ మార్గదర్శక నాయకత్వం, నిబద్ధత, దక్షిణాసియాకు శాశ్వత శాంతిని తీసుకురావడంలో గొప్ప పాత్ర పోషించాలనే ట్రంప్ అత్యంత విలువైన ప్రతిపాదనకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నట్టు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. 'దశాబ్దాలుగా పాక్, అమెరికా దేశాలు పరస్పర ప్రయోజనాలను రక్షించుకునేందుకు, ప్రపంచంలోని కీలక ప్రాంతాల్లో శాంతి, భద్రత కోసం భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లో మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పునరుద్ధరించగల, పాకిస్తాన్–యుఎస్ సంబంధాలను బలోపేతం చేయగల గొప్ప భాగస్వామిని పాక్ కనుగొంది. వాణిజ్యం, పెట్టుబడిలో మాత్రమే కాకుండా సహకారానికి సంబంధించి అన్ని రంగాల్లో కూడా' అని షెహబాజ్ ట్వీట్ చేశారు.



## మోదీ సర్కారుపై ప్రతిపక్షాల ఘాటైన విమర్శలు

భారత్ ఈ విషయంలో ట్రంప్ పోకడపై, పాకిస్తాన్ దాసోహ ప్రకటనపై ఇప్పటి వరకు ఏలాంటి ఖండనను మోదీ విడుదల చేయలేదు. ఇలా భారత్ విదేశాంగ విధానంలో ట్రంప్ జోక్యాన్ని ఎదిరించక పోతే మన దేశ సార్వభౌమాధికారాన్ని అమెరికా చేతికి అప్పగించినట్లు కాదా? అని విపక్షాలు మోదీని నిలదీస్తున్నాటయి. భారత్, పాకిస్తాన్ మధ్య మధ్యవర్తిత్వం చేస్తామంటూ అమెరికా ప్రకటించడం పట్ల విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికార బిజెపిని నిలదీశాయి. పాకిస్తాన్‌తో యుద్ధంలో ఉండగా హఠాత్తుగా ఎవరితోనూ సంప్రదించకుండా పాకిస్తాన్‌తో యుద్ధానికి స్వస్తి పలికి కాల్పుల విరమణ ప్రకటించడానికి కారణమేమిటో ఈ దేశ ప్రజలకు చెప్పాలంటూ డిమాండ్ చేశాయి. ఇరు దేశాల సమస్యలపై ద్వైపాక్షికంగానే చర్చలు జరపాలంటూ గతంలో కుదుర్చుకున్న సిమ్లా ఒప్పం దాన్ని మోదీ ప్రభుత్వం ఎందుకు వదిలేసింది? మూడో దేశం జోక్యానికి ఎందుకు తలుపులు బార్లా తెరిచింది? అని ప్రశ్నించాయి. పహల్గాం ఘటన, ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో చర్చలు జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తాము డిమాం డ్ చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపా రు. కాల్పుల విరమణపై వాషింగ్టన్ తొలి ప్రకటన చేయడం, తర్వాతే భారత్, పాకిస్తాన్లు స్పందించడం తదితర విషయాలను కూలంకషంగా చర్చించాలన్నారు. కాగా, ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ విపక్ష నేతలు మల్లి ఖార్జున ఖర్గే (రాజ్యసభ), రాహుల్ గాంధీ (లోకసభ) ప్రధాని నరేంద్ర మోదీకి లేఖలు రాశారు. భారత్, పాక్ మధ్య చర్చలకు తటస్థ వేదిక అంశాన్ని యుఎస్ విదేశాంగ కార్యదర్శి ప్రస్తావించడాన్ని కాంగ్రెస్ గుర్తు చేస్తూ ఆయన చేసిన ప్రకటన పలు ప్రశ్నలు, అనుమానాలను రేకెత్తిస్తున్నదని పేర్కొంది.

## ఇది భారత దేశానికే అవమానం

మోదీ చర్య దేశానికే పెద్ద అవమానమని శివసేన యుటిబి నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మీకే కనుక ధైర్యం ఉంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, దానికి ప్రధాని మోదీ కచ్చితంగా హాజరు కావాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రంప్ జోక్యం కారణంగా యుద్ధాన్ని ఆపేసినట్టు ప్రభుత్వం చెబుతున్నదని, అలాంటప్పుడు ఎన్నాళ్ల నుంచో జరుగుతున్న ఇజ్రాయెల్–గాజా యుద్ధాన్ని ట్రంప్ ఎందుకు ఆపలేదని ఆయన ప్రశ్నిం చారు. ట్రంప్ జోక్యం మన దేశ సార్వభౌమత్వంపై దాడేనని, ఇది మన ప్రభుత్వ బలహీనతను చూపుతున్నదని ఆయన అన్నారు. రెండు దేశాల మధ్య వివాదంలో మూడో దేశం జోక్యం సహించరానిదని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కె ఝా అన్నారు. ప్రాంతీయ వివాదంలో బాహ్యశక్తుల జోక్యాన్ని ఎంతమాత్రం సహించ కూడదని ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జీ దేవరాజన్ పేర్కొన్నారు.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# ఉగ్రవాదాన్ని ముస్లింలందరికీ ఆపాదించటం సరికాదు



నేడు భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలను కలవరపరుస్తున్న సమస్యలలో ఉగ్రవాదం ఒకటి. ప్రపంచ దేశాల స్వాతంత్ర్యం సార్వభౌమత్వాలకు, అంతర్జాతీయ శాంతి భద్రతలకు ఉగ్రవాదం పెనుసవాలుగా పరిణమించింది. ఆయా దేశాల వనరులు శక్తి యుక్తులను నిర్వీర్యం చేయడానికి ఉగ్రవాదం ఒక సాధనమైంది. ఉగ్రవాదం అనేక రూపాలలో ప్రదర్శితమవుతుంది. అంతర్ సరిహద్దుల ఉగ్రవాదం, మతపరమైన ఉగ్రవాదం, తెగల పరమైన ఉగ్రవాదం వంటివి వాటిలో ఉన్నాయి. అవన్నీ అంతర్జాతీయ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నాయి. మతతత్వ వాదులు, తీవ్రవాదులు, హింస వాదుల చేతుల్లో ఉగ్రవాదం ప్రామాణిక ఆయుధంగా రూపొందింది. ఉగ్రవాదం ముసుగులో హత్యలు, కిడ్నాపులు, హైజాకింగ్, నరమేధాలు కొనసాగుతున్నాయి. రాజ్యాధికారాన్ని వినియోగించి శక్తులు రాజకీయపరమైన లేదా ఇతర తిరుగుబాటులను అణచడానికి ఉగ్రవాద భావనను వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఉగ్రవాదులు అనుసరిస్తున్న పద్ధతులనే ప్రభుత్వాలు అనుసరిస్తూ తమ చర్యలను సమర్థించుకోవడం గమనార్హం. ప్రపంచంలోని వివిధ దేశాలలో పలు ఉగ్రవాద శక్తులు తమ ఆశయాల సాధన కోసం అనేక సంస్థలను స్థాపించి నిర్వహించడం సర్వసాధారణమైంది. అంతర్జాతీయ ఉగ్రవాదం అనేది 1950 దశకం నుంచి ఆరంభమైంది. పాలస్తీనా విభజన తర్వాత ఇజ్రాయిల్ రాజ్యం ఏర్పాటు అనే అంశం అంతర్జాతీయ ఉగ్రవాదానికి నాందిగా కొందరు భావించారు. ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి పాలస్తీనా భూభాగంలో కొన్ని సంస్థలు అంతర్జాతీయ ఉగ్రవాదానికి ఊతమిచ్చాయి. స్వతంత్ర్య పాలస్తీనా ఏర్పాటే ఆ సంస్థలు ప్రధాన ఆశయంగా ప్రకటించుకున్నాయి. అప్పటి నుంచి అంతర్జాతీయ ఉగ్రవాదం అనే భావన అధిక ప్రాధాన్యతను పొందుతూ వచ్చింది. 1960, 1970 దశకంలో అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం అలముకున్న సమయంలో అనేక ఉగ్రవాద సంస్థలు తమ కార్యకలాపాలను ఉధృతం చేస్తూవచ్చాయి. అగ్రరాజ్యాలైన సోవియట్ యూనియన్,అమెరికాలు ఒక దానికొకటి ప్రచ్ఛన్నయుద్ధంలో ఆరితేరాయి. దాంతో ఆ రెండు రాజ్యాలు స్వీయ ఆధిక్యతను పొందడానికి లేదా కాపాడుకోవడానికి అనేక సాయుధ ఉగ్రవాద సంస్థలకు అన్ని రకాలుగా చేయూతనిచ్చాయి. 1980 దశకం చివరి నాటికి ఉగ్రవాదం అనేది సంఘటితమై అంతర్జాతీయ సంబంధాలలో విషాదకర సంఘటనగా పరిణమించింది. 1990 దశకంలో కజిగిస్తాన్,రష్యా, చైనా, ఇండియా, పాకిస్తాన్,సౌదీ అరేబియావంటి దేశాల్లోనూ ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లోనూ ఉగ్రవాదం పడగవిప్పింది. మతం ముసుగులో అనేక ఉగ్రవాద సంస్థలు ఏర్పడి సంఘటిత హింసాత్మక ఘటనలకు పాల్పడ్డాయి. అయితే ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఉగ్రవాదం అంటే ఒక మతానికి సంబంధించి మాత్రమే కాదు. ఉగ్రవాదం అనేది వివిధ రూపాల్లో వివిధ రకాలుగా వివిధ కోణాల్లో ఉంటుంది. ఉదాహరణకు పౌర ఉగ్రవాదం, రాజకీయ ఉగ్రవాదం, పాక్షిక ఉగ్రవాదం, పరిమిత రాజకీయ ఉగ్రవాదం, అధీకృత లేదా రాజ్య ఉగ్రవాదం, సీమాంతర ఉగ్రవాదం, మతపరమైన ఉగ్రవాదం. ఈ ఉగ్రవాద సంస్థలు కొన్ని సిద్ధాంతాలను ఆశయాలుగా చేసుకొని విముక్తి దళాలుగా,విప్లవాత్మక సంఘాలుగా, సైనికశక్తులుగా, గెరిల్లాలు, తిరుగుబాటుదారులు, స్వాతంత్ర్య యోధులుగా, పారామిలిటరి దళాలుగా అనేక పేర్లతో చలామణి అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో అనేక ఉగ్రవాద దాడులు జరిగాయి. ఎంతో మంది అమాయకులు ఈ దాడులకు బలైపోయారు. కానీ నేడు భారత్‌లో కొంతమంది ఉగ్రవాదం అంటే ఒక మతానికి చెందినదని, వారే ఈ హింసాత్మక కార్యాకలాపాలకు పాల్పడుతున్నారు అని రాజకీయ లబ్ధి కొరకు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు. అలాగైతే భారత ప్రధాని ఇందిరాగాంధీని తన అంగరక్షకులే హతమార్చారు. ఆమె పుత్రుడు రాజీవ్ గాంధీ సైతం టైగర్ ఈలం చేతుల్లో బలైపోయాడు. నేడు దేశంలో జరుగుతున్న అనేక దాడులు సైతం ఒకరకంగా ఉగ్రవాద చర్యలు కిందికి వస్తాయి. కానీ ప్రజలను మభ్యపెట్టడానికి ఉగ్రవాదం అంటే ఒక మతానికి చెందిన సభ్యులకి సంబంధించింది, వేరే మతానికి సభ్యులకు వర్తించదు అనే విధంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇక్కడ ప్రజలు గమనించాల్సింది ఉగ్రవాదం అంటే ఒక మతానికి ఒక వర్గానికి చెందినది కాదు. కొన్ని ఉగ్రవాద సంస్థలు తమ ప్రభావాన్ని తమ ఉనికిని చాటుకోవడానికి హింసకు పాల్పడుతూ ఉంటాయి.



వారికి మన, గణ, జన అనే భేదం ఉండదు.

నేడు ప్రపంచంలో ఉగ్రదాడులు జరుగుతున్న దేశాలను పరిశీలించినట్లయితే అవి ముస్లింలు అధికంగా నివసించే దేశాల్లోనే ఎక్కువ జరుగుతున్నాయి. ఆ దాడుల్లో చనిపోయే వారి సంఖ్యకూడా యుస్లిం తెగకు చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. మనదేశంలో సంవత్సరానికి ఐదో పదో ఉగ్రవాద దాడులు జరుగుతే అదే ముస్లిం దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో నెలకు నాలుగైదు ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో జనాభా చనిపోతున్నారు అంటే వాళ్ళు ముస్లింలు కాదా..? ఈ దేశం ఒక వర్గానికే చెందినదైతే భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన ముస్లింలు ఎంతమంది లేరు..? పోరాడిన నాయకులు ఎంతమంది లేరు..? అంతెందుకు మొన్న పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో ఉగ్రవాదులతో పోరాడుతూ చనిపోయిన వారిలో ముస్లిం యువకుడు లేడంటారా.? అలాగే దాడిలో గాయపడిన మన పర్యాటకులకు బాసటగా నిలిచిన వారు ముస్లింలు కదా..? నేడు ఇండియా పాకిస్థాన్ కి మధ్య యుద్ధం జరుగుతుంటే ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడుతున్న భారత ఆర్మీకి ఆధిపత్యం వహిస్తున్న కల్నల్ సోఫి యా ఖురేషి ఎవ్వరు.? పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఫాక్ట్ చెక్ ద్వారా ఇండియా తరుపున దీటుగా బదులు చెప్తున్న వింగ్ కీ కమాండర్ జుబేర్ ఎవ్వరు.? అలాగే నేడు వాయు సేనలో రఫేల్ యుద్ధ విమానంతో శత్రువులపై విరుచుకుపడుతున్న మార్షల్ హిలాల్ అహ్మద్ ఎవ్వరు..? ముస్లిం కదా..? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయా లు ఉన్నాయి. ఈ దేశానికి ఏదైనా ఆపద వస్తే ముందు వ రుసలో నిల్చునే వారిలో కచ్చితంగా ముస్లింలు ఉన్నారు, ఉంటారు కూడా. ఈ దేశ ప్రతి ముస్లింకి ముందు దేశం, తర్వాతే మతం.అలాగే ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తులు ఒక మన దాయది దేశం అయిన పాకిస్తాన్ లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల్లో ఉన్నారు. మొత్తం ప్రపంచ జనాభాలో 30% నికి పైగా నివసిస్తున్నారు. వీరంతా ఉగ్రవాదులే అంటామా.? ఉగ్రవాదం అనేది కొంతమంది వ్యక్తులు వారి స్వలాభం కోసం. తమ ఉనికిని ప్రదర్శించడానికి సంఘవిద్రోహ కార్యక్రమాలు చేస్తే వారైతే అనాలి కానీ, మొత్తం ఆ జాతినే అవమానించడం సబబు కాదు. భారతదేశం లౌకిక దేశం. అలాగే భిన్నత్వంలో ఏకత్వ దేశం. ఇక్కడ చట్టం ముందు అందరూ సమానులే అంటారు. కానీ ఇప్పుడున్న ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణులులను గమనిస్తే అది అవాస్తవం అనిపించేలా ఉందనే అనుమానాలు రేగుతున్నాయి. ఎందుకంటే ఈ దేశంలో ప్రతి ముస్లిం ప్రతి క్షణం తన దేశభక్తిని నిరూపించుకోవాల్సి వస్తుంది. లేదంటే ఎన్నో అనుమానాలు అవమానాలు ఛీత్కారాలు ఎదుర్కోక తప్పడం లేదు. ఉగ్రవాదం అంటే కొంతమంది వ్యక్తులకు సంబంధించింది. దానిని ఒక మతానికి అంటగట్టి మొత్తం ఆ వర్గాన్నే దూషించడం ఎంతవరకు సమంజసం.? ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యంగా చెప్పుకునే మన దేశంలో ఇలాంటి వివక్షతతో కూడిన ధోరణి ఎంతవరకు ఆమోదయోగ్యం? కాబట్టి మన ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రజలకు అందించాలనుకున్న స్ఫూర్తిని అందించడానికి కృషి చేయాలని కోరుకుందాం....!

– అమ్‌జద్ మియా
9000517186

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## భారత్ దాడుల్లో 11 మంది సైనికులు మృతి: పాకిస్థాన్

**ఇస్లామాబాద్ :** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య వరుసగా నాలుగు రోజుల పాటు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది సైతం ఉన్నారని పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది.

# కల్తీ మద్యం సేవించి... 21 మంది మృత్యువాత

### మరో పది మంది ఆసుపత్రి పాలు
### పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో విషాదం

**చండీగఢ్/అమృత్‌సర్ :** పంజాబ్‌లో ఘోరం జరిగింది. అమృత్‌సర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి 21 మంది మృత్యువాతపడ్డారు. మరో పదిమంది కల్తీ మద్యం కారణంగా ఏర్పడిన సమస్యలతో ఆసుపత్రి పాలయ్యారని పోలీసులు తెలిపారు. భాంగలి, పాతల్‌పురి, మరారి కలాన్, థెరెవాల్ గ్రామాల్లో సోమవారం రాత్రి ఈ మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. కల్తీ మద్యం తయారు చేయడానికి ఆన్‌లైన్‌లో మిథనాల్‌ను పెద్దమొత్తంలో సేకరించినట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. మజితలోని గ్రామాల్లో అమాయక ప్రజల మరణాలకు కారణమైన వారిని వదిలిపెట్టబోమని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అన్నారు. 'ఇవి మరణాలు కావు, ఇవి హత్యలు' అని ఆయన ఎక్స్ పోస్ట్ చేశారు. పంజాబ్‌లోని ప్రతిపక్ష పార్టీలు ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. మద్యం మాఫియాను నియంత్రించడంలో మాన్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించాయి. సిఎం మాన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి హర్పాల్ సింగ్ చీమా రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. కాగా, బాధిత గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కల్తీ మద్యం సేవించి ఉండవచ్చని భావించే వ్యక్తులను తనిఖీ చేయడానికి వైద్య బృందాలను అమృత్‌సర్ జిల్లా యంత్రాంగం నియమించింది. మద్యం సేవించి 17 మంది మరణించారని, బాధితుల్లో ఎక్కువ మంది రోజువారీ




కూలీలేనని అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి సాహ్ని వెల్లడించారు. రాష్ట్రంలో కేవలం ఒక సంవత్సర కాలంలోనే కల్తీ మద్యం సేవించి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరగడం ఇది రెండవసారి. మార్చి 2024లో, సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 2020లో, తర్న్ తరణ్, అమృత్‌సర్, బటాలాలో కల్తీ మద్యం కారణంగా మొత్తం 120 మంది మరణించారు. నిర్లక్ష్యంగా ఉన్నందున మజితలోని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్‌పి), స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ)ను సస్పెంట్ చేసినట్లు డిజిపి గౌరవ్ యాదవ్ తెలిపారు. మజితలో కల్తీ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన విషాదకరమైన ఘటన తర్వాత పంజాబ్ పోలీసులు వేగంగా చర్యలు తీసుకున్నారని, అక్రమ మద్యం వ్యాపారంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తితో సహా తొమ్మిది మంది స్థానిక పంపిణీదారులను అరెస్టు చేసినట్లు డిజిపి ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో సేకరించిన తర్వాత మిథనాల్‌ను కల్తీ మద్యం తయారీకి ఉపయోగించారని, మొత్తం విధానాన్ని వెలికితీసేందుకు, ఇందులో పాల్గొన్న వారందరినీ న్యాయం ముందు నిలబెట్టేందుకు దర్యాప్తు జరుగుతోందని యాదవ్ ఒక ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, ఎక్సైజ్ చట్టంలోని సంబంధిత విభాగాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, నేరస్థులపై శాఖాపరమైన విచారణలు ప్రారంభమయ్యాయన్నారు. అరెస్టు అయిన వారిలో ప్రధాన నిందితుడు ప్రభ్జిత్ సింగ్, అలాగే కుల్బీర్ సింగ్, సాహిబ్ సింగ్, గుర్జంత్ సింగ్, నిందర్ కౌర్ ఉన్నారని పోలీసులు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సాక్షి సాహ్నీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బోర్డర్ రేంజ్) సతీందర్ సింగ్, జలంధర్ రూరల్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) మణీందర్ సింగ్‌లతో కలిసి బాధిత గ్రామాలను సందర్శించారు. బాధితుల కుటుంబాలను కలిసి వారిని ఓదార్చారు.

# జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్ :** జమ్ముకశ్మీర్‌లో ఎదురుకాల్పులు జరిగాయి. షోపియన్ జిల్లాలో మంగళవారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హ హతమయ్యారు. మృతుల్లో లష్కరే తోయిబా (ఎల్ఇటి) టాప్ కమాండర్ షాహిద్ కుట్టాయ్ కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. దక్షి ణ కశ్మీర్ జిల్లాలోని షుక్రూ కెల్లర్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న నిర్దిష్ట సమాచారం ఆధారంగా, భద్రతా దళాలు అక్కడ కార్డన్, సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరపగా బలగాలు తిరిగి కాల్పులు జరిపాయన్నారు. ఉగ్రవాదులు ఎల్ఇటికి చెందిన వారని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ముగ్గురిని మట్టుబెట్టగా, వారిని షాహిద్ కుట్టాయ్, అద్నాన్ షఫీ గుర్తించారు. మరొకరిని గుర్తించాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. షోపియన్‌లోని చోటిపోరా హీర్‌పోరా ప్రాంతంలో నివసించే కుట్టాయ్ మార్చి 2023లో ఉగ్రవాద సంస్థలో చేరాడు. 'ఎ' కేటగిరీ ఉగ్రవాది కాగా, ఉగ్రసంస్థకు టాప్ కమాండర్ వ్యవహరిస్తున్నాడని అధికారి తెలిపారు. అదే విధంగా కుట్టాయ్‌కి అనేక ఉగ్ర ఘటనలు, దేశ వ్యతిరేక కార్యకలాపాలతో సంబంధాలున్నాయని, వాటిలో మే 18, 2024న హీర్పోరాలో జరిగిన బిజెపి సర్పంచ్ హత్య కూడా ఉందని ఆయన అ న్నారు. పహల్గామ్ దాడి జరిగిన కొన్ని రోజుల తర్వాత, గత నెల ఏప్రిల్ 26న, అధికారులు కుట్టాయ్ నివాసిత ఇంటిని ధ్వంసం చేశారు. గత మూడు నుండి నాలుగు సంవత్సరాలుగా చురుకు గా ఉన్న కుట్టాయ్ అనేక దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నాడని అధికారులు తెలిపారు. షోపియన్‌లోని వందునా మెల్హోరా ప్రాంతంలో నివసించే షఫీ, అక్టోబర్ 2024లో ఉగ్ర సంస్థలో చేరాడు. అతను 'సి' కేటగిరీ ఉగ్రవాది. అక్టోబర్ 18, 2024న షోపియన్‌లోని వాచి వద్ద స్థానికేతర కార్మికుడిని హత్యలో పాల్గొన్నాడని అధికారి తెలిపారు.

# కల్నల్ సోఫియాపై బిజెపి మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** కల్నల్ సోషియా ఖురేషి పేరు ఇటీవల బహుళ ప్రచారంలోకి వచ్చింది. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు ముందు వచ్చి వివరించడంతో సోషిపా ఖురేషి అందరి దృష్టిలో పడ్డారు. 1999లో ఇండియన్ ఆర్మీ కారప్స్ ఆఫ్ సిగ్నల్‌లో చేరి క్రమంగా 2016లో మల్టీనేషనల్ మిలటరీ విన్యాసాలకు సారథ్యం వహించిన తొలి మహిళా అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆమెపై మధ్యప్రదేశ్ మంత్రి, బిజెపి నేత విజయ్ షా చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. కల్నల్ ఖురేషిని 'టెర్రరిస్టుల సోదరి'గా పేర్కొంటూ ఆమెను కించపరచేలా విజయ్ షా మాట్లాడారంటూ కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. మహులోని (ఇండోర్ జిల్లా) రాయ్‌కుంద గ్రామంలో జరిగిన హల్మా ఈవెంట్‌లో విజయ్ షా చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో క్లిప్‌ను బీహార్ కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. 'వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణులు, ఆడకూతుళ్ల సిందూరం తుడిచేసి పారిపోయారు. వారి సొంత సోదరినే వాళ్లకు గట్టి సమాధానం చెప్పమని మనం పంపాం'' అని విజయ్ షా మాట్లాడినట్టు ఆ వీడియోలో ఉంది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. కల్నల్ సోఫియా ఖురేషిని టెర్రరిస్టుల సోదరిగా ఆయన సంబోధించడం ఏమిటని నిలదీసింది. సోఫియా ఖురేషిని చూసి ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడని, అయినా కొందరు ఆమె గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొంది. ఇది మన వీరజవాన్లను అవమానించడమేనని ఆక్షేపించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితుడుగా చెప్పుకునే విజయ్ షాను తక్షణం రాజీనామా చేయాల్సిందిగా బిజెపి కోరాలని డిమాండ్ చేసింది.

# నకిలీ ఓటర్ కార్డుల సమస్యను పరిష్కరించాం: ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ :** ఒకే నంబరు కలిగిన ఓటరు కార్డుల సమస్యను భారత ఎన్నికల సంఘం పరిష్కరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇటువంటి కేసులు తక్కువేనని, అలాంటివి ఉన్నవారికి కొత్త నంబర్లతో కొత్త కార్డులు జారీ చేసినట్లు మంగళవారం పేర్కొన్నాయి. వేర్వేరు రాష్ట్రాల్లో ఒకే నంబరు కలిగిన ఓటరు కార్డుల సంఖ్య చాలా తక్కువగా ఉందని ఎన్నికల సంఘం వర్గాలు చెప్పాయి. సగటున నాలుగు పోలింగ్ స్టేషన్లల్లో ఒకటి ఉన్నట్లు తెలిపాయి. ఒకేలాంటి నంబర్లు కలిగిన ఓటర్లు వేర్వేరు అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల్లో నమోదైనట్లు తేలిందని పేర్కొన్నాయి. ఇప్పుడు ఆ సమస్యను ఈసీ పరిష్కరించిందని, వారికి కొత్త నంబర్లతో ఓటర్లు కార్డులను జారీ చేసినట్లు ఎన్నికల సంఘం సీనియర్ అధికారి తెలిపారు. ఈ సమస్య 2000 ప్రారంభంలో ఓటర్లు కార్డుల నంబర్లను డిజిటలైజేషన్ చేస్తున్నప్పుడు ప్రారంభమైందని అన్నారు. మాన్యువల్ డేటా ఎంట్రీ, పరిమిత సాంకేతికత కారణంగా ముఖ్యంగా జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య వచ్చినట్లు ఆ అధికారి తెలిపారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు ఓటర్ల జాబితాను తప్పుదారి పట్టించారనే ఆరోపణల నేపథ్యంలో దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరిస్తామని మార్చి నెలలోనే ఈసీ తెలిపింది. అది కూడా మూడు నెలలోనే చేస్తామని తెలిపింది. అందుకోసం దేశంలో మొత్తం 99కోట్లకు పైగా ఓటర్ల కార్డులను పరిశోధించినట్లు ఈసీ వర్గాలు తెలపాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, 4,123 అసెంబ్లీ నియోజకవర్గాలు,10.5 లక్షల పోలింగ్ కేంద్రాల ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు ఓటర్ల జాబితాను వెరిఫై చేశారు. సగటున ప్రతి పోలింగ్ స్టేషన్‌కు దాదాపు 1000 మంది ఓటర్లు ఉంటారు. అయితే ఈ సమస్య ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేంత విస్తృతంగా లేదని ఇసి పునరుద్ఘాటించింది. కానీ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి అన్ని సమస్యలను తొలగించాల్సిన అవసరాన్ని గుర్తించింది. అందుకే ప్రతి ఓటరకు ఒక ప్రత్యేకమైన ఓటర్ ఐడి నంబర్‌ను జారీ చేసేలా చర్యలు తీసుకుంది. ఇది భవిష్యత్‌లో ఇలాంటి సమస్య రాకుండా ఈ వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఇసి తెలిపింది.

# సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

### 12లో 88.39, 10లో 93.66 శాతం పాస్




**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్న సిబిఎస్ఇ 10, 12 తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. 12వ తరగతి ఫలితాలను ఉదయం సిబిఎస్ఇ బోర్డు విడుదల చేయగా, పదో తరగతి ఫలితాలను మధ్యాహ్నం వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. 12వ తరగతిలో 88.39 శాతం, 10వ తరగతిలో 93 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 12వ తరగతి బోర్డు పరీక్షల్లో బాలుర కంటే బాలికలు ఐదు శాతం పాయింట్లకు పైగా మెరుగ్గా రాణించగా, 90 శాతం కంటే ఎక్కువ స్కోర్ చేసిన విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం కంటే స్వల్పంగా తగ్గిందని బోర్డు పరీక్షా కంట్రోలర్ సంయమ్ భరద్వాజ్ మంగళవారం తెలిపారు. ఈ సంవత్సరం 88.39 శాతం మంది అభ్యర్థులు పరీక్షలను ఉత్తీర్ణులయ్యారన్నారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం 87.98 శాతంతో పోలిస్తే ఇది స్వల్ప పెరుగుదలని చెప్పారు. 91.64 శాతం మంది బాలికలు, 85.70 శాతం మంది బాలురు పాసయ్యారు. అయితే లింగమార్పిడి అభ్యర్థులు ఈసారి పరిపూర్ణ ఉత్తీర్ణత శాతం సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 50 శాతం రెట్టింపు. మొత్తం 1,11,544 మంది అభ్యర్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించగా, 24,867 మంది అభ్యర్థులు 95 శాతం కంటేపైగా మార్కులు సాధించారు. గత సంవత్సరం 12వ తరగతిలో 1.16 లక్షల మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ, 24,068 మంది 95 శాతం కంటే ఎక్కువ స్కోర్ చేశారు. 90 శాతం కంటే ఎక్కువ స్కోర్ చేసిన విద్యార్థులలో 290 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారు. వీరిలో 55 మంది విద్యార్థులు 95 శాతం కంటే ఎక్కువ స్కోర్ సాధించారు. ఈ సంవత్సరం పరీక్షకు హాజరైన 16,92,794 మంది అభ్యర్థులలో 1.29 లక్షలకు పైగా కంపార్ట్‌మెంటల్ పరీక్షకు ఎంపికయ్యారు. గత సంవత్సరం 1.22 లక్షల మంది అభ్యర్థులతో పోలిస్తే ఈ సంఖ్య స్వల్పంగా పెరిగింది. విజయవాడ రీజియన్ అత్యధికంగా 99.60 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేయగా, త్రివేంద్రం 99.32 శాతంతో రెండవ స్థానంలో ఉంది. ప్రయాగ్‌రాజ్ రీజియన్ 79.53 శాతంతో అత్యల్ప ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసింది. పాఠశాలల వారీగా చూస్తే జవహర్ నవోదయ విద్యాలయాలు అత్యధికంగా 99.9 శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేయగా, అత్యల్పంగా ప్రైవేట్ లేదా స్వతంత్ర పాఠశాలలు 87.94 శాతం ఉత్తీర్ణత సాధించాయి. విదేశీ పాఠశాలల్లో అభ్యర్థుల ఉత్తీర్ణత శాతం గత సంవత్సరం 95.84 శాతం నుండి ఈసారి 95.01 శాతానికి స్వల్పంగా తగ్గింది.

**పదో తరగతి ఫలితాలు**

సిబిఎస్ఇ పదో తరగతి ఫలితాలను బోర్డు విడుదల చేసింది. ఫలితాల్లో 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, బాలికలదే పైచేయి సాధించారు. గతేడాదితో పోలిస్తే 0.06 శాతం అధిక ఉత్తీర్ణత పొందారని అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం మొత్తం ఉత్తీర్ణత శాతం 93.60 శాతంతో పోలిస్తే ఈ సారి స్వల్పంగా పెరిగింది. 95 శాతం మంది బాలికలు పరీక్షలో ఉత్తీర్ణులు కాగా, బాలుర ఇది 92.63 శాతం మంది పాస్ అయ్యారు. ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల విషయంలో గత సంవత్సరం 91.30 శాతంతో పోలిస్తే ఈ సారి 95 శాతం ఉత్తీర్ణులయ్యారు. 1.99 లక్షల మంది అభ్యర్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించగా, 45,516 మంది అభ్యర్థులు 95 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. కంపార్ట్‌మెంట్ పరీక్షలకు 1.41 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. సిబిఎస్ఇ 10వ తరగతి బోర్డు పరీక్షలకు మొత్తం 23,71,939 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులు తీసుకోను

### సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా



**న్యూఢిల్లీ :** సిజెఐగా పదవీ విరమణ అనంతరం ఎలాంటి అధికారిక పదవులను స్వీకరించబోనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. కానీ, న్యాయ వృత్తిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. మంగళవారం పదవీ విరమణ బెంచ్ కార్యక్రమాలు ముగిసిన అనంతరం కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. 2019 జనవరి 18న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమాకమైన ఆయన, 2024 నవంబర్ 11న చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. సుమారు ఆరు నెలల పాటు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించి మంగళవారం పదవీ విరమణ చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నగదు దొరికిన ఘటనపైనా జస్టిస్ ఖన్నా స్పందించారు. సరైన తీర్పు కోసం ప్రతీ కేసులోని ప్లస్, మైనస్ పాయింట్లతో పాటు అనేక కోణాల్లో హేతుబద్ధంగా పరిశీలిస్తామని తెలిపారు. యశ్వంత్ వర్మ వ్యవహారంలో సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తుకు ఆదేశించడంతో పాటు ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అంతర్గత దర్యాప్తు నివేదిక అనంతరం వర్మను రాజీనామా చేయాలంటూ ఆదేశించారు. అందుకు వర్మ అంగీకరించకపోవడంతో ఈ విషయంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు ఢిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నాకు సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను చదివారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులై, ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి సాధించిన ఆయన, 2024 నవంబర్ 11న దేశ సర్వోన్నత న్యాయస్థానం 51వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు తదుపరి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. బుధవారం ఆయన 52వ సిజెఐగా ప్రమాణం చేయనున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మీడియాతో మాట్లాడిన ఆయన, సీజేఐగా పదవీ విరమణ అనంతరం ఎలాంటి కొలువునూ చేపట్టబోనని చెప్పారు. తనకు ఎలాంటి రాజకీయ ఆకాంక్షలు లేవని స్పష్టం చేశారు.

### 17నుండి భారత్–అమెరికా
# ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు ప్రారంభం

**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్య మే 17వ తేదీ నుండీ వాషింగ్టన్‌లో వాణిజ్య చర్చలు ప్రారంభం అవుతాయి. భారత వాణిజ్య,పరిశ్రమలమంత్రి పీయూష్ గోయల్ నాయకత్వంలో ఒక బృందం ఈ చర్చల్లో పాల్గొంటుంది. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై ఈ చర్చలు జరుగుతాయని నాలుగు రోజులపాటు మే 20వ తేదీ వరకూ జరుగుతాయని అధికారి ఒకరు మంగళవారంనాడు ఢిల్లీలో చెప్పారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి జమైసన్ గ్రీర్, అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుత్నిక్‌లతో ఈ ఒప్పందంపై పీయూశ్ గోయల్ చర్చలు జరుపుతారు. మే 19 నుండి 22 వరకూ ఇరు దేశాల ప్రధాన సంప్రదింపులకర్తలూ చర్చలు కొనసాగిస్తారు. మే 16 నాటికి గోయల్ వాషింగ్టన్‌కు చేరుకుంటారు. రెండు దేశాలమధ్యా సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేయడంతో ఈ మధ్య ఉన్న విరామకాలాన్ని భారత దేశం సద్వినియోగం చేసుకుని ఈ ఒప్పంద చర్చలు జరుపుతోందని అధికారులు చెప్పారు.

# 9 మందికి జీవిత ఖైదు

### మహిళల వీడియోలు తీసి
### లైంగిక వేధింపుల కేసులో మహిళా కోర్టు తీర్పు

**కోయంబత్తూర్ :** తమిళనాడులో సంచలనం సృష్టి ంచిన 2019 నాటి పొల్లాచ్చి లైంగిక వేధింపుల కేసులో మహిళ కోర్టు కీలక తీ ర్పు వెలువరించిం ది. ఈ కేసులో నిందితులుగా ఉన్న 9 మందిని దో షులుగా తేలుస్తూ కోయంబత్తూర్‌లోని సెషన్స్ కో ర్టు జీవిత ఖైదును విధించింది. అంతేకాకుండా ఒక్కొక్కరికి రూ.1.5 లక్ష లు జరిమానాను విధించింది. ఈ కేసులో బాధితులకు రూ.85 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఎ1 శబరిరాజన్, ఎ2 తిరునావుక్కరసు, ఎ3 సతీశ్, ఎ4 వసంతకుమార్, ఎ5 మణివన్నన్, ఎ6 బాబు, ఎ 7 హరనిమాస్పాల్ , ఎ8 అరులానందం, ఎ9 అ రుణ్‌కుమార్ నిందితులుగా ఉన్నారు. ఈ తొమ్మిది మంది 2019 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నా రు. వారిని మంగళవారం కట్టుదిట్టమైన భద్రతతో సెషన్స్ కోర్టుకు తీసుకొచ్చారు. ఇప్పటికే వారిపై ఆగ్రహంతో ఉన్న ప్రజలు వారిపై దాడి చేస్తారనే భ యంతో కోర్టు దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ఈ కేసు విచారణలో భాగంగా న్యాయస్థా నం వీరందరినీ దోషులుగా తేల్చుతూ మధ్యాహ్నం వీరికి జీవితఖైదు శిక్షను ఖరారు చేసింది. ఇక ఈ తీ ర్పుపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్పంది స్తూ నేరస్థుల దురాగతాలను న్యాయం జరిగిందని అన్నారు.

**ఇదీ కేసు?**

2016–2018 మధ్య కాలంలో ఓ కళాశాల విద్యార్థిని సహా పలువురి మహిళలను దోషులు లైంగికంగా వేధించి, మొబైల్లో వీడియోలు చిత్రీకరించారు. ఆ వీడియోలను ఉపయోగించి డబ్బుల కోసం బాధితులను బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో తమిళనాడు వ్యాప్తంగా ఇది పెద్ద సంచలనం సృష్టించింది. రాజకీయంగానూ తీవ్ర దుమారం రేపింది. తొలుత ఈ కేసును దర్యాప్తు చేసిన పొల్లాచ్చి పోలీసులు 9 మందిని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కేసును తమిళనాడు సిబి సిఐడికి బదిలీ చేశారు. 2019లో ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించారు. కేసు దర్యాప్తు సమయంలో సిబిఐ, బాధితుల తరపున 200కు పైగా పత్రాలను, 400 ఎలక్ట్రానిక్ పరికరాలను ఆధారాలుగా చూపించింది. సుదీర్ఘ విచారణ తర్వాత మహిళ కోర్టు నిందితులకు జీవిత ఖైదు విధించింది.

# శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాలు సర్వీస్‌లు ప్రారంభం




**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్ పోర్ట్‌లో విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో దాదాపు 32 విమానాశ్రయాలను అధికారులు మూసివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం ఆయా విమానాశ్రయాలు తిరిగి తెరుచుకున్నాయి. శ్రీనగర్ ఎయిర్ పోర్ట్‌ను కూడా అధికారులు నిన్ననే తెరిచినప్పటికీ విమాన కార్యకలాపాలు మాత్రం మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మంగళవారం తొలి విమానం ఎయిర్ ఇండియాకు చెందిన ఎఐ 827 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు ఆరు రోజుల తర్వాత ఈ ఎయిర్‌పోర్ట్‌లో విమాన కార్యకలాపాలు మొదలు కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

**జమ్ముకశ్మీర్‌లో తెరుచుకున్న స్కూళ్లు**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సమరం దేశ ప్రజానీకం ఆశించినవేవీ సాధించకుండానే అర్థాంతరంగా ముగిసింది. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంతో వారం రోజులుగా ఉత్తర భారతదేశంలోని సరిహద్దు ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు సోమవారం చల్లబడ్డాయి. డ్రోన్లు, బాంబుల మోత లేకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితి సాధారణ స్థితికి చేరింది. దీంతో జమ్ము కశ్మీర్‌లో స్కూళ్లు, కళాశాలలు, యూనివర్సిటీలు ఇవాళ తెరుచుకున్నాయి. సరిహద్దు ప్రాంతాలు మినహా జమ్ముకశ్మీర్‌లోని ఇతర ప్రాంతాల్లోని పాఠశాలలు మంగళవారం తిరిగి తెరుచుకున్నాయి.

**32 ఎయిర్‌పోర్టులు రీఓపెన్**

భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో మూసివేసిన 32 ఎయిర్‌పోర్టులను తిరిగి తెరిచినట్టు భారత విమానయాన నియంత్రణ సంస్థ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. శ్రీనగర్, ఛండీగఢ్, అమృత్‌సర్‌లో విమానాల రాకపోకలు ప్రారంభమైనట్టు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఏఐ) స్పష్టం చేసింది. ప్రయాణికులు విమానాల స్టేటస్ కోసం ఆయా సంస్థల ఎయిర్‌లైన్స్‌లను నేరుగా లేదా వారి వెబ్‌సైట్‌ల ద్వారా వివరాలను తెలుసుకోవాలని ఏఏఐ సూచించింది.

# బాంబు బెదిరింపు కాల్.. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో హై అలర్ట్




**కోల్‌కతా :** విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ రావడంతో కోల్‌కతాలోని నేతాజీ శుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నేడు హై అలర్ట్ ప్రకటించారు. ముంబైకి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్టు గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేయడంతో భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ప్రయాణికులను విమానం నుంచి దింపేసి తనిఖీలు నిర్వహించాయి. ప్రయాణికులందరూ విమానంలో కూర్చున్న తరువాత ఈ కాల్ వచ్చిందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు విమానం అవ్వాల్సి ఉందని వివరించారు. ఈలోపు బెదిరింపు కాల్ రావడంతో ఎమర్జెన్సీ ప్రొటోకాల్ ప్రకారం మొత్తం 195 మంది ప్రయాణికులను కిందకు దింపి విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించినట్టు వివరించారు. 'లగేజీలను కిందకు దించాము. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఎయిర్‌పోర్టు అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు'' అని అధికారులు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తరువాత ఎయిర్ పోర్టులకు ఇలాంటి బెదిరింపు కాల్ రావడం ఇది రెండోసారి. అంతకుమునుపు మే 6న ముంబై ఎయిర్‌పోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపు కాల్ వచ్చింది. చండీగఢ్ నుంచి రానున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్టు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి చెప్పారు. ఆ తరువాత తనిఖీల సందర్భంగా అది నకిలీ కాల్ అని తేలింది.

## ఆటో డ్రైవర్ల హామీలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్త ఆటో రథయాత్ర ఏప్రిల్ 25న మెదక్‌లో ప్రారంభమై మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు అధ్యక్షతన వారి ఆటో ర్యాలీ తీసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి కాకుండా నెల నెలకి రూ.12 వేలు ఆటోలకు ఇవ్వాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, 8000 ఉన్న ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకు తగ్గించాలి చెప్పారు. ఆటో డ్రైవర్‌కు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మంద రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జై భీమ్ ఆటో వెల్ఫేర్ సొసైటీ యూనియన్ గౌరవ అధ్యక్షులు కర్నాల శ్రీనివాస్, జేఏసీ జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్ బాబు, ఉపాధ్యక్షులు ఎస్కే నిజాం, జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి సురేష్, సహాయ కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

## ప్రశాంతంగా 'పాలిసెట్' పరీక్షలు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలో పాలిసెట్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ కె.సుజాత అన్నారు. ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, ఎ, బి సెంటర్లు, ఎస్వీ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్‌కెఎల్‌కె డిగ్రీ కళాశాల, శ్రీమేధ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలో జరిగే 8 సెంటర్లలో పరీక్షలు నిర్వహించినట్లు, పరీక్ష కేంద్రాలలో ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 2798 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2950 మంది హాజరైనట్లు, 208 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.





## ప్రతి విద్యార్థి ఉన్నత స్థానం పొందేలా బోధన

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/చివ్వేంల:** ప్రతి విద్యార్థి ఉన్నత స్థానం పొందేలా భోధన చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం చివ్వేంల మండలంలోని దురాజ్‌పల్లి గ్రామంలో గల స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్వాలిటీ ఎడ్యుకేషన్‌పై ఉపాధ్యాయులకు జరుగుతున్న ఐదురోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేసి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థానం చేరుకునేలా చూడాలని, సమాజంలో అసమానతలు తొలగాలంటే విద్య ముఖ్యపాత్ర పోషిస్తుందని, విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రీయలు వచ్చేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్, ఆంగ్లము, గణితము, సాంఘిక శాస్త్రము సంబంధించిన పాఠశాలల సహోపాధ్యాయులు కోదాడ, తుంగతుర్తి, నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు జనార్ధన్, పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆర్‌పి రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు అండ సిపిఐ జెండా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదలకు అండ సిపిఐ జెండా అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలోగల ఇందిరమ్మ కాలనీలో శాఖ సమావేశం చింతమల్ల రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకతీతంగా నిరుపేదలను ఎంపిక చేసి అందించాలని అన్నారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అదేవిధంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు పశువుల తొట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా లింగంపల్లి సైదమ్మ, సహాయ కార్యదర్శిగా చింతమల్ల సుశీలలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, లింగంపల్లి సైదమ్మ, వెంకటయ్య, మచ్చ శైలజ, చింతమల్ల సుశీల, సలికంటి సైదమ్మ, మల్లమ్మ, మంద లింగయ్య, ఎం.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు నిర్వాహకులకు సూచించారు. మంగళవారం సూర్యాపేట మండలంలోని బాలెంల 2 ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. బాలెంల కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటి వరకు 12626.40 క్వింటాళ్ల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని, 17 శాతం తేమరాగానే సీరియల్ ప్రకారం కాంటావేసి మిల్లులకు తరలించాలని కోరారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున తడవకుండా టార్పలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బాలెంలలోని రైస్‌మిల్లును సందర్శించారు. ధాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

## బిసి ఐక్య ఉద్యమాలు నిర్మించడమే లక్ష్యం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు




**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న బిసి ఉద్యమాలను ఐక్యం చేసి బిసి జెఎసి నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు. మంగళవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ ఎల్‌ఐసి ఏజెంట్ల బిల్డింగ్‌లో జరిగిన బిసి హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నెన్నో దారులలో ఎన్నెన్నో రూపాలలో సాగుతున్న బిసి ఉద్యమాలు ఐక్యమతైనే ప్రభుత్వాల మేడలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని, ఎన్నికల సందర్భంలో అమలుగాని వాగ్దానాలు చేసి బిసిలను, ఎస్సీలను, ఎస్టీలను మోసం చేసి అగ్రవర్ణాల వారు రాజ్యం ఏలుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోచేపట్టనున్న బిసి జనగణనలో కులగణన చేపడతామని ప్రకటించిందని, తక్షణమే ఆ ప్రక్రీయను ప్రారంభించాలని అన్నారు. ఈ మహాసభకు దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, గుండు వెంకటేశ్వర్లు, ఎస్‌కె లతీఫ్, చిలకరాజు శ్రీను, పిల్లుట్ల కనకయ్య, సింహాద్రి, ఇనుగుర్తి వెంకటరమణ, నిగిడాల వీరయ్య, ఉప్పతల శ్రీనివాస్, కొండ అన్నపూర్ణ , మండవ నాగమణి, బత్తిని శ్రీనివాస్, బాదె నర్సయ్య పాల్గొన్నారు.

## మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శేషగిరిరావు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఇంచార్జీ తహసీల్దార్‌గా మంగళవారం శేషగిరిరావు బాధ్యతలు స్వీకరించారు. మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జలజకుమారి లాంగ్ లీవ్‌లో ఉండడంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అడ్డగూడురు తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శేషగిరిరావుకు మండల ఇంచార్జీ తహశీల్దార్‌గా బాధ్యలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

### మిల్లర్ల సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పరిధిలోని రైస్ మిల్లర్లు మిల్లుల వద్ద రబీ ధాన్యం దించుకొనే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ కోరారు. మంగళవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో రబీ ధాన్యంపై రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యాన్ని దించుకోనట్లయితే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని, అందువలన నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యాన్ని మిల్లుల వద్ద దించుకోవాలని కోరారు. 15 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల వద్ద నుండి పెద్ద ఎత్తున ధాన్యం మిల్లులకు పంపుతున్నారని, రోజు వారి నిర్దేశించిన టార్గెట్ ప్రకారం దించుకోవాలని తెలిపారు. ప్రతి మిల్లరు రోజు కనీసం 15 లారీలైన దించుకోవాలన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్‌లతో పాటు, ఆర్ఐ అందరూ పర్యవేక్షించాలని ఏ మిల్లరైన ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా మిల్లర్లు ప్రతి రోజు వారికి నిర్దేశించిన ప్రకారం ధాన్యాన్ని దించుకోవాలని తెలిపారు. మిల్లర్లకు రెండు రోజుల సమయం ఇచ్చి వేసి చూస్తామని తెలిపారు. 15 రోజుల్లో దేవరకొండ ప్రాంతంలో మొత్తం ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అలాకాకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకోకుండా ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో కలిసి కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ వాహనాల సమస్య ఉందని తెలుసుకొని ప్రతి రోజు 6 లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని, అవసరమైతే తహశీల్దార్ స్థానికంగా వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు వెంకన్న, జైపాల్ పాల్గొన్నారు.




## సిపిఐలో పలువురి చేరిక

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తెలుసూరి మల్లేశం, కూనూరు కబీర్ దాస్‌నీ, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ చేతుల మీదుగా సిపిఐ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో నిత్యం ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నినదిస్తున్న కూనమనేని సాంబశివరావు మాటలకు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరుతున్నారని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని నిత్యం పేదల పక్షాన ఎర్రజెండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు భారత కమ్యూనిస్టుపార్టీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, భగవంత, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి? : బికెఎంయు

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలోని ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ ఏడు వారాలుగా కూలీలకు వేతనాలు రావడం లేదని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. పని ప్రదేశాలలో మంచినీరు టెంట్ సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పారా, గడ్డపార తట్ట ఆ పనిముట్లు ఇవ్వాలని అదేవిధంగా పని దినాలు 200 రోజులు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని నాలుగు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రావడంలేదని వారి పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా కూలీల కూడా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా, మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, కూలీలు వేలిజాల కవిత, పల్లె సైదమ్మ, అందుకుల లక్ష్మమ్మ, జిల్లెల్ల యాదమ్మ, వెలిజాల ముత్యాలు, జెల్లెల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# సుందరీమణుల రాకకు కట్టుదిట్టమైన భద్రత

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశ ప్రతిష్ట గౌరవము కీర్తి ప్రపంచానికి తెలిసేలా హైదరాబాదులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలలో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు రేపు పోచంపల్లి టూరిజం, చేనేత ఇక్కత్ పరిశ్రమను సందర్శించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నామని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న టూరిజం పార్కు సుందరీకరణ పనుల పర్యవేక్షణలో భాగంగా ఆయన టూరిజం పార్కును సందర్శించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక నిఘా పెట్టి పటిష్టమైన బందో బస్తు చేయాలని కోరారు. అందాల రాణులు పోచంపల్లి సందర్శించి తిరిగి వెళ్లే వరకు ప్రతి శాఖ సిబ్బంది ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మ్యూజియం, హంపి థియేటర్ పార్కు పరిసరాలలో జరుగుతున్న సుందరీకరణ అన్ని పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కంటెస్టెంట్లు వచ్చే సందర్భంలో రహదారుల వెంట పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.రూట్ మ్యాప్ ప్రకారం ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, టూరిజం మేనేజర్ ఉపేందర్ రెడ్డి, ఇన్చార్జి తహసిల్దారు నాగేశ్వరరావు, సిఐ రాములు, స్పల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకటరెడ్డి, ఈవెంట్ ఆర్గనైజర్స్‌ఇన్చార్జిలు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు.

## విద్యుత్ సమస్యలకు నిధులు కేటాయించండి

### ఎమ్మెల్యే రాజ్ గోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో ఏండ్లుగా నెలకొన్న కరెంటు సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ శాఖ సీఎం డి ముసారఫ్ ను కోరారు. మంగళవారం హైదరాబాదులో విద్యుత్ కార్యాలయంలో సిఎండి ముషారఫ్ తో మునుగోడు నియోజకవర్గ వివిధ మండలాల నాయకులతో కలిసి మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నలో వోల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతోపాటు మరికొన్ని సమస్యలను యాదాద్రి ,నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని సీఎండి ముషారఫ్ వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో యాదాద్రి ,నల్లగొండ జిల్లాల విద్యుత్ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** వానకాలం 2025/26 వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ నారాయణ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నకిలి విత్తనాలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో ప్రత్యేక స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ స్క్వాడ్స్ బృందాలు నకిలి విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. వ్యవసాయ అధికారి గోపాల్ మట్లాడుతూ విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, పంట కాలం ముగిసేవరికి రసీదును జాగ్రత్త పరచాలన్నారు. విత్తన నాణ్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధారించి, పంట నష్ట పరిహారం ఇప్పించడానికి విత్తన కొనుగోలు రసీదు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలన్నారు. కొనుగోలు చేయదలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పై ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలని తెలియజేశారు. అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ నారాయణ మట్లాడుతూ ఎంఆర్‌పి రేటు కన్న ఎక్కువ ఇచ్చి విత్తనాలు కొనగోలు చేయరాదన్నారు. ఎవరైన ఎంఆర్‌పి రేటు కన్నా ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

### టియుడబ్ల్యూజె (ఐజెయు)జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి




**ప్రజాపక్షం/చిట్యాల:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) ముందంజలో ఉంటుందని టియుడబ్ల్యూజె(ఐజెయు) నల్లగొండ జిల్లా కమిటి అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం జరిగిన చిట్యాల మండల జర్నలిస్టుల మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గత 70 సంవత్సరాలుగా జర్నలిస్టులకు సేవలందిస్తూ కొనసాగుతూ, సుధీర్ఘ అనుభవం గల యూనియన్ ఐజెయు అని అన్నారు. జర్నలిస్టులకు రూ. 15లక్షల వరకు వైద్య ఖర్చులకు ఉపయోగపడే హెల్త్ కార్డుల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో రాష్ట్ర యూనియన్ జరుపుతున్న చర్చలు కొలిక్కి వస్తున్నాయని, అతి త్వరలోనే అమలులోకి వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో కూడా ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. జర్నలిస్టులందరికి ఆర్‌టిసి బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశాలు కల్పించాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర రోడ్డు, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కలవగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యలపై సంఘటితంగా పరిష్కార మార్గాలవైపు పయనిస్తామని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్య, ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న, సహాయకార్యదర్శి పెద్ది నరేందర్, జిల్లా నాయకులు దోసపాటి సత్యనారాయణ, వర్ధిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాదరి యాదగిరి, దోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### టియుడబ్ల్యూజె నూతన కార్యవర్గం

నల్లగొండ జిల్లా చిట్యాల మండల టియుడబ్ల్యూజె మండల నూతన కమిటిని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రతినిధుల సమక్షంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నిక కార్యక్రమం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పెద్ది నరేందర్, సలహాదారుడిగి మిర్యాల ప్రకాష్, మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మెండె వెంకన్న, పోకల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా ఏళ్ళ వెంకన్న, జక్కలి మహేష్, కోశాధికారిగా చెరుపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా కూనూరు మధు, సూరెపల్లి సూర్యనారాయణ, సభ్యులుగా అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, మెహర్‌బాబాలు ఎన్నికయ్యారు. నూతన కమిటికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గార్లపాటి కృష్ణారెడ్డి, కలిమెల నాగయ్య, జిల్లా నాయకులు ఏళ్ళ బయన్న, పెద్ది నరేందర్ తదితరులు అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి



**ప్రజాపక్షం/నల్లగొం( తిప్పర్తి):** అమాయకులైన నిరుద్యోగ యువతకు జాబ్ ఇప్పిస్తాము అంటూ మాయ మాటలు చెప్పి డబ్బులు అడిగే వాళ్లను నమ్మి మోస పోవద్దు అని నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి సూచించారు. మంగళవారం తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ గత కొంత కాలంగా నల్లగొండ జిల్లా కోర్టులో సర్వేయర్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, కోర్టు పరిసరాలను కేంద్రంగా చేసుకుని నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలిసి జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ఇట్టి కేసును తిప్పర్తి పోలీసులు ఛేదించి, మోసగాళ్లను పట్టుకున్నారని తెలిపారు. 31 మంది నిరుద్యోగ మహిళల నుండి రూ.10.32వేలువసూలు చేసిన అడ్వకేట్ క్లర్క్ మహమ్మద్ నసిర్. న్యాయవాది గాజుల జ్యోతి అలియాస్ జ్యోతి రాణి లను పోలీసులు పట్టుబడి చేయడం జరిగిందని వెల్లడించారు.తిప్పర్తి మం డలం ఇండ్లూరుకు చెందిన ఏపూరి హెపిసాబా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 7న న తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని. విచారణలో నిందితులు అయిన ఏ 1 మహమ్మద్ నసీర్ ఏ 2 గాజుల జ్యోతి అలియాస్ జ్యోతి రాణి లు అమాయక నిరుద్యోగ మహిళలకు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ స్వీపర్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత హామీ లు ఇచ్చి కొంతమంది వద్ద రూ.50వేల చొప్పున, మరికొంత మంది నుండి 20 నుండి 30 వేల రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు విచారణలో తేలింది అన్నారు. మొత్తం 31 మంది బాధితులు నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన వారి వద్దనుండి మొత్తం రూ.10,32,000 అక్రమంగా వసూలు చేశారని ఈ కేసును త్వరితగతిన ఛేదించిన శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్ ఐ బి.సాయి ప్రశాంత్, హెచ్ సి శ్రీనివాస్ రెడ్డి, పీసీ రాంరెడ్డి, పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్.పి. అభినందించారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి.రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్ లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్‌లో అనారోగ్యంతో కన్నుమూశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రాజిరెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెంట్ రాజ్‌కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులున్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీసు శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న సమ్మర్ క్లాసులు



**ప్రజాపక్షం/ముత్తారం :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన సమ్మర్ తరగతులు కొనసాగుతున్నాయి.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట, ఓడేడు, కేశనపల్లి, ముత్తారం, పారుపల్లి, ఖమ్మంపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 30 రోజుల సమ్మర్ క్యాంపు క్లాసులు చక్కగా కొనసాగుతున్నాయి. ఈ తరగతి లకు విద్యార్థులు ఉత్సాహంగా ప్రతి రోజు ఉదయం 8 గం. నుండి 10:30 వరకు హాజరవుతున్నారు. విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను విద్యార్థులకు అధ్యాపకులు అందిస్తున్నారు. కాగా వేసవిలో విద్యార్థులు సమ్మర్ క్యాంపు లను చక్కగా వినియోగించుకుంటున్నారు.

## ఒసిపి 5 ఇపి.ఆపరేటర్ల రెస్ట్ షెల్టర్‌లో ఎసి పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వండి

ఒసిపి 5 ప్రాజెక్టు మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఇపి.ఆపరేటర్లు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని ఓసిపి 5 లోని ఈ.పి ఆపరేటర్‌ల రెస్ట్ షెల్టర్‌లో ఎసి ఏర్పాటు చేసుకునేందుకు మంగళవారం ప్రాజెక్టు మేనేజర్‌కు రిలే సికి చెందిన ఇపి.ఆపరేటర్‌లు వినతి పత్రం అందజేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా రెస్ట్ షెల్టర్‌లో ఫ్యాన్ గాలి వల్ల వడగాలి రావడంతో ఆపరేటర్‌లు అస్వస్థతకు గురౌతున్నారని, ఇట్టి ఎసిని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకుంటామని దీనికి సంబంధించిన అనుమతి ఇవ్వవలసిందిగా ఇపి.ఆపరేటర్లు ప్రాజెక్టు మేనేజర్‌ను కోరడం జరిగింది. ఎఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఎఐటియుసి సీనియర్ నాయకులు గండి ప్రసాద్, రా యుడు శ్రీనివాస్,చింతపండు సత్యనారాయణ తో పాటు రిలే సి ఈపీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## చెత్తకుండీలో మానవత్వం ఊపిరి పోసే ఊయల



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కలెక్టర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని, పసి పిల్లల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని, పురిటి బిడ్డలను ముళ్లపొదలు చెత్తకుండీలు పాలు చేసే వారు కాస్త మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. పసిబిడ్డలను పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందన్నారు. నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 94908 81098 నెంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సిబ్బంది తదితరులున్నారు.

## జూన్ 5లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కోసం దరఖాస్తు

చేనేత జౌళి శాఖ ఉప సంచాలకుడు కె. విద్యా సాగర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** జూన్ 5 లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కోసం దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకుడు విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 2025–26 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు.2025–26 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి) బరఘ నందు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లోమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువకులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కె. విద్యా సాగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.వార్తకు ఫోటో ఉంది

## చొప్పదండి నవోదయలో 100 శాతం ఉత్తీర్ణత



**ప్రజాపక్షం/చొప్పదండి:** కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం ఈ విద్యాసంవత్సరంలో 10, 12 వ తరగతి సిబిఎస్ఈ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 12వ తరగతిలో 483/500 మార్కులతో పి. రుత్విక్ రెడ్డి ఫస్ట్ ర్యాంకు, ఇ.అభిలాష్‌కు 473, సిహెచ్ శ్రీవర్ధన్ 467 మార్కులతో రెండవ, మూడవ ర్యాంకులు సాధించారు. పదవ తరగతిలో వి.వశిష్ట యాదవ్ 480/500 మార్కులతో మొదటి స్థానం, రాజు రాఘవి 477, కె.ఫణీంద్ర 474 మార్కులతో రెండవ, మూడవ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.మంగతాయారు విద్యార్థులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.
Imp వార్తకు ఫోటో ఉంది

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం

బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ జిట్ట కుమార్



**ప్రజాపక్షం/చొప్పదండి:** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయిని బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ జిట్టకుమార్ అన్నారు. ఈమేరకు సిపిఎల్ 4లో భాగంగా పట్టణంలోని 14 వార్డులకు నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలలో 13వ వార్డు ప్లేయర్లకు క్రీడా దుస్తులను అందజేశారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రతి సంవత్సరం నిర్వహించడం వల్ల పట్టణంలోని యువతను, క్రీడాకారులను ప్రోత్సహించినట్లు ఉంటుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజిరెడ్డి, సందీప్, క్రీడాకారులు మైపాల్, శ్రీరామ్, కన్నయ్య, ఇమ్రాన్, సాయి, శ్యామ్, వంశీ, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరిస్తాం

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్‌లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూరికార్డుల్లో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టాపాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తర్వాత దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూవివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్‌లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని నేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీసేవా, ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. సదస్సులో హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, తహసీల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల స్థలాలను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణ పరిధిలోని పలు అభివృద్ధి పనుల కోసం కేటాయించిన స్థలాల మంగళవారం క్షేత్రస్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పరిశిలించారు. తొలుత బంజార భవనం వెనుకాల ఉన్న ఖాళీ స్థలంను అర్ అండ్ బి భవన గెస్టు హౌస్ కోసం ఆర్‌డిఒ కలిసి పరిశీలించారు. ఈ స్థల మ నమూన అధారంగా భవన నిర్మణానికి ప్రాణాళికలు రూపోందించాలని అధికారులను య కోరారు. అనంతరం ఎల్లమ్మ చెరువు కట్ట సుందరికరణ పనులను పరిశిలించి పనుల వేగవంత చేయాలని అధికారులను అదేశించారు. అలాగే పట్టణ పరిదిలోని ఉమ్మాపూర్ గుట్టల ప్రాంతాన్ని పరిశీలించి ఇంనీరిం గ్ కళాశాల కోసం కేటాయించిన స్థలం చదును పనులు వవేగవంతం చేసి నెల రోజుల్లో స్థలాన్ని శాతవాహణ యునివర్సిటీ వైస్‌చాన్‌లర్లుకు అప్పగించాలని కోరారు. జిల్లెల గడ్డ ప్రాంతాంలో నేషనల్ అకాడమి సెంటర్ భవన నిర్మిణా కోసం రెండు ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి ఈ స్థలాన్ని చదును చేసి శంకుస్తాపనకు సపిద్ధం చేయాలని అధికారులను కోరారు. హుస్నాబాద్ పట్టణంలోని ఉన్న ప్రభుత్వం అసుపత్రిని పరిశీలించి కొత్తగా మంజూరైన 150 పడకల అసుపత్రి కోసం పాత భవనం కూల్చి కొత్త భవన నిర్మిణాం కొసం చర్యలు తీసుకుకోవాలని టిజి ఎం ఎస్ ఐ డి సి అధికారులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి , అర్డివో రామూర్తి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ , జేఎసి నాయకుడు కవ్వ లక్ష్మారెడ్డి, బిజెపి నాయకుడు కొత్తపెల్లి అశోక్ దతదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:** వెంకటేశ్వర స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం అన్నారు. చాకుంటలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి హాజరై స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్యగౌడ్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సిబిఎస్ఇ ఫలితాల్లో మానేరు విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సిబిఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సిబిఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 98 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేయగా సిబిఎస్ఈ పాఠశాల ప్రారంభం నుంచి వరుసగా 7వ సారి వంద శాతం ఉత్తీర్ణతను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ.ఆత్రేయ 471, మస్రా మహవీన్ 461, ఏ.అరవింద్ రెడ్డి 458, ఎ.శరత్ చంద్ర 456 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. 2024 సంవత్సరంలో ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ టెస్ట్‌లో ఆత్రేయ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించి కరీంనగర్, మానేరు పాఠశాల కీర్తిని దేశవ్యాప్తంగా చాటినట్లు తెలిపారు. గత 39 సంవత్సరాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మానేరు విద్యాసంస్థలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ విద్యార్థులను అంచెలంచెలుగా ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడిస్తున్న ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మానేరు విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు ఇటీవల వెల్లడైన ఇంటర్, జేఈఈ, ఎప్‌సెట్ ఫలితాల్లో సైతం సత్తాచాటినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతరెడ్డి, కడారి కృష్ణారెడ్డిలతో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, కో ఆర్డినేటర్లు, అకాడమిక్ ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు.

# గోదాంల నిర్మాణంతో కూలీలకు ఉపాధి

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో రూ.13 కోట్ల 38లక్షలతో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి మంగళవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. రాయల్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జగిత్యాల వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి గో దాంల నిర్మాణం అత్యంత ఆవశ్యకం అని ఏడాది కాలంలో గోదాంను అం దుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తూ రేషన్ కార్డుపై బీద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పం పిణీ దేశంలో ఎక్కడాలేనిధీ అని ఇది ఒక చరిత్ర అని రాయల్ నాగేశ్వర్ రా వు అన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని 24 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం ఉందని, రైతులకు అన్ని విధాలు గా రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని, దేశంలోనే తెలంగాణలో అ త్యంత వరి దిగుబడి గల రాష్ట్రం, 5 నుండి 10 లక్షల టన్నుల గోదాంల ని ర్మాణం చేపట్టే కార్యక్రమం చేపట్టామని ఇప్పటి వరకు 2.5లక్షల టన్నుల గోదాంలకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగిందని, జగిత్యాలలో మంగళవారం గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేయటం ఆనందదాయకం అని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ గోదాంల నిర్మాణంతో కూలీలకు ఉపాధి, రైతులకు అత్యంత ప్రయోజనం కలుగుతుందని, మద్దతు ధర లేని పంటలకు ధర వచ్చే వరకు గోదాంలలో నిల్వ చేసుకోవచ్చు తర్వాత లాభం పొందవచ్చుని ఎమ్మెల్యే అన్నారు. గత 10 ఏండ్లలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మిస్తే ఈ ఏడాదిలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించబోతున్నామని తెలిపారు. ఇంకొక 20 వేల మెట్రిక్ టన్నుల గోదాంల నిర్మాణం అవసరం ఉందని తెలిపారు. జగిత్యాలకు రైల్వే స్టేషన్ కూడా అందుబాటులో ఉందని, గోదాం అవసరం అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు, బోనాల జాతరకు హాజరై రేణుక ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డిఈ శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మార్వో శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, సదాశివ రావు, గడ్డం నారాయణ రెడ్డి, చెరుకు జాన్, అంకం సతీష్, మహేశ్వర్ రావు, గిద్దె శంకర్, నారాయణ గౌడ్, బోనగిరి నారాయణ, రాజ గౌడ్, చిర నరేష్, దుమాల రాజ్ కుమార్, సత్తిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ములసపుమహేష్, మహేష్, శేఖర్, గంగారాం,రాజు,కత్రోజ్ గిరి,ప్రవీణ్ రావు,కోటేశ్వర రావు,రవి శంకర్,అధికారులు,రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ‘బిర్లాస్కూల్’ రాణింపు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాల నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ యేడాది సదుర్ల వైనవి 482/500 అత్యధిక మార్కులు సాధించి స్కూ ల్ టాపర్‌గా నిలిచింది. ఆమె ప్రతిభ ను పాఠశాల యాజమాన్యం, టీచర్లు అభినందించారు. ఈ సందర్భంగా ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి వైనవిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయు లు, తల్లి దండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాల నూతన విద్యావిధానాలను అమలు చే స్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్ వైనవిని అభినందిస్తూ ఆమె కృషి, పట్టుదల, లక్ష్యసాధనపై ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేలా పాఠశాల ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. పిల్లల విజయం వెనుక తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం, పాఠశాల నిర్వహణలో ఉన్న నాణ్యతా ప్రమాణాలు ముఖ్యమైన పాత్ర పోషించాయని తెలిపారు.

## రాజన్న భక్తులకు ఊరట



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి మంగళవారం ఓపన్ స్లాబ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంకా గుడి విస్తరణ పనులు మొదలు కాలేదని కోట్లాది మంది భక్తుల ఇలా వేల్పు రాజన్న అని భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వేలాది మంది భక్తులు ప్రతినిత్యం వేములవాడ కి వస్తున్నారు, ఇప్పటికే గుడిలో అభిషేకాలకు, కళ్యాణోత్సవాలకు, తలనీలాల సమర్పణకుభక్తులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని అధిగమించడానికి ఆలయ విస్తరణ పనులను ప్రారంభించడానికి ఆగమశాస్త్ర ప్రకారమే, అర్చకుల అభిప్రాయాల ప్రకారమే పీఠాధిపతుల సూచనల ప్రకారమే గుడి అభివృద్ధి పనులు జరుగుతాయని కానీ ఇప్పుడే ఆలయాన్ని మూసివేయడం అనేది తుది నిర్ణయం కాదని, భీమేశ్వరాలయంలో అన్ని మౌలిక సభలు ఏర్పాటు చేసిన తర్వాత నిర్ణయం తీసుకొని తెలుపుతామని అప్పటివరకు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శనాలు జరుగుతాయని అన్నారు. ఆలయ ఉప ప్రధానార్చకుడు చంద్రగిరి శరత్ శర్మ మాట్లాడుతూ శృంగేరి పీఠాధిపతితో తమకున్న సందేహాలపై వివరణ కోరమని వారు కొన్ని సూచనలు చేశారని ఆలయంలో అంతర్భాగంలో ఉన్న ఏ దేవాలయాన్ని కూడా తాకబోమని స్పష్టం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉమేష్ శర్మ మాట్లాడుతూ జూన్15ఆలయం మూసివేస్తామని ఇక్కడ ప్రకటించలేదని ఆలయవిస్తరణ పనులను ప్రారంభించడానికి అవకాశం ఉన్నదా ఆలోచిస్తున్నామన్నారు.

## సింగరేణిలో సమ్మెచేసి మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

జిడికె వన్ ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లో సింగరేణి జెఎసి సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మె చేసి కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సింగరేణి జెఎసి సంఘాల నాయకులు ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఐఎన్టీయుసి నాయకులు గుండేటి శ్రీనివాస్, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, టిబిజికేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, ఐఎఫ్టీయు నాయకులు కె.విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె వన్ ఇంక్లైన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని వారు ఆరోపించారు. దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయని వారు తెలిపారు. కార్మిక చట్టాల మార్పు వల్ల సింగరేణి కి నూతన గనులు రావడం లేదని, పని గంటలు పెంచే అవకాశం ఉందని, సమ్మె చేసే హక్కు ఉండదని, నాలుగు లేబర్ కోడ్ ల వల్ల ఉన్న హక్కులు పోతాయని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేసి నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కార్మికుల కు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు తదితర సంస్థలు పాల్గొంటున్నాయని, కనుక సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణి కి చెందిన సమస్యల ను కూడా సమ్మె నోటీసులో పేర్కొంటూ యాజమాన్యం కు నోటీసు అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సమ్మె లో పాల్గొనద్దని బిఎంఎస్ ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. కార్మికుల శ్రమ దోపిడి ని బడా పారిశ్రామిక సంస్థలకు మోదీ ప్రభుత్వం దోచి పెడుతుందని వారు విమర్శించారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి సంఘాల నాయకులు కవ్వంపల్లి స్వామి, సంకె అశోక్, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, నెరెళ్ళ తిరుపతి, కలవేణి రాజేష్,పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, మేదరి సారయ్య, నరహరి రావు, ఆరెల్లి రాజమౌళి, దాసరి సురేష్, వడ్డెపెల్లి శంకర్, ఎఐటియుసి ఆఫీస్ కార్యదర్శి తొడుపు నూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** 20న దేశ వ్యాప్త కేంద్ర కార్మిక సంఘాల ఉద్యోగ సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఐసీడీఎస్ పీడీకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను బీజేపీ తీసుకొచ్చిందని, అందుకే సమ్మె చేయాల్సి వస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం బాధంతా వ్యాపారస్తుల కోసమే కార్పోరేట్ శక్తులకనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో కా॥ అర్చన, జయంతిమాల, అనిత, వనమాల, రాథోడ్ పుండాలిక్, అనంతరావు కార్మికులు పాల్గొన్నారు.



## జిల్లా పౌరసంబంధాల అధికారిగా కృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రస్తుతం ఓడిపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తుండగా పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు.

## గడ్డి మందు తాగి వివాహిత ఆత్మహత్య

**ప్రజాపక్షం/దండేపల్లి :** మనోవేదనతో తీసుకున్న నిర్ణయం ఓ వివాహిత ప్రాణాలను బలితీసుకుంది. దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన తోడేటి సులోచన (35) గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతూ ఈ నెల 9న గడ్డి మందు తాగింది. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి, ఆపై కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఆమె మరణించిందని దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్ తెలిపారు. కుమారుడు సాయి పవన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. బతుకుదెరువు కోసం భర్త దూరదేశంలో ఉండగా, ఇంట్లో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన ఆ గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.

## స్వచ్ఛత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/ జన్నారం :** స్వచ్ఛత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జన్నారం మండలంలో జై బాపూ, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. హరిత రిసార్ట్ నుంచి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవితం గడపాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త చేదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని, మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసిసి చైర్మన్ తిరుపతి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మూడు కిలోల గంజాయి పట్టివేత




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** ఎక్సైజ్, ప్రొబిషనరీ ఇన్ఫోర్మెంట్ స్పెషల్ డ్రైవ్‌లో ముగ్గురు వ్యక్తులు, మూడు కిలోల గంజాయి, మూడు బైకులు, మూడు సెల్‌ఫోన్‌లను సోమవారం రాత్రి ఎన్‌డిపిఎస్ స్పెషల్ డ్రైవ్‌లో స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రొబిషనరీ అండ్ ఎక్సైజ్ సిఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా సోమవారం రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిర్వహించిన తనిఖీల్లో వేల్పూర్ గ్రామానికి చెందిన యాళ్ల రిత్విక్ అప్లోడ్ తీసుకుని అతని నుండి 750 గ్రాముల ఎండు గంజా, ఒక బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలో షేక్ కరీం, షేక్ సమీర్ వ్యక్తుల నుండి రెండు కేజీల గంజాయి, రెండు బైకులు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. దీంతోమొత్తం ముగ్గురి నుండి మూడు కేజీల గంజాయి, మూడు బైకులు, మూడుసెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నరసింహు, సిబ్బంది భూమన్న, గంగారాం, విష్ణు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బస్సు కిందపడి వృద్ధురాలు మృతి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కిందపడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళ్పాహాడ్ గ్రామానికి చెందిన 64ఏండ్ల చాకలి నాగమణి అనే వృద్ధురాలు బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న బోధన్ డిపోకు చెందిన టిఎస్ 16జడ్ 0212 నంబర్ గల ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మంగళ్పాహాడ్ చౌరస్తా వద్ద దిగింది. ఈ క్రమంలో బస్సు ముందు నుంచి ఆ మహిళ వెళ్తుండగా అది గమనించని డ్రైవర్ బస్సును ముందుకు నడపడంతో ముందు టైర్ కింద పడి చితికిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఘటనకు కారణమైన బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సోమవారం 61 మంది లబ్ధిదారులకు రూ.61,68,076 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, సంపన్న వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ బోజన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మాజీ జెడ్పిటిసి కారుకూరి రాంచందర్, మైదం రమేష్, జనార్దన్, రాజమొగిలి, గోలేటి స్వామి, సామ రాజిరెడ్డి, మెరుగు శీను, సిరాజ్ ఖాన్, రేషవేణి బాపు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని రకాలుగా సంగారెడ్డి అభివృద్ధి

గ్రామాల మధ్య రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపద సృష్టించడమే లక్ష్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** గ్రామాల మధ్య రోడ్ల అనుసంధానంతో గ్రామ స్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో రూ.90 కోట్లతో రహదారుల నిర్మాణానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఐబి, చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పోతిరెడ్డిపల్లి (ఎన్‌హెచ్ 65) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు కోండాపూర్ మండలంలోని మారేపల్లి నుంచి సీత్రం కుంట కల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామ స్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందని పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగవంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందని పేర్కొన్నారు. టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సిడిసి రాంరెడ్డి, ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, నేషనల్ హైవే ఆథారిటీ అధికారులు పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిపోయిన ధాన్యం.. ఆందోళనలో రైతులు



**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలోని కొండూరు, తల్వేద గ్రామాలలో ఇంకా ధాన్యం ఎక్కడిది అక్కడే మిగిలిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రామాలలో సుమారు 50 వేల బస్తాల వరకు మిగిలిపోయినట్టు చింరాజ్‌పల్లి సంఘ అధ్యక్షులు, సిఈవో చెబుతున్నారు. ఈ సమస్య రావడానికి ఈ గ్రామాలలో ఆలస్యంగా శ్రీరాం సాగర్ పరివాహక ప్రాంతంలో కోతలు రావడం ఒక సమస్య కాగా జిల్లాలో రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకోలేకపోతున్నారు. అందుకే ఎక్కడి వడ్లు అక్కడే ఉండిపోయాయి. మిగిలిపోయిన వడ్లు కామారెడ్డి జిల్లాలోని రైస్ మిల్లులకు తరలిస్తే కొంత సమస్య తీరుతుందని రైతులు సూచిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మండలంలో కేవలం ఈ రెండు గ్రామాలే మిగిలిపోయాయి.

# సిబిఎస్ఇ 10,12 తరగతి ఫలితాల్లో 'ఆల్ఫోర్స్' ప్రభంజనం



జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులతో సంచలనం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** జాతీయస్థాయి అత్యుత్తమ మార్కులతో మంగళవారం విడుదల చేసిన సిబిఎస్ఈ 10, 12వ తరగతి ఫలితాల్లో కరీంనగర్‌లోని కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ హైస్కూల్ (సిబిఎస్ఈ) విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ఆల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నుంచి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందన్నారు.

ఈ విద్యాసంవత్సరంలోనూ జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. సంచలన ఫలితాలకు నిర్వచనం ఆల్ఫోర్స్ విద్యాసంస్థలని, చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఆల్ఫోర్స్‌కే సాధ్యమవుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రకటించబడిన వివిధ పరీక్షల ఫలితాల్లో ఆల్ఫోర్స్ ఉత్తమస్థానంలో ఉందన్నారు. ఆరంభం నుంచి ఘనవిజయాల పరంపరను కొనసాగిస్తూ తెలంగాణ విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

**పదవ తరగతి ఫలితాలలో..**

మొహమ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయస్థాయిలో 99.4 శాతంతో 497 మార్కులు సాధించడమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్‌రెడ్డి 98.6 శాతంతో 493, జె.సుప్రభ 492, ఆర్.వేదిక, టి.హర్షిని 491, డి.హర్సిత్ 489, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్ 488, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486, ఎస్.శాలిని, అబ్దుల్ రఫే 484, డి.వివేక్ 483, టి.హర్షవర్ధన్, ఇ.ప్రనీత్‌రెడ్డి 482, ఆర్య, కె.విస్వజ రెడ్డి 481, రమేసా ఫాతిమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లాస్థాయిలో అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుని ధీటుగా సమాధానాన్ని ఇవ్వడం చాలా స్ఫూర్తిదాయకమని తెలిపారు.

**12వ తరగతి ఫలితాల్లో...**

వి.సంజీత రెడ్డి 96.4 శాతంతో 482 మార్కులు, ఎన్.అనిరుద్ సాయి 96.4 శాతంతో 486 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.36 శాతంతో 478 మార్కులు, జె.వమీకా 473, , ఇ.మృనాలిని 473, అబ్దుల్ హాక్ 461, టి.సాయి విఘ్నేశ్ 461, డి.శ్రీహాన్ కౌశిక్ 460, ఎన్.మైత్రేయి 456 మార్కులు సాధించి అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుని ధీటుగా నిలిచారని తెలిపారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90 శాతం మార్కులు సాధించారని , 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులున్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం గవ్వల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, వాయుపుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 36,192 మంది రైతులకు గాను 181 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో సకాలంలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. 71 మిల్లులకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, ధాన్యం అన్లోడింగ్ విషయంలో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ శాఖ ద్వారా ఒక అధికారి నియమించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నామన్నారు. మిల్స్ కొనుగోలు చేసిన ధాన్యానికి స్థలం సరిపోకపోతే 13,000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన కొన్ని గోడౌన్స్ లీజుకు తీసుకొని అందులో నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. పేమెంట్ పెండింగ్ జరగాల్సిన ధాన్యానికి విషయంలో మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర నిర్వాహకులకు సహకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట శంకరంపేట తాసిల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెతో కేంద్రానికి గుణపాఠం

ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్స్ సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ పిలుపునిచ్చారు. సమ్మె నోటీసులను ఎన్‌హెచ్‌ఎం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి చిరంజీవితో కలిసి డిఎంహెచ్‌ఓ సీతారాంకు అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో ఎన్‌హెచ్‌ఎం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం సిబ్బందికి జిఓ నెం. 510 ప్రకారం నష్టపోయిన వారికి కొత్త జిఓ విడుదల చేసి వేతనాలు చెల్లించాలని కోరారు. 2వ ఎఎన్‌ఎంలను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కాంట్రాక్టు విధానం రద్దు చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ బేస్డ్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 7 నెలల పిఆర్‌సి డబ్బులు వెంటనే ఇవ్వాలని, 4వ తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, బస్తీ దవాఖానాల్లో 2018, 2019 సంవత్సరాల్లో కాంట్రాక్టు విధానంలో నియమితులైన సపోర్టింగ్ స్టాఫ్‌ను ఏజెన్సీలకు అప్పగించడాన్ని నిలుపుదల చేయాలని, తిరిగి వారిని కాంట్రాక్టు విధానంలో కొనసాగించాలని కోరారు. ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి (మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు) ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థుల ఫలితాలైన ఫార్మసిస్ట్, ఎఎన్‌ఎం, ల్యాబ్ టెక్నీషియన్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ఆర్థిక శాఖ ఆమోదం పొందిన పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి ద్వారా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి చిరంజీవి, నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో పకడ్బందీ చర్యలు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుఆటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆర్మూర్ మండల కేంద్రంలోని దోబిఘాట్, కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా ? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. దోబిఘాట్ వద్ద గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్‌లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, డీఎస్ఓ అరవింద్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకాంత్‌రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీయం సాయిలు ఉన్నారు.

### మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా...

## విద్యార్థులను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్ :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన, ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ సాధన కేవలం ఉపాధ్యాయులతోనే జరుగుతుందని, మంచి ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి.రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి, రమేష్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోకస్

# మహిళ

## వాతావరణ సంక్షోభం... మహిళల ఆరోగ్యంపై ప్రభావం




వాతావరణ సంక్షోభం వల్ల మహిళలు, బాలికలు అసమానంగా ప్రభావితమవుతున్నారు. వరదలు, కరువులు, వేడిగాలులు, వాయు కాలుష్యం, కార్చిచ్చులు, ఇతర పర్యావరణ విపత్తుల ఫలితంగా వారు ఆరోగ్య పరిణామాలను ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంది. అదే సమయంలో, వారి మిగిలిన కుటుంబాలకు ఆహారం, నీరు, శక్తిని భద్రపరచడం కూడా మహిళల బాధ్యత. తీవ్రమైన వాతావరణం వల్ల వనరుల కొరత ఏర్పడినప్పుడు వారి జీవితాలు, జీవనోపాధి ప్రమాదంలో పడుతుంది. అయినా మహిళలు వాటన్నింటినీ అధిగమిస్తూ చాలా ఓర్పుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై మీడియా డైవర్సిటీ ఇన్స్టిట్యూట్ ప్రపంచ వ్యాప్తంగా విశ్లేషణ చేసింది. ఇరాన్, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా అంతటా పర్యావరణ సమస్యలపై అధ్యయనం జరిపింది. ఇది ప్రపంచంలోని అత్యంత వాతావరణ దుర్బల ప్రాంతాలలో ఒకటి. ఇవి తీవ్రమైన వేడి, నీటి కొరత, ఇసుక మరియు ధూళి తుఫానులను ఎదుర్కొంటున్నాయి. ఇరాన్‌లో, పర్యావరణ సమస్యలు ఎక్కువగా రాజకీయం చేయబడ్డాయి. నీటి కొరత లేదా వాయు కాలుష్యం గురించి చర్చించడాన్ని ప్రభుత్వంపై విమర్శగా అర్థం చేసుకోవచ్చు. ఇరాన్‌లోని కొన్ని ప్రావిన్సులలో ఉష్ణోగ్రతలు 50 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఆఫ్‌ది రికార్డ్ సంభాషణల ద్వారా తీవ్రమైన వేడి వల్ల మహిళలు వడదెబ్బ, రుతుక్రమ సమస్యలు, గర్భస్రావాలు కూడా ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. వివిధ ప్రాంతాలలోని తల్లులు, విద్యార్థులు, వైద్య నిపుణులను సంప్రదించగా అనామకంగా మాట్లాడినట్లు అధ్యయనం పేర్కొంది. పర్యావరణ కారణాల కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి లేదా పర్యావరణ అనుకూల మార్గంలో వ్యవహరించడానికి పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్నారని ఆధారాలు సూచిస్తున్నాయి. రాజకీయ నాయకత్వంలో ఎక్కువ మంది మహిళలు ఉన్న దేశాలు బలమైన వాతావరణ విధానాలను కలిగి ఉంటాయి. అయితే, మహిళల మీడియా కవరేజీలో కూడా కొంత అసమతుల్యత ఉంది. ఉదాహరణకు, స్వీడిష్ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ యూరప్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలేసియా (దీనిని తరచుగా గ్లోబల్ నార్త్ అని పిలుస్తారు)లోని సంపన్న దేశాలలో ఎక్కువగా వినియోగించబడే మీడియాలో గుర్తింపు పొందారు. కానీ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో (తరచుగా గ్లోబల్ సౌత్ అని పిలుస్తారు) వాతావరణ మార్పు తీవ్రంగా దెబ్బతింటున్నందున, పర్యావరణ ఉద్యమాలకు నాయకత్వం వహించే మహిళలు అరుదుగా అదే స్థాయిలో శ్రద్ధ పొందుతున్నారని గమనించారు. ప్రపంచంలోని ఈ ప్రాంతంలో అనేక మంది మహిళా పర్యావరణ నాయకులు ఉన్నప్పటికీ ఇది జరుగుతోంది. ఇరాన్‌లో, వన్యప్రాణులు, పరిరక్షణ కార్యకర్తలు నీలోఫర్ బయానీ, సెపిదే కషానీలను ఇస్లామిక్ విప్లవాత్మక గార్డ్ కార్ప్స్ యొక్క నిఘా విభాగం గూఢచర్యం చేసినట్లు తప్పుడు ఆరోపణలు చేసిన తర్వాత ఆరు సంవత్సరాలకు పైగా జైలులో ఉంచి హింసించారు. వారి పని ఇరాన్ పర్యావరణాన్ని, ముఖ్యంగా తీవ్రంగా అంతరించిపోతున్న ఆసియా చిరుతను రక్షించడానికి అంకితం చేయబడింది. బయానీ 2023లో టెహ్రాన్‌లోని అపఖ్యాతి పాలైన ఎవిన్ జైలులో దశాబ్ద కాలం పాటు జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు వాతావరణ సంక్షోభం గురించి ఒక మ్యానిఫెస్టోను రాశారు. మహిళలకు విద్యను అందించారు. రువాండాకు చెందిన జూలియట్ కబెరా అనే మరో మహిళ ప్లాస్టిక్ సంచులు, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడానికి మద్దతుదారుగా ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పరిష్కరించడానికి, ప్రపంచ ఉత్పత్తిని తగ్గించడానికి ప్రపంచ ఒప్పంద చర్చలకు హాజరయ్యారు. ఈ ప్రాంతంలోని ఇతర పనిని ప్రతిబింబించే మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో పర్యావరణ నివేదికలపై పరిశోధనలో నిపుణులు, నాయకులు లేదా పరిష్కార తయారీదారుల కంటే మహిళలు తరచుగా వాతావరణ విపత్తుల బాధితులుగా చిత్రీకరించబడుతున్నారని కనుగొన్నారు. గ్లోబల్ సౌత్‌లోని వారి సహచరుల కంటే గ్లోబల్ నార్త్ లోని మహిళలు తరచుగా వాతావరణ విధానం, క్రియాశీలత లేదా పరిశోధన గురించి చర్చలలో పాల్గొంటారు.

## విశ్వవిద్యాలయాలను శాసిస్తున్న మహిళా మణులు..



**ఆడపిల్లకు చదువు ఎందుకులే అని గతంలో చిన్నచూపు చూసేవారు. కానీ ఇప్పుడు పురుషులకు తామేమీ తక్కువ కాదు ఇంకొంచెం ఎక్కువేనని మహిళా మణులు నిరూపిస్తున్నారు. ఎంతలా అంటే ప్రపంచంలోని టాప్ విశ్వ విద్యాలయాలు వారి ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి అంటే వారి మార్క్ పాలన ఏంటో అర్థం చేసుకోవచ్చు.**

### టాప్ నాలుగింటిలో మొదటిసారిగా..

సాధారణంగా విశ్వవిద్యాలయాల్లో అధికార స్థానాలను పురుషులే నిర్వహిస్తుంటారు. అయితే నిర్ణయం తీసుకునే స్థానాల్లో ఎక్కువగా మహిళలే ఉంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ ప్రముఖ 5 విశ్వవిద్యాలయాల్లో నాలుగింటికి వారే నాయకత్వం వహించనున్నారు. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ యొక్క గ్లోబల్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2023 ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ ఏడాది జూలై నాటికి ఆక్స్ ఫర్డ్ హార్వర్డ్ కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్)లు.. మొదటిసారి మహిళల నేతృత్వంలో కార్యకలాపాలు కొనసాగించనున్నాయి.

### అగ్ర విశ్వవిద్యాలయాల్లో ఇలా..

ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్లో మొదటి స్థానంలో ఉన్న ఆక్స్‌ఫర్డ్‌ను ప్రస్తుతం ఐరీన్ ట్రేసీ నడిపిస్తున్నారు. రెండో స్థానంలోని హార్వర్డులో క్లాడిన్ గే, మూడవదిగా నిలిచిన కేంబ్రిడ్జిలో డెబోరా ప్రెంటిస్ ఈ జూలైలో నాయకత్వ స్థానాల్లో నియామకం కానున్నారు. మిట్ ప్రస్తుతం సాలీ కార్న్‌బ్లుత్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2023 డేటా ప్రకారం.. 200 విశ్వవిద్యాలయాల్లో 48 మంది మహిళా ప్రెసిడెంట్‌లు లేదా వైస్‌ఛాన్సలర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాదిలో 43తో పోలిస్తే ఇప్పుడు కొంత పెరిగింది. క్రితం సంవత్సరంతో పోల్చి చూస్తే.. మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టడం 12 శాతం పెరిగింది. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే మాత్రం 41 శాతం ఈ రేటు అధికమైనట్లు నివేదిక వెల్లడిస్తోంది.

### అమెరికా, యూరప్‌లలో భారీగా..

అమెరికా, జర్మనీల్లో మహిళల నాయకత్వ రేటు ఎక్కువగా పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అమెరికాలోని మొత్తం 58లో 16ను వారే నిర్వహిస్తున్నారట. 5 అగ్రశ్రేణి జర్మన్ విశ్వవిద్యాలయాలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారని డేటా వెల్లడించింది. యూరప్ దేశాల్లోనూ దాదాపు ఇదే విధానం కొనసాగుతోంది. ఫ్రాన్స్‌లోని 5లో 3, నెదర్లాండ్స్‌కు చెందిన 10కి 5, 28 యుకె యూనివర్సిటీల్లో ఎనిమిదింటికి మహిళలే సారథ్యం వహిస్తున్నారు.

### నాంది పలికిన ఆసియా

ఈ విషయంలో ఆసియా సైతం ముందంజలో ఉంది. హాంకాంగ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యక్షురాలిగా నియమితులైన న్యూరో సైంటిస్ట్ నాన్సీ ఐప్.. 200 విశ్వవిద్యాలయాల్లో చూస్తే, నాయకత్వం వహించిన మొదటి మహిళగా చరిత్ర సృష్టించారు. సౌదీ అరేబియాలోని అతిపెద్ద విశ్వవిద్యాలయం కింగ్ అబ్దులాజీజ్ విశ్వవిద్యాలయానికి హనా అబ్దుల్లా అల్ నుయిమ్ తాత్కాలిక మహిళా నాయకురాలిగా వ్యవహరిస్తున్నారు.

### ఇదీ 5 ఏళ్ల ట్రెండ్

2022లో 43 మంది, 2021లో 41, 2020లో 39, 2019, 2018లో 34 గ్లోబల్ యూనివర్శిటీల్లో మహిళా బాస్‌ల సంఖ్య ఏటేటా స్థిరంగా పెరుగుతోందని డేటా చూపిస్తోంది. కానీ 27 దేశాలకు చెందిన 12 టాప్ విశ్వవిద్యాలయాల్లో వారి నాయకత్వం లేకపోవడం శోచనీయం. ప్రపంచ దిగ్గజ సంస్థ అమెజాన్ సైతం, 200 మంది మహిళా పారిశ్రామికవేత్తల ఉత్పత్తులను అంతర్జాతీయంగా అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.



## కార్లను రేస్ చేసే ట్రీ సర్జన్



ఖాళీ సమయంలో కార్లను రేస్ చేసే అర్మాగ్ ట్రీ సర్జన్ ఈ ఉద్యోగం ఊహించినంత భయానకంగా లేదు అని చెబుతున్నారు. అర్మాగ్ కౌంటీలోని న్యూటౌన్ హామిల్టన్‌కు చెందిన 20 ఏళ్ల లెటిషా కాన్, 2023లో తన తండ్రి ట్రీ సర్జరీ వ్యాపారంలో చేరింది. అప్పటి నుండి పూర్తి సమయం ట్రీ సర్జన్‌గా మారింది. ఆమె తన తండ్రి స్టీఫెన్ అడుగుజాడలను అనుసరించడం ఇదే మొదటిసారి కాదు. ఆమె అతను ర్యాలీ కార్లను రేస్ చేయడం చూస్తూ పెరిగింది. 2021లో 16 సంవత్సరాల వయస్సులో ఏదైనా యుకె జూనియర్ ర్యాలీ ఛాంపియన్‌షిప్‌లో జూనియర్ ర్యాలీలో పూర్తిగా విజయం సాధించిన మొదటి అమ్మాయిగా చరిత్ర సృష్టించింది.

### స్టార్మ్ ఎయోవిన్ సవాళ్లు

పాఠశాల సెలవుల్లో, వేసవి సెలవుల అంతటా తన తండ్రికి సహాయం చేయడం ప్రారంభించినప్పుడు లెటిషా కుటుంబ వ్యాపారంలోకి తన ప్రయాణం ప్రారంభమైంది. కళాశాల నుండి బయటకు వచ్చిన తర్వాత ట్రీ సర్జన్ కావడం ఆమెకు కెరీర్ అని ఆమె నిర్ణయించుకుంది. తాను ఆ పనిని ఆస్వాదిస్తున్నానని, అందువల్ల అందులే ఉండాలని నిర్ణయించుకున్నాని అంటున్నారు. ఆమె, ఇతర ట్రీ సర్జన్లు ఎదుర్కొనే ప్రధాన సవాళ్లలో ఒకటి అబ్బురపరిచే ఎత్తుల నుండి పనిచేయడం. ట్రీ సర్జన్‌గా వచ్చే వివిధ రకాల పని ఆమెను ఈ పాత్రకు ఆకర్షించింది. స్టార్మ్ ఎయోవిన్ వల్ల కలిగే నష్టం స్థాయి కొత్తగా అర్హత పొందిన ట్రీ సర్జన్‌కు కొత్త అనుభవం, ఎందుకంటే ఆమె తుఫాను తర్వాత చాలా నష్టాన్ని చూసింది.

### సీటులోకి తిరిగి రావడం సులభం



తన తండ్రి తనకు మొదటి గో కార్ట్ ఇచ్చినప్పుడు తనకు ఏడు సంవత్సరాలు అని అన్నారు. 13 సంవత్సరాల వయసులో పోటీగా ర్యాలీ చేయడం ప్రారంభించగా, 2024లో ఆమె తన తండ్రితో కలిసి ఉల్స్టర్ ర్యాలీలో పోటీ పడ్డారు. ఎరుపు బిఎండబ్ల్యులో కోర్సుకు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం పనులు జరగకపోవడంతో, వారు ఓవర్‌షూట్‌ను ఎదుర్కొని లెటిషాకు తీవ్రమైన భుజం గాయం అయింది. గాయాల తర్వాత సీటులోకి తిరిగి రావడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని వలన లెటిషా వాటిలో వీలైనన్ని ఎక్కువ రౌండ్ల ఉత్తర ఐర్లాండ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనేలా చేసింది. లెటిషా తనను తాను కనుగొన్న రెండు ప్రపంచాలు సాధారణంగా పురుషుల ఆధిపత్యంగా పరిగణించబడేవి.... కానీ అది ఆమెను దూరం చేయలేదు. చెట్టు శస్త్రచికిత్స, ర్యాలీ డ్రైవింగ్ రెండింటిలోనూ తన తండ్రి అడుగుజాడలను అనుసరించడం తనకు గర్వంగా ఉందన్నారు. తన తండ్రి అండగా ఉన్నారని, అయితే ఆయనకు కృతజ్ఞతలు చెబుతానని ఎప్పుడూ అనుకోలేదన్నారు.

---

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం

### బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వ్యవసాయ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తేవాలని బికెఎంయు జాతీయ కార్యవర్గసభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కోరారు. మంగళవారం శివనగర్ తమ్మెరభవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం సిలువేరు విజయ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వెంకట్రాములు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజుల పని, రూ.700కూలీ, పట్టణాలలో ఉపాధి హామీ పనులు కల్పన, రైతు పంటలకు గిట్టుబాటు ధరల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం రూ. 26వేలు, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు స్వస్తి పలుకాలని ఉద్యోగ భద్రత తదితర డిమాండ్స్ సాధనకు జరుగుతున్న మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణబంద్‌లో అన్ని వర్గాల ప్రజలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని ఐక్యతా శక్తిని ప్రదర్శించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపల్లి రమేష్, నాయకులు సిలువేరు విజయ, బి.సాయిలు, వేముల బాబు, వి.ఎల్లయ్య, సాంబ లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.




## ఇండ్లు, ఇంటిస్థలాల కోసం పేదల నిరీక్షణ ఇంకెన్నాళ్లు?

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద పార్టీ ఆఫీస్ కార్యాలయానికి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన గుడిసెవాసుల సమావేశం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాటాడారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.






స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తక్కళ్లపల్లి డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ఎ స్టాలిన్, జిల్లా నాయకులు బత్తిని సదానందం, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, కొట్టేపాక రవి, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజన్న, గాదె మొగిలి, కట్కూరి కృష్ణ, నాయకులు పోనుగోటి రాము, పూజారి అమృతయ్య, పూజారి నరేందర్, గడ్డం గోవర్ధన్, రామక్రిష్ణ, శ్రావ్య, ముప్పిడి రజిత, సునీత, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

---

## కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాల్సిందే

### 20న జరిగే దేశవ్యాప్త సమ్మె సన్నాహక సభల్లో కార్మిక నేతల డిమాండ్

**ప్రజాపక్షం/మందమర్రి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాల్సిందేనని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. నూతన లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను దూరం చేస్తున్నాయని, వాటి వ్యతిరేకంగా ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జెఎసి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం మందమర్రి పట్టణంలోని ఎఐటియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మలచాలని చూస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కులను హరించి, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టేందుకు కేంద్రం ఈ కుట్ర చేస్తోందని తెలిపారు. లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించి పాత 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సిఐటియు అధ్యక్షుడు రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి వైస్‌ప్రెసిడెంట్ దేవి భూమయ్య, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఎఐటియుసి నాయకులు ఎండి అక్బర్ అలీ, శైలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, ఎం.కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్...

**వరంగల్ ప్రతినిధి :** నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. మే 20వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎంజిఎం హాస్పిటల్‌లో సమ్మె పోస్టర్ మంద సంజీవ గడల రమేష్ అధ్యక్షతన రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బన్న రాంబాబు, రమేష్, మధు రమా, సునీత, యోగేందర్, రాజ్వీర్, శ్రీనివాస్, కోమల, మహేందర్, హేమలత, లక్ష్మి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**సత్తుపల్లి :** బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగం నరసింహారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని విశ్వశాంతి స్కూల్‌లో ఎఐటియుసి, సిఐటియు, టియుఐసిల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు సర్వేశ్వరరావు, టియుసిఐ నాయకుల శరత్‌లు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు మోరంపూడి పాండురంగారావు, సుధాకర్, సత్తనపల్లి సుధాకర్, తడకమళ్ళ యోబు, టిరామారావు, కెబసవయ్య, కంచి శ్రీనివాసరావు, కనపర్తి మాలాద్రి, షేక్ రహీమ్‌తుల్లా, మహాదేవ లక్ష్మి, సత్యవతి, వసంత, వెంకటలక్ష్మి, సీత, వలి, సైదా, ఆటో మస్తాన్, యాకోబు, రాము, రవి, వెంకటేష్, బాజీ, పి వెంకటేష్, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెబ్బెన మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) మండల అధ్యక్షుడు ఆర్.రమేష్ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మండల అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి దేవాజీ, శంకర్, ప్రవీణ్, నర్సయ్య, లక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ :** దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి ప్రచారంలో భాగంగా మంగళవారం సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం (ఎఐటియుసి) ఆధ్వర్యంలో పద్మనగర్‌లోని సివిల్‌సప్లై గోదాం వద్ద ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం నాయకులు సంపత్ యాదవ్, రాజేందర్, మల్లేశం, అంజయ్య, శ్రీధర్, రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



మందమర్రి ...

### సమ్మెకు మద్దతుగా గ్రామీణ బంద్

**కరీంనగర్ :** దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ పిలుపునిచ్చారు. బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశంతో సృజన్ మాట్లాడారు. సమావేశంలో బికెఎంయు జిల్లా అధ్యక్షుడు బోయిని అశోక్, ఎఐఎడబ్ల్యుయు జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, నల్లగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



సత్తుపల్లి...




కరీంనగర్...


ఆసిఫాబాద్...

# స్థానికం

REGIONAL NEWS



వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** ఈ జీవితం ప్రజా సేవకే అంకితం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు .ఈరోజు వరంగల్ ఓ సిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ, ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు

### ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్ :**వరంగల్ లోకసభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అడ్వైజర్ ఇ.వి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓ. లైలా, జాను సన్మానించారు. ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ సమస్యలు, వారి అభ్యున్నతికి అవసరమైన ప్రభుత్వ సహకారం గురించి లోకసభ సభ్యురాలితో వారు చర్చించారు. డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ "సమాజంలోని ప్రతివర్గానికి సమాన అవకాశాలు అందించడమే అభివృద్ధికి నిదర్శనం. ట్రాన్స్ జెండర్ సముదాయం కోసం అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. అనంతరం ఈనెల 15 న వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి శివశక్తుల సమావేశం (చౌదరి బిరుదాంకిత కార్యక్రమం) లో పాల్గొంటానని తెలిపారు.

## అర్థమయ్యేలా బోధన ఉండాలి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాబోయే విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచి గుణాత్మక విద్యను వారికి అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్థానిక సీజేఐటీ కళాశాలలో జిల్లాస్థాయి టీచర్స్ వృత్యంతర శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పరిజ్ఞానంతోపాటు అధునాతన టెక్నాలజీకి తగ్గట్టు విద్యార్థుల మేథాశక్తిని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఏఎంవో బి శ్రీనివాస్, కోర్స్ ఇంచార్జ్‌లు మల్లిఖార్జున్, యాదగిరి, ఆనంద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో మహిళా డెయిరీ

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



**ప్రజాపక్షం/పరకాల/భీమదేవరపల్లి:** పరకాల నియోజకవర్గంలో దామెరలో మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తు న్నట్టు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ముల్కనూర్ సొసైటీలో పరకాల నియోజకవర్గంలోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికిఎమ్మెల్యే మంగళవారం హనుమకొండ,వరంగల్ కలెక్టర్‌లతో కలిసి హాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల డెయి రీ గురించి తెలుపుతూ 6 మండలాలలో మహి ళారైతులతో డెయిరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్స్ పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, అధికారులు హాజరయ్యారు.

## 'ఎస్ఆర్' విద్యార్థుల విజయభేరి



**ప్రజాపక్షం/హనుమకొండ :** సిబిఎస్ఈ టెన్త్ పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు విజయ భేరి మ్రోగించారు.ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన ఎం.రిషి (నెం. 28141 635) జాతీయ స్థాయిలో 498/500, వి.వివేకానందరెడ్డి (నెం.28141 543) 487/500 , కె.జస్వంత్(నెం.28141466) బి. హృషికేష్‌మూర్తి (నెం. 28141826) 485/500, ఎ.సాయి కస్యప్ 484, పి.అదిలాష్‌రెడ్డి 481, కె.సాహిత్య 480 మార్కులు సాధించి ఎస్ఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారు.అలాగే సిబిఎస్ఈ 12వ తరగతి ఫలితాలలో జి.సాయి హర్షిణి 480/500,ఆర్.స్వస్థిక 478,సిహెచ్ అన్నిక 477, కె.అంజన సంతోషి 475,ఎ.అమూల్య 472, వి.ప్రత్యున్నారెడ్డి 470 మార్కులు సాధించారు. ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత వరదారెడ్డి మాట్లాడుతూ ఇంతటి విజయానికి కారణం క్రమశిక్షణతో కూడిన విద్య,పటిష్టమైన ప్రణాళిక, అంకిత భావం గల ఉపాధ్యాయ బృందం కృషి అని, విద్యావ్యవస్థలోవస్తున్న మార్పులను గమనిస్తూ వాటిని ఆచరణ పరుస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ,సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. తమ విద్యా సంస్థలలో పోటీ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఐఐటి, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని,పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి గాను ఒక బృహత్తరమైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు. విద్యార్థులను, వారి తల్లితండ్రులను, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధూకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా జేఈఈ మేయిన్2025 లో జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఫలితాలు విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

## క్రీడా పరికరాల పంపిణీ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మే 1 నుండి జూన్ 6వ తేదీ వరకు అథ్లెటిక్స్, వాలీబాల్, పుట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్, టాక్సింగ్ సాఫ్ట్‌బాల్‌లో క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వారికి జిల్లా కలెక్టర్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. క్రీడా కోచ్‌లకు పరికరాలు అందజేసి శిక్షణ శిబిరాలు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. వివిధ రంగాల్లో నైపుణ్యత సాధించాలనే లక్ష్యంతోనే శిక్షణ శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాధికారి బి వెంకట్‌రెడ్డి, క్రీడా కోచ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ నెల 18న ఇందిరా గిరి జలసౌర వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని, గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మి నరసింహాపురంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని చెంచు కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించబోతున్నట్లు భట్టి తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ పథకంక్రింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపు సెట్లు, స్ప్రింకర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.

### రాష్ట్రానికి మేలు కోసం కృషి

ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతోనే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తోందని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3.500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రూ.22.500 కోట్లు ఖర్చు చేసి నాలుగున్నర లక్షల మందికి ఇందిరమ్మఇండ్లునిర్మించబోతున్నట్లు, ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఏడాదిన్న కాలంలో 57వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 30వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతో తొమ్మిది వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామని, జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీకి రూ.21,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.13వేలకోట్లు ఖర్చుచేసి 90లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికీ ప్రతి నెల 6కిలోలచొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంర్నేషనల్ స్కూల్స 200యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారికి ఉచిత విద్యుత్ సరఫరా, రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ వంటి ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ నరేష్, ఆర్‌డిఓ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సేవలు

### రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/-కాళేశ్వరం:** సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత, అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14 నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34మంది, ఎస్డీఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ చేయాలని సూచించారు.కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ రైతు వేదిక నందు ఎరువుల, పురుగుమందుల విత్తన డీలర్లకు వ్యవసాయ అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. రవీందర్ సింగ్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్, వ్యవసాయ అధికారి (సాంకేతిక) కమలాపూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏం. రాజ్ కుమార్ విత్తన పురుగుమందుల, ఎరువుల చట్టాలను రైతులకు వివరించారు. డీలర్లు చేస్తున్న తప్పిదాలను వారికి వివరించారు. డీలర్లు చేస్తున్న తప్పిదాలను వారికి వివరించారు. అదే విధంగా డీలర్లు వారి యొక్క విత్తన, పురుగుమందుల స్టాక్ నిల్వలను ప్రతినెల మొదటి వారంలో ఆన్‌లైన్ లో నమోదు చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. రవీందర్ సింగ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు తీసుకొచ్చి అమ్మిన, దొంగతనంగా రాత్రివేళలో విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల విత్తన పురుగుమందుల ఎరువుల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నూక సాంబమూర్తి, ఉపాధ్యక్షులు కిషోర్ ఉన్నారు.

## సిబిఎస్ఇ ఫలితాల్లో 'ఏకశిలా' విజయభేరి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** సీబీఎస్ఈ ఫలితాలలో ఏకశిలా సిబిఎస్ఈ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. అభినందన కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మొన్న ఇంటర్, నిన్న ఎస్ఎస్‌సి, నేడు సీబీఎస్ఈ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి తమ ఏకశిలా విద్యాసంస్థలు విజయకేతనం ఎగురవేసాయి అని తెలిపారు.అత్యుత్తమ స్థాయి విద్యాబోధన, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, అంకితభావం గల ఉపాధ్యాయులు, విద్యా విధానానికి అనుకూలంగా వనరులను సమకూర్చడం మా ఏకశిలా విద్యాసంస్థల విజయ రహస్యాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యకు, జీవితంలో ఎదుగుదలకు అవసరమయ్యే నైపుణ్యాలను జోడించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలన్నదే మా ఏకశిలా విద్యాసంస్థల సంకల్పం అన్నారు. మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులను అభినందించి జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కృషి, పట్టుదలతో తమ తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని తెలిపారు.తమ విద్యార్థులు సాధించిన అత్యుత్తమ మార్కులు ఏం సాయిహాసిని (487), ఎల్ సౌమిత (486), పి సాయి పార్థిక్ (483) ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యా సంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజా తిరుపతిరెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి, రిశ్విక్‌రెడ్డి, సిహెచ్ దినేష్ రెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## పోలీసుల నిఘా నీడలో సుందరీమణుల పర్యటన

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల బుధవారం పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా మంగళవారం హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని.ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుక వచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు, తదితరులకు సూచించారు.

## కార్మికుల ప్రయోజనాలు కాపాడటంలో విఫలం



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఈ నెల 20న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చీర లక్ష్మి నర్సమ్మ అన్నారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ అధికారి మజార్‌కు సమ్మె నోటీసు అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మి నర్సమ్మ అందజేశారు. ఆమె మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా సవరించాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులంతా కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్స్ లక్షలాది మంది శ్రమదోపిడికి గురవుతూ అతి తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పని చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ప్ర యత్నిస్తుంటే బీజేపీ ప్రభుత్వం కనీసం ఆలోచన చేయకుండా కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, కార్మికుల ప్రయోజనాలను చట్టాలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నవీన్, బందు మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు నిరంతరం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** కాళేశ్వరంలో రేపటి నుండి ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆరోగ్య శిబిరాలు,ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్,మందుల ఏర్పాటు మొదలగునవి పరిశీలించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు.

## పుస్తక పఠనంతో మానసిక ఆరోగ్యం



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** పుస్తక పఠనంతో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. హనుమకొండ నవ తెలంగాణ పబ్లిషర్ ఎదుట మంగళవారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించుటకు వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు ఎక్కువగా ఫోన్ల కు ఆకర్షితులై పుస్తకాలు చదవడానికి దూరంగా ఉంటున్నారు. అందువల్ల మానసిక రుగ్మతలకు దగ్గరవుతున్నారు. పుస్తక పఠనం అనేది ఒక వ్యక్తికి, సమాజానికి చాలా ఉపయోగకరమైన అలవాటు. పుస్తకాలు చదవడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని,సృజనాత్మకత పెరుగుతుందనీ సూచించారు.పుస్తకాలు చదవడం ద్వారా నూతన ఆలోచనలు వస్తాయని,ఇతరుల భావనలను అర్థం చేసుకోగలగడం ద్వారా సామాజిక సంబంధాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. అనంతరం నవతెలంగాణ పబ్లిష్ బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ పిల్లల పుస్తకాల సెట్స్ పై 50 శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు అదేవిధంగా మిగతా పుస్తకాలపై 20 శాతం తగ్గింపు ఉంటుందని అన్నారు. వేసవికాలం దృష్ట్యా పుస్తకాలపై భారీ తగ్గింపు ధరలతో అందజేస్తున్నామని తెలిపారు.అఖిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:**ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం వెరిఫికేషన్ వేగంగా పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, బిసి, ఎస్సీ, సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, ఎంపిడిఓలతో క్షేత్రస్థాయి పరిశీలనపై మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ గ్రామాల వారిగా ఎంత వరకు పూర్తి చేశారో వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. మండలాల వారిగా పూర్తి చేస్తే వెంటనే కంప్యూటరైజ్డ్ చేసి పంపించాలన్నారు. వెరిఫికేషన్ పూర్తి అయిన వాటిలో ఎన్ని ధరఖాస్తులను అన్‌లైన్‌లో నమోదు చేశారనే విషయాన్ని కూడా తెలియజేయాలన్నారు. రాజీవ్ యువ వికాసంకు సంబందించి బీసీ, ఎస్సీ, మైనార్టీ ట్రైబల్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### సజావుగా ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్దార్లను కొనుగోళ్లపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరాయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయడంతో పాటు త్వరగా డబ్బులు ఖాతాల్లో జమ చేయించడం జరిగిఇందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేటట్టు చూస్తున్నారన్నారు. ఇప్పటివరకు 23వేల 175 మంది రైతుల నుండి 16వేల 603 మెట్రిక్‌టన్నులసన్నధాన్యం, 98వేల 804.960 టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 209.96 కోట్ల రూపాయలు బ్యాంక్ ఖాతాలో జమ చేశామన్నారు.

## క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు విస్తరించాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయడానికి ప్రజలు అందుబాటులో ఉండి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కురవి గ్రామ శాఖ 9వ మహాసభ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగాఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వామపక్ష భావజాలాన్ని తుడిచిపెట్టాలనిదుష్ట పన్నాగంతోనే మావోయిస్టులపై మిల్ట్రి దాడులు చేయడమని, తక్షణమే మావోయిస్టులపై దాడులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. అయ్యగారిపల్లిలో ఈనెల 15న జరిగే కురవి మండల తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిపిఐ కురవి గ్రామ శాఖ కార్యదర్శిగా తురక రమేష్ మూడవసారి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కొణతం మహేష్, 9మంది కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కొణతం సత్యం, బొల్లం ఉప్పలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## అమరవీరులకు శాంతి కోరుతూ ర్యాలీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:**దేశ రక్షణ కోసం అమరవీరులైన వారి కోసం హనుమాన్ చాలీస్ భక్త బృందం శాంతి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అనాసాగారంలో అమరవీరులకు శాంతి చేకూరాలని హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారత మాతాకీజై అంటూ భారీ ప్రదర్శన చేపట్టారు. దేశం కోసం అశువులు బాసిన అమరవీరుల సేవలు మరవలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోటి హనుమంతరావు, నున్నా వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు. జోగుపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి నాణ్యమైన విద్యను పొందాలి



**ప్రజాపక్షం/దమ్మపేట:** 2025–2026 విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలలో మరిన్ని మెరుగైన వసతుల కల్పనలో భాగంగా గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల భవనాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ వ్యవస్థ, పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను అనుసరించి తరగతి గదుల అవసరం తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందే విధంగా పాఠశాలల్లో అవసరమైన వసతులను కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా అభివృద్ధి పథకాల అమలును సమర్థవంతంగా విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు.

## ఆర్‌టిసి సేవలను విస్తృతం చేయాలి



**ప్రజాపక్షం/మధిర రూరల్:** వనరులను సద్వినియోగం చేసుకుని డిపో పరిధిలో ప్రజలకు మరింత ఆర్టిసి సేవలు విస్తృతం చేయాలని కరీంనగర్ జోన్ ఇడి పి.సాలోమాన్ సూచించారు. మంగళవారం మధిర ఆర్టిసి డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇడి మాట్లాడుతూ టిం 20అనే కార్యక్రమాన్ని డిపో పరిధిలో అవలంభించాలని సూచించారు. మధిర డిపో నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టిసి బస్సులను నడిపేందుకు తగిన కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ముందుగా ఇడిని ఆర్టిసి డిపో సిబ్బంది శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, మధిర డిపో మేనేజర్ డి.శంకర్‌రావు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిగడ్డి వాము దగ్ధం.. రూ. 50,000 నష్టం



**ప్రజాపక్షం/కల్లూరు:**కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వరిగడ్డి వాము పూర్తిగా దగ్ధమైనట్లు రైతు గంతోటి రామారావు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. చెన్నూరు లోని తన ఇంటి ముందు ఉన్న వరిగడ్డి వాము మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా మంటలు వచ్చి పూర్తిగా దగ్ధమైంది. తన సొంత, కౌలు పొలంలో పంట ద్వారా వచ్చిన వరి గడ్డి పూర్తిగా దగ్ధమైంది. దీనివలన 50000 ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్ పులి సాంబశివుడుకు విషయాన్ని తెలియపరిచామని పేర్కొన్నారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

## వివాహా వేడుకకు ఆహ్వానం

మంత్రి, ఎంపి, ఎంఎల్ఎకు ఆహ్వాన పత్రికను అందించిన శ్రీను నాయక్

**ప్రజాపక్షం/కారేపల్లి:**కారేపల్లి మండల మాజీ రైతు బంధు కన్వీనర్ శ్రీను నాయక్ కుమారుడు వినోద్ వివాహానికి రావాలసిందిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్, ఎంపీ రఘురాంరెడ్డి, దయాకర్‌రెడ్డి, బొర్రా రాజశేఖర్‌లకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈసందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ తన కుమారుడు వినోద్ నాయక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందించి కోరడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి సౌకర్యాల కొరత.. కూలీల ఇబ్బందులు..



**ప్రజాపక్షం/కల్లూరు:**కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ శివారు రావికంపాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కూలీలు తెలిపారు. మంగళవారం జరిగిన ఉపాధి హామీ కూలీలు భాగంగా నీడనిచ్చే టెంట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్, పలు రకాల సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఉపాధి హామీ కూలీలు పేర్కొంటున్నారు. సుమారుగా ఈ గ్రామంలో వంద మంది కూలీలు పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ ఎపిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సౌకర్యాలు కల్పించాల్సి ఉంది కానీ సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్ల మండే ఎండలకు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకొని స్పందించి అన్ని సౌకర్యాలను కల్పించాలని కూలీలు అధికారుల కు మొరపెట్టుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:**ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంల అని శెట్టిపల్లి, పాల్వంచ మండలం రెడ్డిగూడెం వ రి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరశాఖ అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలో అన్ని వసతులు కల్పించాలన్నారు. తాగునీరు, టెంటు, తూకం, తేమ యంత్రాలు గన్నీబ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోళ్లు పూర్తి కాగానే కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించాలన్నారు. కొనుగోళ్ల వ్యవహారంలో అన్ని రకాల రిజిష్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫాల అధికారి రుక్మిణి, మేనేజర్ త్రినాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు వరంలా
# రాజీవ్ యువ వికాసం



అర్హులకు జూన్ 2న పత్రాలు

అర్హులందరికీ రుణాలు

33/11కెవి విద్యుత్ స్టేషన్‌కు భట్టి శంకుస్థాపన

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** నిరుద్యోగుల పాలిటి వరంగా రాజీవ్ యువ వికాసం పథకం ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఇల్లెందు నియోజకవర్గంలోని మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ వద్ద రూ.2.4 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రానికి ఆయన ఇల్లెందు ఎంఎల్ఏకోరం కనకయ్య, వైరా ఎంఎల్ఏ రామ్‌దాస్ నాయక్, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్యతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన సంతోషంగా సాగుతోందన్నారు. ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలనే ధ్యేయంతో, అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో పథకాలను ప్రణాళికా బద్ధంతో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం నిరుద్యోగుల పాలిటి వరంగా ఉందన్నారు. అర్హులత జాబితా ఈనెలాఖరు నాటికి పూర్తి చేసి జూన్ 2వ తేది రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హత పత్రాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పరంగా 57వేల ఉద్యోగాలు ఇచ్చామని, జాబ్ క్యాలెండర్‌ను కూడా ప్రకటిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుద్యోగుల కోసం రాజీవ్ యువవికాస పథకం తెచ్చామన్నారు. సిబిల్ స్కోర్ ఉంటేనే అర్హత అనే ప్రచారం తప్పని తేల్చి చెప్పారు. నాలుగేళ్ల క్రితం రుణాలు తీసుకున్న వారికి కొత్తవారికి కూడా పథకం వర్తిస్తుందన్నారు. బయ్యారం ప్రాజెక్టు, తులారం ప్రాజెక్టును సర్వే చేసి నీళ్లు ఇచ్చేలా కృషి చేయనున్నట్లు భట్టి చెప్పారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను బిఆర్ఎస ప్రభుత్వం మోసం చేసిందని, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. స్వయం ఉపాధి పథకాలు ఒక్కటికి కూడా ప్రవేశపెట్ట కుండా ప్రజాధనాన్ని వృధా చేసినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులను పరిశీలించిన భట్టి

**వైరా:**వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంగళవారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి భట్టి విక్రమార్క అధికారులు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో కొద్దిసేపు ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మే 20న సార్వత్రిక సమ్మె

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/చింతకాని:**కార్మిక,కర్షక , అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మార్గం శ్రీను అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశంలో జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపిఅధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయినప్పట్టికీ రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని మోదీ మోసపూరిత నినాదాలు ఇచ్చినా ఏమీ వరగలేదన్నారు. ప్రపంచంలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. బిజెపి మతం పేరుతో దేశ సమగ్రతను దెబ్బతీస్తూ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు.ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం అని అది ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందేనన్నారు.కమ్యునిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి, కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం , సమస్యల పరిష్కారం కోసం ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందన్నారు. అన్ని ప్రజా సంఘాల శాఖా సమావేశాలు పూర్తి చేసి త్వరలో మండల మహాసభ నిర్వహించాలని సూచించారు. ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ,జిల్లా కార్యవర్గ సభ్యుడు , మండలకార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా సమితి సభ్యులు , మండల సహాయ కార్యదర్శులు , నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా లేక ప్రజల అవస్థలు



**ప్రజాపక్షం/కల్లూరు:**కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కానందున ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మెరకప్రాంతంలో ఉన్నవారికి నీరు అందడం గగనంగా మారింది. గత 5 సంవత్సరాల క్రితం ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ నిధులు 10 లక్షలతో 60 వేల లీటర్లు సామర్థ్యం కలిగిన ఈ ట్యాంక్‌ను స్థానికంగా ఉన్న ఊరు చివరలో 40 కుటుంబాల వారికి పైప్ లైన్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. సాంకేతికంగా నీరు ట్యాంక్‌కు ఎక్కనందున నీటి సరఫరా చేసే విషయాన్ని నిర్లక్ష్యంగా విస్మరించారు. కానీ నేటికీ ఈ ట్యాంక్ ద్వారా చుక్కనీరు సరఫరా కానందున నిరుపయోగంగా మారింది. నీటి సరఫరా చేసే విషయాన్ని నిర్లక్ష్యంగా విస్మరించారు. గ్రామంలోని సమీపంలోని నేల బావికి విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసుకొని నిత్యవసరాలకు వాడుకుంటున్నారు .ఈ విషయమై మిషన్ భగీరథ అధికారిని వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## హార్వెస్ట్ విద్యార్థుల విజయదుందుభి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** 2024 25 విద్యా సంవత్సరానికి గాను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) వారు ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించమే కాకుండా అత్యధిక మా ర్కులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు. 12వ తరగతి చదువుతున్న ఎన్. రాఘవే ంద్ర నవనీత్ 500 మార్కులకు గాను 487, రే పల్లి శ్రీష 484, బి. సాయిచరణ్ 482, ఎం. నా గయశ్వంత్ 482 బి. సిద్దార్థ్ 482, ఎన్‌సిహెచ్ జశ్వంత్ సాయి 478, బి. సంజయ్ 477, జి. రాణి ఉమాఅలేఖ్య 475, డి. శ్రీనివాస గౌతమ్ రెడ్డి 472, కె. రోహిత 471, టిడివిఎస్ఎస్ నైమాంజలి 470, బి. భార్గవి 470 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. తమ పాఠశాల నుండి 12వ తరగతి పరీక్షకు 185 మంది హాజరు కాగా అందులో 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 480 మార్కులకు పైగా సాధించిన వారు ఐదుగురు, 470 మార్కులకు పైగా సాధించిన వారు 12 మంది, 450కి పైగా మార్కులు సాధించిన వారు 18 మంది సాధించారన్నారు. ఇంగ్లీష్‌లో 45 మంది ఎ1 సాధించగా, గణితంలో 25 మంది ఎ1, భౌతిక శాస్త్రంలో 25 మంది ఎ1, రసాయనశాస్త్రంలో 23 మంది ఎ1, బయాలజీలో 11 మంది ఎ1, పొలిటికల్ సైన్స్‌లో ఆరుగురు ఎ1, ఎకనామిక్స్‌లో ఒక్కరు ఎ1, బిజినెస్ స్టడీస్‌లో ఇద్దరు, కంప్యూటర్ సైన్స్‌లో తొమ్మిది మంది, అగ్రికల్చర్‌లో ఏడుగురు, అకౌంటెన్సీలో ఇద్దరు సబ్జెక్టుల వారీగా ఎ1లు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్‌విద్యాసంస్థలకరస్పాండెంట్,ప్రిన్సిపాల్ ,కళాశాలఉపాధ్యాయబృందంఅభినందించారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సత్తుపల్లి:**పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థల ఎన్నికలలో పదవులు దక్కుతాయని, సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావులు హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిర్మాణం గ్రామ స్థాయి, బూత్ లెవెల్‌లో బలోపేతం చేయాలన్నారు. అన్ని కమిటీల వేసి క్యాడర్ ను పెంచాలని, పట్టణాలు, మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల వారీగా అధ్యక్షులను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షులను నియమించి పార్టీని బలోపేతం చేయాలని, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని, పార్టీ కష్ట కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధి, గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమఆనంద్, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎఎంసి వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

* ప్రతి పాడి పశువుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగింగ్ కల్పించాలి
* ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్
* ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్ష




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇందిరా మహిళా డెయిరీ క్రింద జూలై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలన్నారు. ప్రతి నెల ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు ఐదువేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడ నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్దిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలన్నారు. ప్రతి పాడి పశువుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత కాకుండా తగు చర్యలు తీసుకోవాన్నారు. వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందన్నారు. పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూముల్లో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రెండు పాడి పశువులు ఉన్న లబ్దిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలన్నారు. పాడి పశువు, రవాణా, బీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలన్నారు. వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పోరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల జాగ్రత్తపై ఏపిఎం, డిపిఎం సంబంధిత ఎంపిడివోలకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజుల్లో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బిఎంసి కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డిఆర్‌డిఒ , జిల్లా బిసి సంక్షేమ అధికారిణి, ఎస్సి కార్పోరేషన్ ఇడి, మైనార్టీ సంక్షేమ అధికారి పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/పినపాక:**అసాంఘిక శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ఏడూళ్ళబయ్యారం సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్రనగర్‌ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన అక్కడి ఆదివాసీ గిరిజనులతో మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. అనుమానితుల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:**పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రంను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు, పాదాచారులు, ప్రజలకు ఉపయోగపడే, వేసవికాలం దాహాన్ని తీర్చడానికి మంచి సంకల్పంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగుల సామ్యూల్ , మానుకోట ప్రసాద్, ఐ శ్రీను, మట్టా చెన్నారావు, జీవన్, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## ఇంగ్లాండ్ పర్యటనకు రోహిత్, కోహ్లీ!



భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2025–27 సైకిల్ ప్రారంభం కానుంది. అయితే ఈ పర్యటనకు ముందే రోహిత శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. కెప్టెన్సీతో పాటు ఆటగాడిగా అవకాశం లేదని సెలెక్టర్లు చెప్పడంతోనే రోహిత్ శర్మ తప్పుకున్నాడని ప్రచారం జరిగింది. కానీ ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్ అయిన విరాట్ కోహ్లీ తనకు నచ్చిన ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం అందర్నీ అయోమయానికి గురి చేసింది. విరాట్ కోహ్లీ లేని లోటు టీమిండియాలో కనబడనుంది. అయితే ఈ ఇద్దరి దిగ్గజాలను ఇంగ్లాండ్ పర్యటనలోని తొలి టెస్ట్‌కు బీసీసీఐ ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 20న లీడ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు హాజరయ్యే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు ఈ ఇద్దరికి గార్డ్ ఆఫ్ హానర్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా వారికి గౌరవ వందన కార్యక్రమం ఏర్పాటు చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. కోహ్లీ, రోహిత్ శర్మలను ఇంగ్లాండ్ పర్యటనలోని తొలి టెస్ట్‌కు హాజరవ్వాలని ప్రత్యేకంగా కోరనుందని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపారు. ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు ఫేర్‌వెల్ మ్యాచ్ ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలకాలని అనిల్ కుంబ్లే వంటి మాజీ ఆటగాళ్లు బీసీసీఐకి సూచిస్తున్నారు. ఫ్యాన్స్ సైతం దిగ్గజ ఆటగాళ్లు అయిన కోహ్లీ, రోహిత్ నిశబ్దంగా నిష్క్రమించడం బాలేదని కామెంట్ చేస్తున్నారు.

# రీల్

## తమిళ దర్శకుడితో నాగ్ మూవీ!



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. అలాగే, సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కూలీ'లోనూ నాగార్జున ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ రెండు భారీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్న నాగార్జున తదుపరి చిత్రంపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, నాగార్జున ఇటీవల ఒక యువ తమిళ దర్శకుడు చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తుంది. తమిళ దర్శకుడు 'నిథం ఓరు వానమ్' (తెలుగులో ఆకాశం) సినిమా ఫేం కార్తీక్ నాగ్‌కి కథ వినిపించినట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్ర నిర్మాతలు ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఒకవైపు వరుస చిత్రాలతో బిజీగా ఉన్న నాగార్జున, మరోవైపు యువ దర్శకులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతుండటం ఆయన అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. కార్తీక్ వంటి ప్రతిభావంతుడైన దర్శకుడితో నాగార్జున జత కడితే ఎలాంటి సినిమా వస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






## పేదరికం ఉన్నన్ని రోజులూ.. కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

### సిపిఐ పోరాట ఫలితమే సాగునీటి ప్రాజెక్టులకు నిధులు

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/ నాంపల్లి:** దోపిడీ పేదరికం ఉన్నన్ని రోజులు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. పాలకులు అవలంభించే ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతి చేసి మరిన్ని బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాంపల్లి మండల సిపిఐ 15వ మహాసభ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో సిపిఐ నాయకుడు దివంగత నారపాక కాశీరాంప్రాంగణంలో నిర్వహించిన మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్లా వెంకట్‌రెడ్డి ఎర్రజెండాను ఆవిష్కరించి మహాసభలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చంపేయడం దారుణమన్నారు. టెర్రరిజాన్ని అంతమొందించేందకు కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతవిద్వేషాలను రెచ్చగొడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నారన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఉద్యమాలతోనే పార్టీకి గుర్తింపు వస్తుందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహిస్తు ప్రజాసమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. భూసంస్కరణలు, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు ఉద్య మాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు. నల్లగొండ జిల్లాలో శాశ్వత కరువు నివారణ కోసం ఎస్‌ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పూర్తిచేసి చర్లగూడెం రిజర్వాయర్‌తో మునుగోడు, దేవరకొండ నియోజవర్గాలకు సాగుఅందించాలనే లక్ష్యంతో సిపిఐ ఉద్యమాలు నిర్వహించిందన్నారు. నల్లగొండ జిల్లాలో నీటి కోసం, భూమి కోసం సిపిఐ చేసిన ఎన్నో ఉద్యమాల ఫలితంగానే ఎస్‌ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతున్నయని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరైడ్ ప్రాంతమైన మునుగోడు ప్రాంతానికి నీటిని అందించడం కోసం నాటి కమ్యూనిస్టులు చేసిన పోరాట ఫలితంగా డిండి ఎత్తిపోతల పథకాన్ని ద్వారా మునుగోడు దేవరకొండ ప్రాంతాన్ని నీరు అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి నల్లగొండ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులపై వివక్షత చూపడంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంలోనే రెండు సార్లు డిండి ఎత్తిపోతలపై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని అనుమతుల నుంచి ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేలా పథకాన్ని రూపొందించిందని అన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలైన ఎస్ వర్గీకరణ, బిసి కుల గణంకన లాంటి కార్యక్రమాలను చేపట్టి సమస్యకు పరిష్కారం చూపిందని పేర్కొన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిఫణి అంజాచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులు ఊరు పక్క వెంకటయ్య, నేతల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బి.జగన్, మండల కార్యవర్గ సభ్యులు పల్లె సైదయ్య, దండిగా వెంకటయ్య, కోరే సత్తయ్య ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

ప్రజాపక్షం / ఖైరతాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఇరురాష్ట్రాల సిఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడును రాజ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య కోరారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఎపి ఒబిసి సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్, తెలంగాణ నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు శాఖల వారీగా పోస్టుల సమగ్ర వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న లక్షా 63వేల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ఆలసత్వం వీడాలని సూచించారు. ఎపిలో 1998 డిఎస్‌సి ఉద్యోగ అభ్యర్థులకు ఎంటిఎస్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్–1, గ్రూప్–2లో మొత్తం ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో 98 డిఎస్‌సి సంఘం నేతలు శ్రీనివాస్ యాదవ్, సంజీవ్, భైరవకోనా శ్రీనివాస్, బాబయ్య రమేశ్, లలిత తదితరులు పాల్గొన్నారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com